ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

సభ్యులకు, ఏజెంట్లకు మరియు శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
కపిల్ చిట్స్
KAPIL GROUP
46 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-1-2026 గురువారం సంపుటి: 31 సంచిక: 331 పేజీలు: 12 వెల: 6.50




మా పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులు, ఏజెంట్లకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు.

-డా. గిరీష్ కుమార్ సంఘీ
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



## కోటి ఆశలతో కొత్త ఊసులతో మరో వత్సరంలోకి..

### వివిధ దేశాల్లో అంబరాన్నంటిన న్యూఇయర్ సంబరాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ దేశ ప్రజలు సంబరాలు మిన్నంటేలా చేసుకుంటున్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, కొత్త సంవత్సరంలో కోటి ఆశలతో అడుగుపెడుతున్న ప్రజానీకం ఈ కొత్త సంవత్సరం అంతా తమకు మేలే జరుగుతుందన్న ఆశలతో సంబరాల్లో తల >>2



# అభివృద్ధిలో అద్భుతాలు



## కొత్త సంవత్సరంలో ఏపిని దేశంలోనే అగ్రస్థానానికి చేరుద్దాం

### ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు

### కుటుంబ సభ్యులతో విదేశ పర్యటనకు ముఖ్యమంత్రి


**విజయవాడ, డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త సంవత్సరంలో అభివృద్ధిలో అద్భుతాలు సాధిస్తామని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. 2025 రాష్ట్రాన్ని అనుహ్యంగా అభ్యున్నతి బాటలో నిలిపామన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసి వెళితే, తాము వికాసం వైపుకు నడిపిస్తున్నా మన్నారు.స్వర్ణాంధ్ర -2047 లక్ష్యంగా మనం ముందుకు సాగుతున్నామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అన్నింటిని అమలు చేసామన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తమ కుటుంబ సభ్యులతో కలిసి విదేశాలకు యాత్రకు వెళ్లారు. జనవరి 4వరకు సిఎం విదేశాల్లో ఉంటారు.ఆయన విదేశీయాత్రలో ఉంటూనే రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలపై వర్చువల్‌గా ఆరా తీస్తూ మార్గదర్శకాలు ఇస్తున్నారు.ఈ క్రమంలో ఆయన సామాజిక మాధ్యమం వేడుకగా ఎపి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రభుత్వ అధికారులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి, గ్రామస్థాయి ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పేదల ఇళ్లల్లో సంతోషం నింపేందుకు ఒకరోజు ముందుగానే పింఛన్లు ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచనను చక్కగా అమలు చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా ఇవ్వాలనేదే ప్రభుత్వ సంకల్పం. ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోనున్న నేపథ్యంలో ప్రభుత్వం పింఛన్లను ఒక రోజు ముందు అందిస్తున్నట్లు తెలిపారు. పింఛన్లకు సంబంధించిన నగదును >>2

# కొత్త జిల్లాల్లో పాలన మొదలు

## కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు ఎస్పీలు, ఆర్డీఓలు, ఇతర సిబ్బంది నియామకాలు పూర్తి

### రాష్ట్రంలో 28కి పెరిగిన జిల్లాలు

**పోలవరానికి ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా దినేష్ కుమార్, మార్కాపురానికి పి. రాజాబాబు నియామకం**




**విజయవాడ, డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తయింది. కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు ఎస్పీలు, ఆర్డీవోలు, సిబ్బంది నియామకాలూ సైతం జరిగాయి. నేటి(బుధవారం) నుంచే జిల్లా కేంద్రాల నుంచి పాలన మొదలవుతోంది. రెండు కొత్త జిల్లాలు, ఐదు రెవెన్యూ డివిజన్లతోపాటు వివిధ ప్రాంతాల్లో మార్పుచేర్పులపై రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యు డివిజన్లు ఏర్పాటు, పలు మండలాల సరిహద్దులు మార్పులు చేర్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. సిఎం చంద్రబాబు హామీ ఇచ్చినట్లుగా రాష్ట్రంలో 2 కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ విడుదలచేసింది. రంపచోడవరం హెడ్ క్వార్టర్‌గా పోలవరంజిల్లా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మార్కాపురం హెడ్ క్వార్టర్‌గా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. నేటి నుంచి కొత్త జిల్లాలు అమల్లోకి వస్తాయని తుది నోటిఫికేషన్లలో తెలిపింది. 2 కొత్త జిల్లాల ఏర్పాటుతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 28కి పెరిగింది. మదనపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్ ను రాయచోటి నుంచి మదనపల్లికి మార్చారు. ప్రజలకు వేగంగా పాలన అందించడం, సుపరిపాలనే లక్ష్యంగా రాష్ట్రంలో కొత్తజిల్లాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం కొత్తగా 5 రెవెన్యూడివిజన్లనూ ఏర్పాటు చేసింది. పలు మండలాల సరిహద్దులనూ మార్చింది. ప్రజల కోరిక మేరకు సమీప జిల్లాల్లో కలిపింది. కొత్తగా రెవెన్యూ డివిజన్లుగా అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్, ప్రకాశం జిల్లాలో అద్దంకి, అన్నమయ్య జిల్లాలో పీలేరు, శ్రీ సత్యసాయి జిల్లాలో మడకశిర, నంద్యాల జిల్లాలో బనగానపల్లి రెవెన్యూ డివిజన్లు కొత్తగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేసింది.

**కొత్త జిల్లాలకు ఉన్నతాధికారుల నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు**

కొత్త జిల్లాలకు ఉన్నతాధికారుల నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులిచ్చింది. పోలవరం జిల్లాకు ఇంఛార్జ్ కలెక్టర్‌గా ఎఎస్ దినేష్ కుమార్ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం అల్లూరి జిల్లా కలెక్టర్‌గా ఉన్నారు. పోలవరం జిల్లాకు ఇన్‌చార్జ్ ఎస్పీగా అమిత్ బర్దర్ నియమించారు. ప్రస్తుతం అల్లూరి జిల్లా ఎస్పీగా అమిత్ బర్దర్ ఉన్నారు. అల్లూరి జిల్లా జెసిగా ఉన్న తిరుమాని శ్రీ పూజను పోలవరం జిల్లా ఇన్చార్జి జెసిగా నియమించారు. మార్కాపురం జిల్లా ఇన్ చార్జి కలెక్టర్‌గా పి.రాజాబాబును నియమించారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాకు రాజాబాబు కలెక్టర్‌గా ఉన్నారు. >>2

## తణుకు సహా మూడు మునిసిపాలిటీల గ్రేడ్ పెంపు

**విజయవాడ, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** సత్యసాయి జిల్లాలోని కదిరి, పశ్చిమగోదావరి జిల్లా తణుకు, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీలకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. గత రెండేళ్లలో ఆయా ఆదాయం, వ్యయాల్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆయా మున్సిపాలిటీలు కొత్త యేడాదిలో మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం లభించింది. రాష్ట్రం >>2

## 8న కేబినెట్ భేటీ

**విజయవాడ, డిసెంబరు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త సంవత్సరంలో ఎపి మంత్రి మండలి సమావేశం తేదీ ఖరారైంది. జనవరి 8న ఎపి కేబినెట్ భేటీ జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖలనుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమా >>2

# పోలవరం 87% పూర్తి

### 18 నెలల్లో 13% పనులు పూర్తి చేశాం

### నిర్వాసితులకు ఒక్క యేడాదిలో రూ. 1894 కోట్లు విడుదల

### రెండు మూడు రోజుల్లో వెలిగొండ పనులు పరిశీలించనున్న సిఎం

### జలవనరుల సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు



బుధవారం జలవనరుల శాఖ సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, అధికారులు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం పనుల పురోగతిని కళ్లుండి చూడలేని కబోదిలా వైఎస్సార్సీ పార్టీ తయారైందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్‌పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్సీ కరపత్రిక సాక్షిలో పోలవరం పనుల పురోగతిపై విమర్శలు చేయడం దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల అధికారం ఇస్తే 2 శాతం పనులు మాత్రమే చేయగలిగారని, అలాంటప్పుడు, ఆపార్టీ పోలవరం పనుల గురించి మాట్లాడటం, విమర్శలు చేయడం విడ్డూరం కాకపోతే మరి ఏమిటన్నారు. 2014-19 హాయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం పనులు 72 శాతం పూర్తయిన >>2



# జోరుగా న్యూఇయర్ సంబరాలు

### విజయవాడ పరిసరాల్లోని రిసార్ట్‌లు, హాయ్‌లాండ్, భారీ మాల్స్‌లో యువత కేరింతలు, అపార్ట్‌మెంట్లలో కనిపించిన పండుగ ఉత్సాహం

**విజయవాడ, డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో నూతన సంవత్సర ఘనంగా ప్రారంభం అయ్యాయి. కొత్త సంవత్సరానికి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పేందుకు విజయవాడ ప్రజలు సిద్ధమయ్యారు. న్యూఇయర్ సందర్భంగా నగర వ్యాప్తంగా వివిధ రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మంగళగిరి దిరీ కన్వెన్షన్ వేదికగా బాస్‌టౌన్‌ఎన్‌వైఇ 2026 భారీ ఇండోర్ కాన్సర్ట్ నిర్వహిస్తున్నారు. అలాగే విజయవాడ పోరంకి మురళీ రిసార్ట్స్‌లో బాస్ టౌన్ ఎన్‌వైఇ 2026 మెగా సెలబ్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. హాయ్‌ల్యాండ్‌లోను న్యూఈయర్ వేడుకలు జరుగుతున్నాయి. టాప్ సెలబ్రిటీస్, ఆర్టిస్టులు ఈ ప్రోగ్రామ్స్‌కు హాజరవుతున్నారు. సుబ్లహ్షిణి, దామిని భట్ల, రాహుల్ సిప్లిగంజ్, శ్రావణ భార్గవి, ధనుంజయ్, సాహితీ చాగంటి లైవ్ షోలు కూడా నగరంలో ఉన్నారు. దీరి అనన్య అదోగ్రా, జుదీరి అకిరా హై ఎనర్జీ సెట్స్‌తో న్యూ ఇయర్ కౌంట్‌డౌన్ ప్రారంభించారు బెజవాడ ప్రజలు. మెరాకీ బ్యాండ్, కార్వాన్ టైమ్స్ లైవ్ బ్యాండ్ పవర్‌ఫుల్ మల్టీజానర్ పెర్ఫార్మెన్స్‌లు ఇస్తున్నారు.ప్రత్యేక ఆకర్షణగా అక్కీ వాటర్ డ్రమ్స్ విజువల్ షో నిలిచిందనే చెప్పాలి. ప్రీమియం స్టేజ్ డిజైన్, ఎల్ఇడి విజువల్స్, కాన్సర్ట్‌గ్రేడ్ సౌండ్ సిస్టమ్‌లతో నగరం మొత్తం మోతమోగిపోతోంది. డైమండ్ నుంచి సిల్వర్, వివిఐపి నుంచి సిల్వర్ వరకు ప్రత్యేక జోన్లు, క్యూరేటెడ్ ఫుడ్, పానీయాల కౌంటర్లు ఏర్పాటు చేశారు. 1000 నుంచి మూడు లక్షలకు పైగా న్యూ ఇయర్ వేడుకల టికెట్స్ విక్రయాలు జరిగాయి. భద్రత, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక >>2

# గిరిజన మహిళలకు న్యూఇయర్ కానుక

### సికిల్ సెల్ ఎనేమియా బాధితుల కోసం అరకులో బ్లడ్ బ్యాంకు

### డిసిఎం పవన్ కల్యాణ్ చొరవ

**విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజన మహిళల్లో గర్భస్రావాలు, రక్తహీనత తదితర రుగ్మతలకు కారణమవుతున్న సికిల్ సెల్ ఎనేమియా నుంచి రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అరకు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనం ఏర్పాటుకానుంది. గిరిజన మహిళలకు నూతన సంవత్సర కానుకగా నిర్మించనున్న ఈ బ్లడ్ బ్యాంకు భవనంలో అవసరాలకి అనుగుణంగా రక్తం నిల్వ చేసుకునేందుకు వీలుగా అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు. పవన్‌కల్యాణ్ చొరవతో.. దాతల సహకా రంతో నిర్మించనున్న ఈ భవనాన్ని నిర్మాణంఅనంతరం అరకు ప్రభుత్వఆసుపత్రికి అనుసంధానిస్తారు. >>2



# ఎంపిక చేసిన 'పెయిన్ కిల్లర్ల'పై కేంద్రం నిషేధం

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కేంద్ర ప్రభుత్వం ఎంపికచేసిన పెయిన్ కిల్లర్లపై నిషేధంప్రకటించింది. వీటిలో ఎక్కువగా ఫిక్స్‌డ్‌డోస్ కాంబినేషన్స్(ఎఫ్డీసీ)లు అధికంగా ఉన్నాయి. భద్రతకోసమే ఈచర్యలు తీసుకున్నామని, ఓవర్‌డోస్ వల్ల దుష్ఫలితాలు ఎక్కువ వస్తున్నట్లు తేల్చింది. కేంద్ర ఔషధ ప్రామాణిక నియంత్రన సంస్థ (సిడిఎస్‌సివో), ఐసిఎంఆర్ సంస్థలు సిఫారసుచేసిన వాటిని ముందు పరిగణనలోనికి తీసుకుంది. వీటి అధిక వినియోగం మానవాళి జీవితాలకు ముప్పు తెస్తున్నట్లు గుర్తించారు. మొత్తం 156 ఎఫ్డీసి మందులను నిషేధించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ ఇప్పటివరకూ 156 ఎఫ్డీసీల ఉత్పత్తి, అమ్మకాలపై నిషేధం విధించింది. వీటి కాంబినేషన్ల అసంబద్ధంగా ఉన్నట్లు తేల్చింది. ఎసిలోఫెనాక్ 50ఎంజి, పారాసిటమాల్ 125 కాంబో మాత్రను, మెఫెనామిక్ యాసిడ్, పారాసిటమాల్ ఇంజెక్షన్, పారాసిటమాల్, ట్రమడాల్, తౌరిన్, కాఫీన్ కాంబినేషన్లను కూడా నిషేధించింది. అలాగే డెక్స్‌ట్రాప్రోపోక్సిఫైన్ కాంబినేషన్ డోసులను అమ్మకం, ఉత్పత్తి, పంపిణీ మొత్తం నిషేధం విధించినట్లు ప్రకటించింది. 12 ఏళ్లలోపు పిల్లలకు నిమ్సులైట్ 2011నుంచి నిషేధంలోనే ఉంచింది. 2025 తొలినాళ్లలో నిమ్సులైడ్ ఫార్ములేషన్లను పశుసంవర్ధక శాఖలో వినియోగానికి నిషేధించింది. ఈ మందుల్లో మత్తు ఉత్ప్రేరకాలు ఎక్కువ ఉన్నట్లు తేల్చారు. అలాగే డైక్లోఫెనాక్‌ను కూడా పశువులకు వినియోగించకూడదని తేల్చింది.

100 ఎంజికిపైబడి మానవాళికి ఇచ్చే నిమ్సులైడ్ ఫార్ములేషన్‌లపైనా ఐసిఎంఆర్ నిషేధంప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఉత్పత్తి, ఎగుమతులు వంటివి కొన్ని ఔషధాలపై విధించింది టాపెన్‌టాడాల్, కారిసోప్రోడాల్ కాంబినేషన్లపై బ్యాన్ విధించింది. పశ్చిమాఫ్రికాలో వీటిపై నిరసనలు ఆందోళన వ్యక్తం కావడంతో ఐసిఎంఆర్ బ్యాన్‌చేసింది. పారాసిటమాల్‌మూలవనరు ఒక్కటే ఉన్న మాత్రలపై నిషేధం లేదు. భారత్‌లో వీటిని ఎక్కువ వినియోగిస్తారు. ఇవిభద్రతాపూర్వకమైనవేనని, ఎలాంటి దుష్ఫలితాలు లేవని తేల్చారు. జ్వరం, వొళ్లునొప్పులకు వీటిని నిర్దిష్టమైన డోసుల్లో మాత్రమే వాడాలి.



బుధవారం బంగ్లాదేశ్‌లో ఖలేదా జియా అంత్యక్రియలకు హాజరైన విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్

# కొత్త జిల్లాల్లో పాలన మొదలు

>> మార్కాపురం జిల్లాకు ఇన్చార్జి ఎస్పీగా వి హర్షవర్ధన్ రాజు నియమించారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాకు ఎస్పీగా ఉన్నారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా జెసిగా ఉన్న రోనంకి గోపాల కృష్ణను మార్కాపురం జిల్లా ఇన్‌చార్జి జెసిగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.

**సిద్ధమవుతున్న అధికారిక భవనాలు :**

మార్కాపురం నూతన జిల్లాకు తాత్కాలిక కలెక్టర్ భవనాలు సిద్ధమవుతున్నాయి. తర్లుపాడు రోడ్డులోని వెలిగొండ ప్రాజెక్ట్ పునరావాస కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను తాత్కాలిక కలెక్టర్ కార్యాలయంగా అధికారులు ఎంపిక చేశారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతన కలెక్టర్ కార్యాలయాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇవాళ ప్రారంభించనున్నారు.

ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి నుంచి ఏర్పాట్లు శరవేగంగా జరిగాయి. కార్యాలయం ప్రాంతాల్లో రహదారులు, పరిసరాలను శుభ్రం చేశారు. విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించారు. అక్కడ జరిగే పనులను అధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మార్కాపురం జిల్లాకు ఇప్పటికే ప్రభుత్వం అధికారులను కూడా నియమించింది.



బుధవారం న్యూఢిల్లీలో 'గ్లోసరి ఆఫ్ రెవెన్యూ టరమ్స్'ను విడుదల చేసిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

# అభివృద్ధిలో అద్భుతాలు

>> డిసెంబర్ 30వ తేదీనే బ్యాంకుల నుంచి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు విత్‌డ్రా చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. జిల్లా డీఆర్‌డీఏ పీడీలు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు..యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామనే హామీలో భాగంగా ప్రభుత్వం తరపున భారీ ఎత్తున ఉద్యోగాల కల్పనకు కూటమి కార్యచరణ చేపట్టిందన్నారు.. ఎన్నో అడ్డంకులను అధిగమించి మెగా డిఎస్సీ నిర్వహించింది 15491 మందిని టీచర్లుగా రిక్రూట్ చేసింది. ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన మెగా డిఎస్సీని 2025లో అమలు చేసింది కూటమి సర్కార్. ఇదే కాకుండా... కానిస్టేబుల్ పోస్టుల నియామకాన్ని పూర్తి చేసిందని తెలిపారు. 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందచేసింది కూటమి ప్రభుత్వం. అలాగే శిక్షణ పొందే పోలీస్ కానిస్టేబుళ్లకు స్టైఫండ్‌ను రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేసిందీ ఈ సంతవత్సరమే. ఇక గత ప్రభుత్వం వారసత్వంగా అప్పులనే కాదు.. చెత్తను కూడా అందించింది. దాదాపు 84 లక్షల టన్నుల చెత్తను ఎక్కడిదక్కడే వదిలేసి వైఎస్సార్సీ ప్రభుత్వం గద్దె దిగింది. ఈ చెత్తను పూర్తిగా తొలగించడమే కాకుండా...ఈ చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేసేందుకు డిస్కంలతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది పట్టణాభివృద్ధి శాఖ. ఇక గత వైఎస్సార్సీ ప్రభుత్వం రోడ్ల నిర్వహణను పూర్తిగా నిరక్ష్యం చేయడంతో వేల కిలోమీటర్ల మేర రోడ్లు ధ్వంసమయ్యాయి. ఈ ఏడాది రోడ్ల మరమ్మత్తుల నిమిత్తం రూ.1,000 కోట్ల కేటాయించింది కూటి సర్కారు. అలాగే మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. చరిత్రను తిరగరాసేలా పారిశ్రామికాభివృద్ధిసాధించామన్నారు.

ఇక 2025 ఏడాదిలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పరుగులు పెట్టింది... చరిత్రను తిరగరాసే దిశగా అడుగులు వేసింది. ముఖ్యంగా ఐటీ, ఎఐ డేటా సెంటర్ తదితర రంగాల్లో కీలక పెట్టుబడులు వచ్చాయి. అడవితల్లి బాటలో తండాలకు రోడ్లు నిర్మిస్తున్నామని శివారు గ్రామాలకు 4జీ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కుంకీ ఏనుగులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. అమరజీవి జలధార పేరుతో 1.21 కోట్ల మందికి దాహార్తి తీర్చేలా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు రూ.3,050 కోట్లతో ప్రాజెక్టు రూపొందిస్తున్నట్లు సిఎం తెలియజేశారు. విద్య, వైద్యం, రవాణా తదితర రంగాల్లో పరిశోధనలతో పాటు ఇతర అంశాల్లో వినియోగంకోసం ఏర్పాటు అవుతున్న అమరావతి క్వాటం వ్యాలీకి ఈ యేడాదే అడుగులుపడ్డాయి. రూ. 50 వేల కోట్లకు పైగా వ్యయంతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయన్నారు.నూతన సంవత్సరంలో మనం క్వాంటం కంప్యూటస్ సెంటర్ ఏర్పాటు శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు.నేడు పింఛన్లు అందుకున్న లబ్దిదారులు అందరికీ మరోసారి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రేడ్ పెంపు

>> లోని మూడు మున్సిపాలిటీలు కదిరి, తణుకు, కొవ్వూరు మున్సిపాలిటీలను అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఇవాళ ఆదేశాలు జారీ చేసింది. ఈ మూడు మున్సిపాలిటీల్లో ప్రస్తుతం గ్రేడ్ 1లో ఉన్న తణుకును సెలక్షన్ గ్రేడ్‌కు పెంచారు. అలాగే స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్ హోదాకు పెంచారు. అలాగే గ్రేడ్ 3లో ఉన్న కొవ్వూరు మున్సిపాలిటీ హోదాను గ్రేడ్ 1కు పెంచారు. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 8న కేబినెట్ భేటీ

>> వేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితరఅంశాలపై సమా వేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రజలకు డిసిఎం పవన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నామని తెలిపారు. 2026 క్యాలెండర్ ఇయర్‌లో కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని స్పష్టం చేశారు.

# పోలవరం 87% పూర్తి

>> విషయాన్ని మంత్రి రామానాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 13 శాతం పూర్తి చేయగలిగామన్నారు. మొత్తంగా చూస్తే పోలవరం ప్రాజెక్టు పనులు 87 శాతం పూర్తి అయినట్లు మంత్రి వివరించారు. పోలవరం పనులు పరుగులు పెడుతున్న విషయాన్ని ఆయన వివరించారు. 2027 సంవత్సరం చివరికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. సిఎం చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష పర్యవేక్షణ, శ్రద్ధాసక్తులతో ఈ ప్రాజెక్టు నిర్దేశిత గడువు కంటే ముందుగా, అంటే 2027 గోదావరి పుష్కరాలు నాటికి పూర్తిచేయాలని ఆయన సూచించినట్లు చెప్పారు. వాస్తవాలు ఇలా ఉండగా, పోలవరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో లేదో చెప్పలేమని అసెంబ్లీ సాక్షిగా చేతులెత్తేసిన వైయస్సార్సీ ప్రభుత్వం హయాంలోని ఇరిగేషన్ మంత్రులు, సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి జగన్ ఈరోజు మాట్లాడటానికి అనర్హులన్నారు. నాడు కేంద్రం రియంబర్స్ చేసిన 3,000 కోట్ల నిధులను మళ్లించేసి, పోలవరాన్ని ముంచేసిన ఘనుడు జగన్ అని హేళన చేశారు. జగన్ విధ్వంసం చేసిన డయాఫ్రమ్ వాల్ స్థానే నిర్మిస్తున్న కొత్త డయాఫ్రం వాల్ 1032 మీటర్లు, అంటే 83 నేటికీ పూర్తి చేయగలిగామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక సంవత్సరంలోనే నిర్వాసితులకు ఏడాదిలోనే 1894 కోట్లు విడుదల చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు.

పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి 2026లో అనకాపల్లి వరకు నీరు ఇవ్వబోతున్నట్లు నిమ్మల చెప్పారు. అలాగే రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పనుల పురోగతిని ఆయన వివరించారు. 2026 సీజన్ మొదలయ్యే నాటికి వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసే లక్ష్యంతో తమ శాఖ పనిచేస్తుందన్నారు. జనవరి మొదటి వారంలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తారని ఆయన చెప్పారు. రూ456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులు చంద్రబాబు ప్రారంభిస్తారన్నారు. అలాగే రాయలసీమలోని హంద్రీనీవా, ఉత్తరాంధ్రలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టు లు నిర్ణీత కాల అవధిని నిర్ణయించుకుని పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందని జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు న్యూఇయర్ కానుక

>> అడవితల్లి బాట కార్యక్రమం ప్రారంభోత్సవానికి వెళ్లిన సందర్భంలో కురిడీ గ్రామంలో నిర్వహించిన మాటా మంతి కార్యక్రమంలో ఓ మహిళ సికిల్ సెల్ ఎనేమియా కారణంగా గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చింది. జన్యుపరంగా వచ్చే ఈ రుగ్మత గర్భిణుల ఉసురు తీస్తోందని వివరించింది. ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని ఆనాడు మాటిచ్చారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న పవన్ కల్యాణ్.. సికిల్ సెల్ ఎనేమియా నివారణ ఎలా? అనే అంశంపై వైద్య నిపుణులతో పలుసందర్భాల్లో చర్చించారు. వారసత్వంగా వచ్చే ఈవ్యాధి తీవ్రత రక్తమార్పిడి ద్వారా తగ్గించే అవకాశం ఉందన్న వారి సూచన మేరకు నూతన సంవత్సర కానుకగా బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 1,500 మంది సికిల్ సెల్ ఎనేమియా బాధితులకు పవన్ కల్యాణ్ నిర్ణయం ఉపశమనాన్ని ఇవ్వనుంది.

# న్యూఇయర్ సంబరాలు

>> ఫోకస్‌తో యువత, కుటుంబాలకు అనువైన హై ఎనర్జీ సెలబ్రేషన్ నైట్ నిర్వహిస్తున్నారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో పోలుసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. రాత్రి 12గంటలకు బందర్ రోడ్‌లో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు కేక్ కట్ చేయనున్నారు.

**ఎకో స్పేస్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**

నగరంలోని పటమట శాంతినగర్ ఎకో స్పేస్ అపార్ట్‌మెంట్స్‌లో బుధవారం రాత్రి నూతన సంవత్సరం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. అపార్ట్‌మెంట్ వాసులు కుటుంబ సభ్యులతో కలిసి అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి 2026 కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి భారంగా వీడ్కోలు పలికారు. వేడుకల సందర్భంగా చిన్నారులు, మహిళల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేడుక కోసం పిల్లలు, పెద్దలు నృత్య దర్శకుల పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ పొందగా, నిపుణుల స్థాయిలో ప్రదర్శనలు సాగాయి. పిల్లలు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించగా, మహిళల సాంస్కృతిక నృత్యాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. యువతీ యువకులు పాటలు, ఆటపాటలతో వేడుకల్లో ఉత్సాహం నింపారు. అపార్ట్‌మెంట్ ప్రాంగణం ప్రత్యేకంగా అలంకరించిన వేదిక, విద్యుత్ దీపాల అలంకరణతో కళకళలాడగా, నివాసితులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దలుమాట్లాడుతూ, కొత్త సంవత్సరం అందరికీఆరోగ్యం, ఆనందం, సుఖసమృద్ధులు అందించాలని ఆకాంక్షించారు. అపార్ట్‌మెంట్ వాసుల మధ్య ఐక్యత, స్నేహబంధం మరింత బలపడేలా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు లక్ష్మి నారాయణ, ప్రభాకరరావు, ఆంజనేయులు, కవిత, రమాదేవి, జయరాణి తెలిపారు.

# 'పిఎం శ్రీ'పై ప్రత్యేక దృష్టి సారించాలి

## రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాని సూచన

## సిఎస్‌లతో మోడీ వీడియో కాన్ఫరెన్స్

**విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** 'పియం శ్రీ' (ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. వివిధ జాతీయ ప్రాజెక్టులు, పియం శ్రీ తదితర అంశాలకు సంబంధించి బుధవారం ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రగతికి సంబంధించి 50వ వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకమైన పియం శ్రీని విజయవంతంగా అమలు చేయడం ద్వారా పాఠశాలలను ఆధునికీకరించి, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 (ఎన్ఇపి 2020)కి అనుగుణంగా నమూనా పాఠశాలలుగా తీర్చిదిద్దడమే దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీని కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు,నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం, ఆధునిక వసతులు కల్పించడం ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు సమకూర్చడం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి చేయడంతో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, డిజిటల్ విద్య, మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

అదే విధంగా నాణ్యమైన విద్య అందించడం ఎన్ఇపి2020 (జాతీయ విద్యా విధానం) అమలులో భాగంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని ప్రధానమంత్రి మోడి స్పష్టం చేశారు. డిజిటల్ మరియు గ్రీన్ స్కూల్స్ అభివృద్ధి స్మార్ట్ క్లాసులు, డిజిటల్ ల్యాబ్స్ ఆధునిక సైన్స్ ల్యాబ్స్, లైబ్రరీలు, క్రీడలు, ఆర్ట్స్, వోకేషనల్ ఎడ్యుకేషన్‌ను మెరుగు పర్చడం జరుగుతుందన్నారు. పర్యావరణ అనుకూల సదుపాయాలు (సోలార్, నీటి సంరక్షణ), విద్యార్థుల హోలిస్టిక్ డెవలప్‌మెంట్. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపికైన పాఠశాలలను పియం శ్రీ స్కూల్స్ గా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఈ పథకం వల్ల విద్యా ప్రమాణాల మెరుగుదల, గ్రామీణ పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమాన అవకాశాలు లభిస్తాయని ప్రధాని మోడి స్పష్టం చేశారు. అంతేగాక భవిష్యత్‌కు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధికి ఈ పియం శ్రీ పథకం ఎంతగానో దోహదం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడి పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పియం శ్రీ పథకం కింద 935 పాఠశాలలు ఎంపిక కాగా వాటిని అన్ని విధాలా మెరుగైన రీతిలో అభివృద్ధి చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన, డిజిటల్ సాంకేతికతతో కూడిన విద్యను అందించడం జరుగుతోందన్నారు. ఈపథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలన్నిటికి పక్కా భవనం, విద్యుత్ సరఫరా ఉండేలా చూడడంతో పాటు బాలికలు, బాలురకు వేరువేరు మరుగుదొడ్లు, సురక్షిత మంచినీటి సౌకర్యం, ప్రత్యేక హ్యాండ్ వాషింగ్ సౌకర్యం, గ్రంధాలయం, క్రీడాపరికరాలు వంటివి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అదే విధంగా ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్, ప్లే గ్రౌండ్, ఉపాధ్యాయులు, విద్యార్థులకు గుర్తింపు కార్డులు జారీ చేసి వారి హాజరును చైల్డ్ ట్రాకింగ్ సాఫ్ట్ వేర్ ద్వారా ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించడం వంటి ఏర్పాట్లు చేయడం జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో పియం శ్రీ పథకాన్ని విజయవతంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రధానికి సిఎస్ విజయానంద్ వివరించారు. ఈవీడియో సమావేశంలో ఎస్పిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 21మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 21మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ఏక కాలంలో ఆదేశాలు ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. ఒకే మండలంలో పనిచేసిన తహసీల్దారు, డిప్యూటీ తహసీల్దారు, ఇద్దరు ఆర్ఐలు, 14 మంది వీఆర్వోలు, సర్వేయరు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ల మొత్తం 21 మందిపై క్రమశిక్షణా చర్యలకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

2020 సెప్టెంబరు 2వ తేదీన అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) విశాఖపట్నం జిల్లా (ప్రస్తుత అనకాపల్లి జిల్లా) కశింకోట మండలంలో తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా ముగ్గురు ప్రైవేటు వ్యక్తులు అక్కడ పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అప్పట్లో అక్కడ పనిచేస్తున్న తహసీల్దారు సుధాకర్ ప్రస్తుతం పదవీ విరమణ చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండానే ప్రైవేటు వ్యక్తిని కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించారు. అతనికి నెలవారీ జీతం చెల్లిస్తున్నట్లు కూడా వెల్లడైంది. డిప్యూటీ తహసీల్దార్ (డిటి), మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు) హాజరు రిజిస్టర్ నిర్వహించడంలో, పాస్‌పుస్తకాల పంపిణీ చేయడంలో, మీసేవ దరఖాస్తులు నిర్వహించడంలో విఫలమైనట్లు తేలింది. బీరువా, చేతి సంచుల్లో నగదును కూడా గుర్తించారు. పట్టాదారు పాసుపుస్తకాలను పెట్టెలో పెట్టి, రిజిస్టర్‌లో నమోదు కూడా చేయలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల్ని కనీసం డౌన్‌లోడ్ కూడా చేయకుండానే గడువు ముగిసే సమయంలో తిరస్కరించారు. కుల ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్, పట్టాదారు పాసుపుస్తకాలకు కూడా నగదు వసూలు చేస్తున్నట్లు తేలింది. రికార్డులు సరిగా నిర్వహించడం లేదని గుర్తించడంతో ఆధారాలతో కేసు నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. ఆకస్మిక తనిఖీల్లో నాలుగు చోట్ల క్రిమినల్ కేసులు ఎసిబి అధికారులు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి చెందిన 14 ఇళ్లలో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. నవంబరు 5, 6 తేదీల్లోను కూడా పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. గత నెలలో సిబ్బంది నుంచి అధికారులు పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఎసిబి గత నెలలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చేపట్టిన తనిఖీల దర్యాప్తు కొనసాగించగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. గత కొద్దిరోజుల కిందట విశాఖలోని కొందరు ఉద్యోగుల ఇళ్లల్లో తనిఖీలు చేయగా భారీగా స్థిర, చరాస్తులను గుర్తించారు.

సూపర్ బజార్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న బి.ఆనంద్‌కుమార్ ఇంట్లో సుమారు రూ.కోటి విలువైన ఆస్తులను అనిశా అధికారులు గుర్తించారు. అదే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులను నిర్వహిస్తున్న త్రిపురగిరి సుధారాణి ఇంట్లో దాదాపు రూ.కోటి విలువైన స్థిర, చరాస్తుల పత్రాలను కనుగొన్నారు. సబ్‌రిజిస్ట్రార్ మోహన రావు ఇంట్లోనూ స్థిరాస్తులు, మోటారు వాహనాలకు సంబంధించి పలు ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఎసిబి రోజంతా జరిపిన తనిఖీల్లో కొంత నగదు, బంగారు ఆభరణాలు కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## వారం - వర్జ్యం

01-01-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం, పూర్వాషాఢ కార్తె
త్రయోదశి రా.10.22, రోహిణి రా.10.47,
వర్జ్యం : రా.3.45-తె.5.11
దు.ఉ.10.20-ఉ.11.05, 2) మ.2.48-మ.3.33
శుభసమయం : ఉ.5.15-6.10, సా.6.25-7.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలు సానుకూలంగా ఉంటాయి.శ్రమ అధికం.

**వృషభం:** ఆర్థికంగా కొంత వెనుకబాటు కనబడిన కనీన అవసరాలకు లోటు ఉండదు. స్థలాలు కొనుగోలు యత్నాలు చేస్తారు.

**మిథునం:** మిత్రులతోటి చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

**సింహం:** రాజకీయ, కళారంగాల వారికి విదేశీ పర్యటనలు, మానసిక ప్రశాంతత పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**కన్య :** చేపట్టిన పనులలో అనేకమైన వాటిని విజయవంతంగా పూర్తిచేస్తారు. ఋణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. వస్త్రలాభం.

**తుల :** నూతన వ్యక్తులు పరిచయమై మాట సహాయం అందిస్తారు. ఇంటి బయటా మీదే పై చేయిగా నిలుస్తుంది. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** సన్నిహితుల నుండి అతి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. ఒత్తిడుల నుండి బయట పడతారు.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. పాత బాకీలు వసూలై ఆర్థిక అవసరాలు తీరుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలు కొంత మెరుగుపడతాయి. భూ వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. వాహనయోగం.

**కుంభం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం:** శ్రమించి అనుకున్న పనులు ఆలస్యంగానైనా పూర్తి చేసి నామమాత్రపు ఫలితాలు సాధిస్తారు.వినోదాలు పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# షెడ్యూల్డ్ కులాల రుణాల లబ్ధిదారుల కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాజిక సంక్షేమ శాఖ ద్వారా 11,479 మంది షెడ్యూల్డ్ కులాల రుణాలు లబ్ధిదారుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు రూ.193.40 కోట్లు (ఎన్‌ఎస్‌ఎఫ్‌డిసి) రూ.,66.04 కోట్లు (ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి) నిధులతో రుణాలు గతంలో మంజూరు చేయబడ్డాయి. ఎపి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా.. జాతీయ ఎస్సీ కార్పొరేషన్, జాతీయ సఫారీ కర్మచారి అభివృద్ధి కార్పొరేషన్ నుంచి తీసుకున్న రుణాలపై ఉన్న వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం మాఫీ చేసింది.తీసుకున్న రుణానికి సంబంధించిన అసలు మొత్తాన్ని 4 నెలల్లోపు చెల్లించాలి.మార్చిఏప్రిల్ 2026లోపు (ఉత్తర్వు తేదీ 31-12-2025 నుండి 4 నెలలు). ముగింపు గడువుగా నిర్ణయించారు. కోవిడ్19 మహమ్మారి ప్రభావం వల్ల లబ్ధిదారులు ఆర్థికంగా నష్టపోయి రుణాలను తిరిగి చెల్లించలేని స్థితిలో ఉన్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# మరో వత్సరంలోకి..

>> మునకలయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో చిన్నా పెద్దా తేడాలేకుండా కొత్త సంవత్సర సంబరాల్లో మునిగిపోయారు. ఢిల్లీ, చండీగఢ్, లక్నో, పాట్నా, అహ్మదాబాద్, చెన్నై, కోల్‌కత్తా, భువనేశ్వర్ రెండు తెలుగు రాష్ట్రాల్లోకూడా కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్ని తాకాయి. భారత్‌లో 31వ తేదీ అర్ధరాత్రి దాటాక కొత్తసంవత్సరంలోకి వస్తుంటేప్రపంచంలో ఇప్పటికే కొన్ని దేశాలు నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాయి. ఆసియా పసిఫిక్‌ప్రాంతంలోని చిన్న ద్వీపకల్పం కిరిబాటి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికింది. మన అసెంబ్లీ నియోజకవర్గం కంటే చిన్నది అయిన ఈ దేశంలోనే కొత్తసంవత్సరం 2026 ప్రారంభం అయింది. ఆ తర్వాత న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌ప్రజలు కూడా కొంగొత్త ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కేకులు కోసి పంచిపెట్టుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చడం, రంగురంగుల విద్యుద్దీప కాంతులతో దేశాలన్ని ధగధగలాడిపోయాయి, హవాయికి దక్షిణం, ఆస్ట్రేలియాకు ఈశాన్యంలో ఉన్న కిరిబాటిలో జనాభా కూడా 1.16 లక్షలు మాత్రమే. కిరిబాస్ అని స్థానికంగా పిలుచుకుంటారు. 1979లోనే స్వాతంత్ర్యం పొందిన ఈ దేశంలో బాలభానుడి కిరణాలు మన దేశ కాలమానంప్రకారం మధ్యాహ్నం 3.30 గంటలకే ప్రారంభం అయ్యాయి. ఇలా ఒక్కోదేశం ఒక్కో సమయం దాటగానే నూతన సంవత్సరంలోకి ప్రవేశించాయి. ఆస్ట్రేలియాలో సాయంత్రం 6.30 గంటలకు, జపాన్, ఉత్తరకొరియా, దక్షిణ కొరియాల్లో భారత కాలమానం ప్రకారం 8.30 గంటలకు నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం అయ్యాయి, అలాగే చైనా, మలేసియా, సింగపూర్, హాంకాంగ్, ఫిలిప్పీన్స్‌లో మన కాలమానం రాత్రి 9.30 గంటలకు, థాయిలాండ్,వియత్నాం, కాంబోడియాలు మన టైంను అనుసరించి రాత్రి 10.30 గంటలకు అక్కడ కొత్తసంవత్సరంలోకి ప్రవేశించాయి. అలాగే భారత్ తర్వాత 43 దేశాలు ఒకేసారి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతాయి. వాటిలోజర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపాదేశాలతోపాటు కాంగో, అంగోలా, కామెరూన్ వంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. చిట్టచివరి దేశంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేది అమెరికా సమోవా ద్వీపదేశం మాత్రమే.

**భారీ బందోబస్తు....**

కొత్త సంవత్సర వేడుకల మాటున ఎలాంటి ఉగ్ర చర్యలు, లేదా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులు భారీ సంఖ్యలో బందోబస్తు ఏర్పాట్లుచేసారు. వేలాదిమందిని నియమించి ప్రధాన రోడ్లు, కూడళ్లలో గస్తీలు ముమ్మరంచేసారు. ఎలాంటి విపత్కరపరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు వీలుగా దేశరాజధానిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేసారు. వీటికితోడు ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కూడా అప్రమత్తం చేసారు. అదేవిధంగా కొత్తసంవత్సరం అంటేనే మందు చిందులు మామూలే. పబ్బులు, రిక్రియేషన్‌క్లబ్బులు, ఫామ్ హౌస్‌లలో పార్టీలతో ఎంజాయ్‌చేయడం ఆనవాయితీ. ఈసారి కూడా మితిమీరి మద్యంసేవించి అల్లర్లకు పాల్పడితే జైలు తప్పదన్న హెచ్చరికలతో ఎక్కడికక్కడ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.

# 'మనమిత్ర'లో ద్రవిడ యూనివర్సిటీ ఫలితాలు

**విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరు జిల్లా కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయం మొట్టమొదటి సారిగా యూనివర్సిటీ సెమిస్టర్ ఫలితాలను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విద్యార్థులకు విడుదల చేయనుంది. ఈ మేరకు యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు తెలియజేశారు. గురువారం ఉదయం 10 గంటలకు సెమిస్టర్ ఫలితాలను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విడుదల చేయనున్నారు. తద్వారా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు విడుదల చేసిన మొట్టమొదటి యూనివర్సిటీగా ద్రవిడ యూనివర్సిటీ గుర్తింపు పొందనుంది. సెమిస్టర్ ఫలితాల కోసం విద్యార్థులు తమ మొబైల్ ఫోనులోని మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు 9552300009కు హాయ్ మెసేజ్ చేసి ఫలితాలు తెలుసుకోవచ్చని తెలిపింది.



## ద్రాక్షారామంలోని శివలింగం ధ్వంసం ఘటనపై సిఎం అసహనం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** పంచారామ క్షేత్రంలో ఒకటైన ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి ఆలయం బయట స్వామివారి కొలను వద్దనున్న శివలింగాన్ని ఆగంతకులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. శివలింగాన్ని ధ్వంసం చేయడంపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై తాను జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో పాటు జిల్లా మంత్రితో మాట్లాడినట్లు సీఎంకు మంత్రి ఆనం వివరించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై దర్యాప్తు అంశాన్ని తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయంలో తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించింది. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర గోపురం సప్తగోదావరి నది ఒడ్డున ఉన్న కపాలేశ్వర స్వామి లింగాన్ని ధ్వంసం చేసినట్లు నిన్న ఉదయం స్థానికులు గుర్తించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా హుటాహుటిన ద్రాక్షారామకు చేరుకుని ధ్వంసమైన శివలింగాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు రప్పించి.. ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,డిసెంబరు 31,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు తెలిపారు.నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం,ఆనందం, శాంతి, అభి వృద్ధిని తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టిగల నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని మంత్రి అన్నారు.పాలనలో పారదర్శకత,ప్రజల అవసరాలకు ప్రాధాన్యం,సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య,వైద్య,మౌలిక సదుపాయాలు, ఉపాధి రంగాల్లో సీఎం పాలనలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు. రైతులకు ఆర్థిక భరోసా,యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రత, పేదలకు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు.ప్రజల సహకారంతో 2026సంవత్సరం రాష్ట్రానికి స్వర్ణయుగంగా మారుతుందని,సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు విశ్వాసం వ్యక్తంచేశారు.

# 'వైకుంఠ' దర్శనానికి కొనసాగుతున్న భక్తులు



### - ఆన్‌లైన్ టోకెన్ ఉన్నవారికే దర్శనం కల్పిస్తున్న టిటిడి

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజులు వైకుంఠద్వార దర్శనంలో భాగంగా రెండవరోజు బుధవారం భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఎంతో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ముందుగానే ఆన్‌లైన్‌లో ఇడిప్ స్లాట్ టోకెన్లు జారీచేసింది. ఈ టోకెన్లు పొందిన తెలుగు రాష్ట్రాల భక్తులేకాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ,ఒడిశాకు చెందిన భక్తులు కూడా ఉన్నారు. వీరంతా ఆయారోజుల దర్శనాలకు సంబంధించి తిరుమలకు చేరు కుంటున్నారు. ఇలా కొండపైకి వచ్చిన భక్తులకు టిటిడి అధికారులు సాఫీగా, ప్రశాంతంగా మహాలఘులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టు దర్శనంతోబాటు వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా చక్కగా ఏర్పాట్లు చేశారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి రోజువారీగా 70వేలమందివరకు భక్తులకు దర్శనం చేయించేలా టోకెన్లు,విఐపి బ్రేక్ దర్శనాలు సదుపాయం కల్పించినా సరాసరి 70వేలమంది వరకు భక్తులు శ్రీవారిని వైకుంఠద్వారంలో దర్శించుకోగలుగు తున్నారు. బుధవారం సాయంత్రం వరకు 41వేలమంది భక్తులు మహాలఘులో వెంకన్నను దర్శించుకునేలా ఆలయ వర్గాలు చూశారు. జనవరి 1వతేదీ నూతన ఆంగ్ల సంవత్సరంలో కూడా (నేడు)తిరుమల ఆలయంలో వైకుంఠ ద్వారం తెరచివుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. భక్తుల సంఖ్యను గమనిస్తే పదిరోజులపాటు సరాసరి 7.50లక్షలమందికిపైగా వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా స్పష్టమవుతోంది. ఇంకా తిరుమలలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి భక్తులు భారీగా చేరుకుంటున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. కాగా బుధవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు బోర్డుసభ్యులతో కలసి ఆలయంలోపల క్యూలైన్‌లో భక్తులను పలకరించి దర్శనం వివరాలు, కంపార్టుమెంట్లలో కల్పించిన సౌకర్యాలు, లడ్డూ కౌంటర్ల వద్ద భక్తుల రద్దీ లైన్లు తనిఖీ చేశారు. స్వయంగా భక్తులతో మాట్లాడి సౌకర్యాలపై, సేవలపై అడిగి తెలుసుకున్నారు. భక్తులు సేవలపై ఆనందం వ్యక్తం చేశారు. రోజుకు 4.80లక్షల లడ్డూలు తయారు చేస్తున్నామని, భక్తులకు అడిగినన్ని లడ్డూలు విక్రయిస్తున్నట్లు ఛైర్మన్ తెలిపారు. భక్తులు సంయమనంతో స్వామివారి దర్శనం.

# రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూమలిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయింది. ఒకటి అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించనున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడిలేమల్లెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు.



# ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించే 'కౌశలం'

### 24 లక్షల మందికి ఉపాధి కల్పించే దిశలో పోర్టల్

### నాలుగు నెలల్లోనే ఉద్యోగాలు లభించే అవకాశం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.ఇంజినీరింగ్ పూర్తి వచ్చే విద్యార్థులకు,ఇప్పటికే ఇంజినీరింగ్ చేసి ఉన్నవారికి నాలుగు నెలల్లో ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా ఒక ఐటీ శాఖ ప్రణాళిక రూపొందించింది. అర్హతలను బట్టి అభ్యర్థులు, కంపెనీలు, జాబ్ అగ్రిగేటర్లకు వారధిలా కౌశలం పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. కౌశలంపై ప్రచారానికి జనవరి మొదటి వారంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, పుణె, ఢిల్లీ నగరాల్లో రోడ్ షోలు నిర్వహిస్తాం. ఐటీ కంపెనీలు, అగ్రిగేటర్లకు పోర్టల్ గురించి వివరిస్తాం. ఆయా కంపెనీల హెచ్ఆర్ మాడ్యూల్, ఐటీ శాఖ మాడ్యూల్‌ను అనుసంధానిస్తున్నాం. తద్వారా పోర్టల్‌లో డేటాను కంపెనీలు సులువుగా వాడుకోవచ్చు. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) డేటాతోనూ పోర్టల్‌ను అనుసంధానిస్తాం. దీనివల్ల కౌశలం పోర్టల్‌లో నమోదైన వారికి ఏదైనా కంపెనీ, అగ్రిగేటర్ ఉద్యోగం కల్పిస్తే, ఆ సమాచారం అందుతుంది' అని ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని తెలిపారు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, నిరుద్యోగులుగా ఉన్నవారిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారు. సాంకేతిక నైపుణ్యాలు లేనివారికి ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. స్కిల్ కంపెనీలనూ పోర్టల్‌కు అనుసంధానించి, వారిద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ విధానంలో నైపుణ్య శిక్షణ ఇప్పిస్తారు. రానున్న 4 నెలల్లో ప్రభుత్వం ఈ ప్రక్రియ చేపట్టనుంది. తర్వాత వారికి కంపెనీలతో నేరుగా మాట్లాడుకునేలా చూస్తుంది. పోర్టల్‌లో రిజిస్టరైన కంపెనీలు, అగ్రిగేటర్లతో సంక్రాంతి తర్వాత 'ఐటీ జాబ్ ఫెయిర్' నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. కౌశలం డేటాబేస్‌లోని అభ్యర్థులకు ఈ ఫెయిర్‌లోనే కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించవచ్చు. అర్హులకు అక్కడికక్కడే ఉద్యో గాలు ఆఫర్ చేయొచ్చు. ఇంజినీరింగ్ పూర్తిచేసి, చిరుద్యోగులుగా, నిరుద్యోగులుగా ఉన్న సుమారు 24 లక్షల మంది సమస్త సమాచారాన్ని అందులో ఉంచింది. నిరుద్యోగ యువత వివరాలను ఆర్టీజీఎస్‌లోని డేటాలేక్ ద్వారా సేకరించి, క్షేత్రస్థాయిలో అధికారులు ఇప్పటికే పరిశీలించారు.రాష్ట్రంలో ఇంజినీరింగ్ పూర్తిచేసి, ఎక్కడా ఉపాధి లభించని, ఒకవేళ ఉద్యోగం చేస్తున్నా అర్హతకు తగని వృత్తి(అండర్ ఎంప్లాయిమెంట్)లో ఉన్నవారిని ఐటీ శాఖ గుర్తించింది. ఆ వివరాలను 'కౌశలం'లో అందుబాటులో ఉంచింది. ప్రైవేటు కంపెనీలు తమ అవసరాలకు సరిపడా స్కిల్స్ ఉన్నవారిని అందులోంచి ఎంపిక చేసుకోవచ్చు. ఉద్యోగాలు కల్పించే కంపెనీలు, నైపుణ్య శిక్షణ ఇచ్చే సంస్థలు, టెస్టింగ్ ఏజెన్సీలు, అభ్యర్థులు, అగ్రిగేటర్లను ఒకే వేదికపైకి తెచ్చేలా ప్రభుత్వమే ఓ సంస్థను ఏర్పాటు చేయడం విశేషం. పోర్టల్‌లో ఇంకా నమోదుకాని వారుంటే, నేరుగా రిజిస్టర్ చేసుకోవచ్చు. పోర్టల్‌లో నమోదైన ప్రతి ఒక్కరికీ ఐటీ శాఖ ఒక లాగిన్‌ను కల్పించింది. అందులో వారికి ఓ వెబ్‌పేజీ ఉంటుంది. లాగిన్ కాగానే సిస్టమ్ జనరేటెడ్‌గా వచ్చే హోంపేజీలో అభ్యర్థి, తండ్రి పేరు, కమ్యూనికేషన్ అడ్రస్, ఈమెయిల్ అడ్రస్, ఫోన్ నంబర్, విద్యార్హతలు, ధ్రువీకరణ పత్రాలు, కోర్సు ఉత్తీర్ణులైన సంవత్సరం.

# తిరుమల సమాచారం

## వైకుంఠద్వాదశిన చక్రత్తాళ్వార్‌కు పవిత్ర చక్రస్నానం

### - పుణ్యస్నానాలతో పునీతులైన భక్తులు



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠద్వాదశి పర్వదినాన బుధవారం ఉదయం శ్రీవారి పుష్కరిణిలో చక్రత్తాళ్వార్ చక్రస్నాన మహోత్సవం జరిపించారు. బుధవారం తెల్లవారు జామున విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు. శ్రీభూవరాహ స్వామి ఆలయం ముఖమండపంలో శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరుమంజనం చేశారు. అనంతరం వివిధ పాశురాలను చిన్నజియ్యర్‌స్వామి పఠించారు. చక్రస్నానసమయంలో అర్చకులు కర్పూరహారతులిచ్చారు. శేషాచలంలోని 66కోట్ల తీర్థాలలో స్వామివారి పుష్కరిణి అత్యంత పవిత్రమైనది.ఈ కార్యక్రమంలో చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యురాలు పనబాకలక్ష్మి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ ,అర్చకులు పాల్గొన్నారు.

## వైకుంఠద్వాదశిన పరిమితంగానే విఐపిలకు దర్శనం



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాల్లో రెండవరోజు ద్వాదశిన బుధవారం వేకువజామున పరిమితంగానే ప్రముఖులకు బ్రేక్ దర్శనాలు కల్పించారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా రావడంతో వారితోబాటు మరో ఐదుమందికి వైకుంఠద్వార దర్శనాలు చేయించారు. బుధవారం ఉదయం ఎంపి మాగుంట శ్రీనివాసులు,ఎంఎల్‌ఎ డి.జనార్ధన్, సినీనటుడు శ్రీనివాస్‌రెడ్డి, నటి అంజలి, దర్శకుడు మారుతి తదితరులు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. తొలిరోజు వైకుంఠ ఏకాదశిన అర్ధరాత్రివరకు 67,053మంది భక్తులకు దర్శనం చేయించారు. హుండీ ఆదాయం 2.25కోట్లు చేకూరింది.అయితే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ఆన్‌లైన్‌లో దర్శన టోకెన్లు జారీచేయడంతో రోజుకు 70వేలమంది భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు కలిగింది. రేపటి నుండి సాధారణ సర్వదర్శనంలో సామాన్య భక్తులందరికీ వైకుంఠద్వార దర్శనాలు చేయించేలా పటిష్టంగా ఏర్పాట్లు చేశారు. ఈ దర్శనాలపై భక్తులను అను మతించే విషయంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, టిటిడి ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయవర్గాలు ప్రణాళికా బద్ధంగా చూడనున్నారు.

## టిటిడి విద్యాదానట్రస్ట్‌కు రూ.కోటి విరాళం



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలైన భక్తులు భారీగా విరాళాలందిస్తున్నారు. పవిత్రమైన వైకుంఠద్వాదశిన బుధవారం ఉదయం గుంటూరుకు చెందిన విజ్ఞాన్స్ సంస్థల అధినేత లావు రత్తయ్య శ్రీవేంకటేశ్వర విద్యాదానట్రస్ట్‌కు కోటి రూపాయలు విరాళం అందించారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును కలసి ఈ విరాళం డిడిని అందజేశారు. దాతను ఛైర్మన్ బిఆర్‌నాయుడు అభినందించారు.

## టిటిడి పథకాలకు రూ.20లక్షలు విరాళం



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు,ట్రస్ట్‌లకు దాతలు విరాళాలందిస్తున్నారు. బెంగుళూరుకు చెందిన ఎస్వీమైక్రోసర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బుధవారం సాయంత్రం బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి 10,07,777 రూపాయలు డిడిని, తమిళనాడు రాష్ట్రం శివకాశికి చెందిన స్టాండర్డ్ మ్యాచ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీవేంకటేశ్వర గోసంరక్షణట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు డిడిని విరాళంగా అందించారు.

### ఎస్వీగోశాలకు ఎండు గడ్డి విరాళం

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని ఎస్వీగోశాలలో ఉన్న గోవులకు అవసరమైన ఎండుగడ్డిని టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ విరాళమిచ్చారు. 8లారీల ఎండుగడ్డిని ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ ఏవిఎస్ శివకుమార్‌కు బుధవారం అందజేశారు. తన కుటుంబసభ్యులతో కలసి జ్యోతులనెహ్రూ పశుగ్రాసాన్ని ఎస్వీగోశాల డైరెక్టర్‌కు అందించి, మూగజీవులకు ఆహారం అందించాలనే సంకల్పంతో కాకినాడ నుండి పశుగ్రాసాన్ని శ్రీనివాసా సేవాట్రస్ట్, జ్యోతుల నెహ్రూ ట్రస్ట్ నుండి తీసుకువచ్చి ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. టిటిడికి చెందిన మూడు గోశాలలకు ఎండుగడ్డిని త్వరలో అందజేస్తామని తెలిపారు. పలమనేరులోని గోశాలకు కూడా పంపాలని కోరారు.

# టిటిడి కొనుగోళ్ల వ్యవహారాలపై అవగాహన లేదు

### - నెయ్యిసరఫరాలో అవకతవకలపై ఎలాంటి సమాచారం లేదు : టిటిడి బోర్డు సభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి






**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కేసులో తాజాగా సిబిఐ సిట్ అధికారులు మళ్ళీ దర్యాప్తు కొనసాగిస్తున్నారు .కల్తీ నెయ్యి వ్యవహారంలో బుధవారం ఉదయం నెల్లూరులోని ఆమె నివాసంలో సిట్ అధికారులు వెళ్ళి ఎంఎల్ఎ, టిటిడి బోర్డు సభ్యురాలు(గత పాత బోర్డులోనూ సభ్యురాలుగా కొనసాగిన)వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని విచారణ చేశారు. సుదీర్ఘంగా ఆమెను పలు అంశాలపై విచారణ చేసి సమాచారం రాబట్టారనేది తెలుస్తోంది. గత బోర్డులో నాలుగునెలలపాటు టిటిడి కొనుగోళ్ళ కమిటీలో సభ్యురాలిగా ఆమె కొనసాగారు కూడా. తనకు టిటిడి కొనుగోళ్ళకు సంబంధించిన వ్యవహారంలో పూర్తిగా అవగాహన లేదని చెప్పినట్లు సమాచారం. ఇప్పుడు కల్తీనెయ్యి వ్యవహారంలో మళ్ళీ దర్యాప్తు జోరుగా మొదలుపెట్టారు. సిట్ అధికారులు బుధవారం ఉదయం నెల్లూరులోని ఆమె ఇంటికి చేరుకుని ప్రత్యేక బృందం పూర్తిగా రోజంతా సుదీర్ఘంగా ప్రశ్నలు సంధించారు. టిటిడిలో ఆమె బోర్డు సభ్యురాలుగా పాత్ర, కొనుగోళ్ళ విధా నాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆమె బోర్డు సభ్యురాలుగా కొనసాగి కొనుగోళ్ళ కమిటీలోనూ నాలుగునెలలుపాటు సభ్యురాలిగా ఉన్నట్లు తేల్చారు. ఆ సమయంలో కమిటీ పనితీరు, మిగిలిన సభ్యులు గురించి ఆరాతీసి కొంత సమాచారం రాబట్టినట్లు తెలిసింది. కొనుగోళ్ళపై ఎవరి నిర్ణయాలు మేరకు ఆమోదం తెలిపేవారని సమాచారం సేకరించడం విశేషం. టిటిడిలో కొనుగోళ్ళ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో తాను కలుగజేసుకోలేదని, అవగాహన లేదని చెప్పినట్లు తెలిసింది. ఆరున్నరేళ్ళక్రిందట జరిగిన విష యాలను ఇప్పుడు గుర్తుచేసుకోవడం కష్టమని కూడా ఆమె సిట్ అధికారులకు వివరణ ఇచ్చినట్లు తెలిసింది. నెయ్యి సరఫరాలో అవకతవకలు గురించి అప్పట్లో తనకు ఎలాంటి సమాచారం అందలేదని స్పష్టం చేయడం విశేషం. ఇప్పుడు సిట్ దర్యాప్తులో ఇంకెందరి పేర్లు తెరపైకి రానున్నాయనేది మాత్రం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది.

## నరేగా చట్టాన్ని మార్చి కేంద్రం పేదల పొట్టకొడుతోంది: రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కృషితో, కాంగ్రెస్ హయాంలో ఈ చట్టానికి బీజం పడిందని, దేశానికే ఆదర్శంగా నిలిచిన ఈ పథకాన్ని ప్రధాని మోదీ నిర్వీర్యం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గత 20 ఏళ్లలో ఉపాధి హామీ ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్లు నిధులు వచ్చాయని, పేదలకు అండగా నిలిచిన ఈ పథకానికి మోదీ ప్రభుత్వం ఖీబీబీ జీ రామ్ జీఖి పేరుతో తీసుకొచ్చిన కొత్త చట్టం తూట్లు పొడుస్తోందని షర్మిల విమర్శించారు. కాంగ్రెస్ తెచ్చిన చట్టానికి, బీజేపీ తెచ్చిన కొత్త చట్టానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు.కొత్త చట్టం ప్రకారం ఉపాధిని హక్కుగా కాకుండా, కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా మార్చారని ఆమె మండిపడ్డారు. గ్రామసభలకు ఉండాల్సిన నిర్ణయాధికారాన్ని ఢిల్లీ చేతుల్లో పెట్టారని, 100 రోజుల పని దినాలను కుదించి, నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి 60 రోజులు పని లేకుండా చేయడం, ఎంపిక చేసిన ప్రాంతాల్లోనే పనులు కల్పించడం వంటి నిబంధనలు పేదలకు అన్యాయం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు, కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేందుకే కేంద్రం ఈ కొత్త విధానాన్ని తెచ్చిందని విమర్శించారు.

## సిఎం చంద్రబాబు ఎసిబి కోర్టు తీర్పు పత్రాలు వెల్లడించాలంటూ హైకోర్టులో పిటిషన్

### - కేసు వివరాలను సమర్పించమని రాష్ట్ర సిఐడికి హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,డిసెంబరు 31, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై గతంలో నమోదైన కేసుల తీర్పు ప్రతులను పొందేందుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన విన్నపాన్ని కోర్టు తిరస్కరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించమని ఏపీ సీఐడీని హైకోర్టు ఆదేశించింది. అనంతరం, విచారణను వారం రోజుల వరకు వాయిదా వేసింది. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ నెట్ సంబంధిత కేసులు నమోదు చేసింది. వీటిలో ఫైబర్ నెట్ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు రద్దు చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కూడా సీఐడీ 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్'ని కారణంగా చూపుతూ నోటీసు జారీ చేసింది. ఈ క్రమంలో, సువర్ణరాజు ఈ కేసుల రికార్డులు, తీర్పు ప్రతులను తనకు అందించమని అడిగినా, ఏసీబీ కోర్టు నిరాకరించింది. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.

# మరింత విస్తృతంగా హిందూ ధర్మప్రచారం

### - సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా చేపట్టాలని, ఇందుకు ప్రణాళికలు రూపొందించాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆదేశించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో, ఎస్సీఎస్టీ వెనుకబడిన కాలనీల్లో హిందూ ధర్మం గురించి మరింతగా ప్రచారం చేయాలని సూచించారు. బుధవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, టిటిడి బోర్డు సభ్యులు జానకిదేవి, నరేశ్‌కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్ ,సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

**MUNICIPAL ADMINISTRATION DEPARTMENT**
**Kakinada Municipal Corporation**

**'e' PROCUREMENT TENDER NOTIFICATION**

Roc.No. 8977/2025/E4, Dt: 30-12-2025

Tenders invited through ap e procurement platform for **28 works with an estimated cost value of Rs. 411.61 Lakhs** from the eligible contractors.

**Last date and time for downloading for 13 works: Dt 20-01-2026 upto 10-00 AM**
**Last date and time for downloading for 15 works: Dt 27-01-2026 upto 10-00 AM** Further details can be seen at 'e' procurement market place @ **www.apeprocurement.gov.in**

**Request for Proposal (RFP) - Offline Tenders**

Kakinada Municipal Corporation invites offline tender Request for proposal from interested Agencies/Firms/Companies/ Individuals for

1 Beautification, Operation and Maintenance of Street Lighting Infrastructure and Traffic Safety Works for Jagannaickpur and NTR Bridges under Build-Operate- Transfer (BOT) Model in Kakinada Municipal Corporation.

| | |
|---|---|
| RFP issue Start Date and Time | : 01-01-2026 11.00 AM |
| Pre-Bid Meeting Date and Time | : 05-01-2026 at 04.30 PM |
| RFP issue End Date and Time | : 07-01-2026 up to 5.00 PM |
| RFP document receiving Date and Time | : 08-01-2026 up to 5.00 PM |
| Opening of Technical Bids Date and Time | : 09-01-2026 at 11.00 AM |

2. Development, Operation, Training and Skill Development for Water Sports, Kayaking Club and Allied Activities in the Boat Club Park of Kakinada Municipal Corporation under Public Private Partnership (PPP) Mode
3. Development, Operation, Training and Skill Development for Water Sports, Kayaking Club and Allied Activities in the Vivekananda Park of Kakinada Municipal Corporation under Public Private Partnership (PPP) Mode
4. Development, Operation & Maintenance of Theme Park (Sri Inti Satyanarayana Memorial Park) in Kondayyapalem Stretch Kakinada, under Public-Private Partnership (PPP) Mode in Kakinada.
5. Development, Operations & Maintenance of Convertible Indoor Stadium and Park at Suresh Nagar, Kakinada on Public Private Partnership (PPP) mode in Kakinada Municipal Corporation
6. Establishment, Operation & Maintenance of Kayaking Club and Water Sports Training Centre with Allied Activities in an extent of four (04) Acres at NTR Beach, Kakinada on Public Private Partnership (PPP) mode at Suryaraopeta in Kakinada Rural.

Interested agencies who is having financial capability and technical competency to perform this assignment may offer their bid and the detailed Request for Proposal (RFP) document can be obtained from the 0/0 Superintending Engineer, Kakinada Municipal Corporation by paying Rs 10,000/- for each individual work in **Sl No. 1 to 5** which is non- refundable in the form of DD drawn in favor of the Commissioner, Municipal Corporation at any Nationalized Bank payable at Kakinada., for work in **Sl No.6** pay Rs. 10,000/- non-refundable in the form of DD drawn in favor of The Managing Director, Kakinada Smart City Corporation Limited.

| | |
|---|---|
| RFP issue Start Date and Time | : 01-01-2026 11.00 AM |
| Pre-Bid Meeting Date and Time | : 12-01-2026 at 04.30 PM |
| RFP issue End Date and Time | : 20-01-2026 up to 5.00 PM |
| RFP document receiving Date and Time | : 21 -01-2026 up to 5.00 PM |
| Opening of Technical Bids Date and Time | : 22-01-2026 at 11.00 AM |

For any Queries Contact: 0/0 Superintending Engineer, Kakinada Municipal Corporation in working hours.

**Mobile No: 9959799135, 9849906516, Mail: kmcengineeringsection@gmail.com**

**Sd/- xxxxxx,**
Commissioner(FAC), Municipal Corporation, Kakinada

వార్త

మనం ఎప్పుడూ ఏదో ఒకటి ఆశిస్తూనే ఉంటాం. ఆశ నెరవేరినా నెరవేరకపోయినా మనిషిలో ఆశ చావదు. ఒక ఆశ నెరవేరితే మరొకటి ఉంటుంది. జీవితమే ఆశల వల. అదే దు:ఖానికి కారణం.

-సెసిల్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం


బాధపడుడే తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళన బాటపడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుల్లికుల్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి కూడా సిద్ధపడతారే తప్ప తమను దగాచేసిన వారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించలేకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా సకాలంలో యూరియా లాంటిఎరువులు సరఫరా చేయడంలో పాలకపెద్దలు విఫలమైనా నకిలీ, నాసిరకం క్రిమిసంహారక మందులతో మోసపోయినా తమ కర్మకు తాము బాధపడుతూ మనోరోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అవి అక్కడక్కడ సమస్యలు వచ్చినప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరుగుతున్న సంఘటనలు లేవనే చెప్పొచ్చు. ఆరుగాలం అష్టకష్టాలుపడి పండించి తెచ్చిన పంటను అమ్ముకోవడంలో వారుపడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. దేశవ్యాప్తంగా పరిశీలించినా అధికశాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలు నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచిఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్లు ఈ దళారీ వ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లోనూ దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీ, నాసిరకమో అయితే రైతులు కుప్పకూలిపోతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను దగా చేసిన వారిని ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తేలేదని, పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటలా వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నా ఈ నకిలీ విత్తనాల వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. యేడాది యేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారులు దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నారు. ముఖ్యంగా వాణిజ్య పంటలైన పత్తి, మిరప లాంటి విత్తనాలతో మోసపోయినప్పుడు రైతులు కోలుకోలేకపోతున్నారు. కూరగాయలకు సంబంధించిన నకిలీ విత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు లాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగు రాష్ట్రాల్లోకి తెప్పించుకొని ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడంలేదు. అన్ని నగరాల్లోనూ, పట్టణాల్లోనూ బహిరంగంగానే జరుగుతున్నది. మొన్న ఖరీఫ్‌లో కూడా భారీఎత్తున ఈ నకిలీ విత్తనాలు రైతులను నిలువునా ముంచాయి. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈనకిలీ వ్యాపారులపై ఆధారపడడం తప్పడం లేదు. ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా, వ్యవసాయ శాఖ అధికా రులన్నా భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకుఇతర కారణాల కంటే అసలు విత్తన చట్టమే రైతులకంటే దళా రులకే ప్రయోజనకరంగా ఉండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. కొత్త పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. ఎట్టకేలకు ఇటీవల కేంద్రప్రభుత్వం ఈ చట్టంలో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నాలు ఆరంభించింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా అభిప్రాయాలు సేకరిస్తున్నది. వాస్తవంగా మన దేశంలో విత్తనచట్టం 1966 నాటిది. 1983లో విత్తననియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరీక్షించాల్సి న చట్టం 1986లో తీసుకువచ్చారు. ఎన్నిచట్టాలు తెచ్చినా, మరెన్ని నిబంధనలు విధించినా అవి విత్తన కంపెనీలకు, మరికొందరు దళారులకు ప్రయోజనకరంగా ఉన్నాయనే విమర్శలు ఏనాటి నుంచో ఉన్నాయి. మన దేశంలో అసలు విత్తనాలు ఎలా తయారు చేస్తున్నారు? వారికున్న వనరులు ఏమిటి? సిబ్బంది ఎంత?తదితర వివరా లేమీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం, పర్యవేక్షించకపోవడంతో ఈ దురదృష్టపు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమే కాదు, రైతులను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనా లాంటి దేశంలో వారు తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ, నాసిరకం విత్తనాలు లేకుం డాపోయాయి. ప్రభుత్వమే నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో అధికశాతం విత్తనాల్లో మోసపోయినవారే ఉన్నారు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యమే కాదు కావల్సింది చేతల్లో చూపాలి. అందుకు ముందుగా రైతులకు రక్షణగా ఉండే విత్తన చట్టమే ఈ సంక్షోభానికి కొంత పరిష్కారం.

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.



- ఎడ్వర్డ్

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



- జార్జి బెర్నార్డ్ షా

# పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్లో అవకతవకలు?

**అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న వేలాది ఉద్యోగాలు కాకుండా 450 అధ్యాపకుల పోస్టుల్ని మాత్రమే భర్తీ చేస్తారని పలు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అది కూడా కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకులను మినహాయించి అంటే ఇక నిరుద్యోగులకు మిగిలే పోస్టులుఎన్ని? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో మరొకసారి ఖాళీలను గుర్తించి పూర్తి స్థాయిలో యూనివర్సిటీ అధ్యాపకుల్ని భర్తీ చేసినప్పుడే బడుగు, బలహీనవర్గాలకు నాణ్య మైన విద్యను అందించినట్లు అవుతుంది. కేంద్రం,యూజీసీ నుండి రావాల్సిన నిధులు కూడా సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా, ఆశ్రిత పక్షపాతం లేకుండా యూనివర్సిటీల్లో ఆచార్యుల నియామకాలు చేప ట్టాలన్న నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేయాలి. అదేవిధంగా ఇటీవలజరిగిన పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్లో అవకతవకలు జరి గాయన్న అంశంపై యూనివర్సిటీ అధికారులు స్పందించి అర్హులైన ఉద్యోగార్థులకు న్యాయం చేయాలి.**

యం.అర్జున్

ఒయూ అంటేనే అనేక సామాజిక ఉద్యమాలకు పురిటిగడ్డ. వందేమాతర ఉద్యమం నుండి మొదలుకుని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు సాగిన మలిదశ ఉద్యమానికి సారధి. ఇక్కడ చదివే విద్యార్థుల్లో ఎక్కువ శాతం బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన వారే. రాష్ట్రంలోని నలుమూలల నుండి నాణ్యమైన విద్యను అభ్యసించడానికి ఇక్కడికి వస్తుంటారు. అటువంటి యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులు భర్తీ చేయక పుష్కర కాలం దాటింది.దాదాపు 75 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, త్వరలో నియామకాలు ఉంటాయన్న వార్తలు నిత్యకృత్యం అయ్యాయి. కానీ కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే ఉస్మానియా యూనివర్సిటీలో పార్ట్ టైమ్ అధ్యాపకుల కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. అందులో విధి విధానాలపై స్పష్టత లేదు. ఏదో నోటిఫికేషన్ ఇచ్చామంటే ఇచ్చామన్నట్టు ఉంది. సిలబస్ లేకుండా పరీక్షల్ని నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా నిర్వహించిన పరీక్షల్లో అభ్యర్థికి వచ్చిన మార్కుల ఆధారంగా కాకుండా, హాజరైన ప్రతి ఒక్కర్ని ఇంటర్వ్యూకు పిలవడం జరిగింది. అసలు పెట్టిన పరీక్షకు ఎన్ని మార్కులు కేటాయించారు.? పీజీ, పీహెచ్‌డితో పాటు నెట్,సెట్ లాంటి వాటికి ఎన్ని మార్కులను కేటాయించారో స్పష్టత లేదు. వాస్తవానికి యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టుల్ని యూజీసీ నియమ, నిబంధనల ప్రకారం భర్తీ చేయాల్సి ఉంటుంది. కానీ వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. చాలా డిపార్ట్మెంట్లల్లో పీహెచ్‌డి పూర్తి చేసి నెట్/ సెట్ వంటి వాటిల్లో అర్హత సాధించిన వారికి కాకుండా సామాజిక సమీకరణల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్టు ఉందని పలువురు అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ఒయూ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి పలు హామీలు ఇవ్వడం జరిగింది. అందులో ప్రధానంగా ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని దాన్ని కాపాడుకోవాలని చెప్తూ అభివృద్ధికి 1000 కోట్ల రూపాయల్ని మంజూరు చేస్తూ జీవోను కూడా విడుదల చేశారు. దీంతో పాటు నియామకాల్ని బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం లేకుండా, కుల, మతాలకు అతీతంగా చేపట్టాలని తెలిపారు. రెగ్యులర్ పోస్టులు దేవుడెరుగు..కనీసం పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్ని కూడా కుల, మత, వర్గ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారంటే ముఖ్యమంత్రిమాటలకు తను నమ్మిన యూనివర్సిటీ అధికారులు ఇచ్చే విలువ ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీల్లో అధ్యాపకుల భర్తీకి జీవో నం.21 తీసుకు వచ్చింది. ఈ జీవోలో వంద మార్కులకు గాను డిగ్రీ, పీజీలతోపాటు పీహెచ్‌డికి కూడా మార్కుల్ని కేటాయించారు.



వివిధ సబ్జెక్టుల్లో జాతీయ స్థాయిలో నెట్ ఉత్తీర్ణతకు, రాష్ట్ర స్థాయిలో సెట్ ఉత్తీర్ణతకు కూడా మార్కుల్ని కేటాయించారు. వాస్తవానికి దేశవ్యాప్తంగా నిర్వహించే నెట్‌లో ఉత్తీర్ణత సాధించడం, రాష్ట్రస్థాయిలో నిర్వహించే సెట్‌తో పోల్చితే కొంత కఠినంగా ఉంటుంది. కనీసం ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ జీవో 21 ప్రకారం పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల భర్తీ చేయకపోవడం శోచనీయం. నియామకాలు పారదర్శకంగా, పోటీ ఆధారంగా జరగాలి. ఇలా జరగకుంటే యూజీసీ నిబంధనల ప్రకారం నెట్/సెట్, పీహెచ్‌డి వంటి అర్హతలు సాధించిన అభ్యర్థులకు అవకాశాలులేకుండా పోతాయి. తెలంగాణలో వేలాది మంది అభ్యర్థులు జేఆర్ఎఫ్, నెట్ ఉత్తీర్ణతతో పాటు పీహెచ్‌డి పూర్తి చేసి అధ్యాపక ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. వారికి కాదని ఇంటర్వ్యూ ప్యానెల్లో ఉన్న వారు మా కులంవాడని, మా మతం వాడని,మా ప్రాంతం వాడని, లేదా మా భావ జాలం వాడని ఇష్టం వచ్చినట్టు అభ్యర్థుల్ని ఉద్యోగాలకు ఎంపిక చేస్తే ఇక మెరిట్ సాధించిన వారి పరిస్థితి? ఇది ఇలా ఉంటే ప్రభుత్వం రెగ్యులర్ అధ్యాపకుల భర్తీ కోసం తీసుకువచ్చిన జీవో 21లో కొన్ని మార్పులు చేయాలని ఉద్యోగార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారి సూచనలకు సానుకూలంగా స్పందించి యూజీసీ నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేస్తే వేలాది మంది అభ్యర్థులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. తెలంగాణ యూనివర్సిటీలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడాలంటే, అత్యుత్తమ ప్రతిభావంతులైన అధ్యాపకులను భర్తీ చేయాల్సి ఉంటుంది. లేదంటే ప్రభుత్వ యూనివర్సిటీలు రాజకీయ నిరుద్యోగ పునరావాస కేంద్రాలుగా మిగిలే ప్రమాదంఉంది. ఇంతవరకు అన్ని వర్సిటీల్లో పూర్తి స్థాయి పాలక మండళ్లు కొలువుతీరలేదు. అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న వేలాది ఉద్యోగాలు కాకుండా 450 అధ్యాపకుల పోస్టుల్ని మాత్రమే భర్తీ చేస్తారని పలు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి అది కూడా కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులను మినహాయించి అంటే ఇక నిరుద్యోగులకు మిగిలే పోస్టులుఎన్ని? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో మరొకసారి ఖాళీలను గుర్తించి పూర్తి స్థాయిలో యూనివర్సిటీ అధ్యాపకుల్ని భర్తీ చేసినప్పుడే బడుగు, బలహీనవర్గాలకు నాణ్యమైన విద్యను అందించినట్లు అవుతుంది. కేంద్రం,యూజీసీ నుండి రావాల్సిన నిధులు కూడా సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా,ఆశ్రిత పక్షపాతం లేకుండా యూనివర్సిటీల్లో ఆచార్యుల నియామకాలు చేపట్టాలన్న నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేయాలి. అదేవిధంగా ఇటీవలజరిగిన పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న అంశంపై యూనివర్సిటీ అధికారులు స్పందించి అర్హులైన ఉద్యోగార్థులకు న్యాయం చేయాలి. ●

# ప్రశాంత కుటుంబాలే విశ్వశాంతికి పునాదులు!

బి.మధుపాళి

డిజిటల్ యుగంలో భూమి ఓ కుగ్రామం అయింది. దేశ సరిహద్దులు రేఖలుగానే మిగిలిపోయాయి. దేశ యువత ప్రపంచ దేశాలకు విస్తరిస్తున్నారు. వసుదైక కుటుంబ భావనలు వ్యాప్తి చెందుతున్నాయి. భాష, యాస, కుల, మత, వర్ణ, వర్గ, జాతి లాంటి విభేదాలు మరిచి, అంతర్జాల వలయంతో అనుసంధానించబడుతూ ప్రపంచమే ఒకకుటుంబం వలే పరిణామం చెందుతున్నది. కుల మతాంతర వివాహాలతో పాటు విదేశీ జంటల వివాహాలు పెరుగుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలు ఐక్యత చాటుతున్నారు. విశ్వశాంతి వృక్షాల నీడన మానవాళి ప్రశాంత జీవనాలు గడుపుతున్నారు. కుటుంబాలు పలు రకాలుగా ఉంటాయి. ఉమ్మడి కుటుంబం, న్యూక్లియర్ కుటుంబం, ప్యాట్రిలోకల్ కుటుంబం (భార్య భర్త కుటుంబానికి చేరడం), మ్యాట్రిలోకల్ కుటుంబం (భర్త భార్య కుటుంబానికి చేరడం), ఎక్స్‌టెండెడ్ కుటుంబం(పలు తరాల వ్యక్తులు ఉన్న కుటుంబం), బైలోకల్ కుటుంబం (దంపతులు ఇద్దరు ఇరువురి కుటుంబాల్లో జీవించడం), నియోలోకల్ కుటుంబం (డిజిటల్ యుగపు దంపతుల స్వంత కుటుంబం) అనబడే వివిధ రకాల కుటుంబాలు ఉన్నాయి. కుటుంబ విలువలు పలుచబడితే సమగ్రాభివృద్ధి కుంటుబడుతుంది. విశ్వంలో శాంతి కొలువు తీరాలంటే కుటుంబంలో ప్రశాంతత నెలకొనాలి. నేటి డిజిటల్ యుగంలో కుటుంబ విలువలు తరుగుతున్నాయి. న్యూక్లియర్ ఫ్యామిలీలు పుట్టుకొస్తున్నాయి. అమ్మనాన్నల వెతలు పెరుగుతూ, అనాథాశ్రమాలు పుట్టుకొస్తున్నాయి. తోబుట్టువుల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఆస్తి పంపకాలు రక్తసిక్తం అవుతున్నాయి. ఈ విషయాలను గుర్తించినఐరాస 1994 ఏడాదిని అంతర్జాత కుటుంబాల సంవత్సరంగా ప్రకటించింది. దీనితోపాటు 1997లో ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం జనవరి 01 రోజును శాంతి కోసం ఒక రోజు (ఏ డే ఆఫ్ పీస్)" అనే నినాదం తీసుకోవాలని సూ



చించింది. యుద్ధాలు, మానవ ప్రేరేపిత సంక్షోభాలు/ విపత్తులు లేని ప్రపంచ నిర్మాణం కావాలని ఐరాస పేర్కొంటున్నది. 2001 నుంచి ప్రతి ఏటా 01 జనవరి రోజును ప్రపంచ కుటుంబ దినం లేదా గ్లోబల్ ఫామిలీ డేగా పాటించాలని ఐరాస సూచించడం జరిగింది. ప్రపంచ కుటుంబ దినం 2025 వేదికగా కుటుంబాలు, పౌర సమాజం,శాంతి అంశాల మధ్య సంబంధాలను వివరించడంతో పాటు ప్రత్యేకంగా కుటుంబాల ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు ప్రపంచ శాంతి విలువను ప్రచారం చేయడం జరుగుతుంది. భవిష్యత్తు తరాల్లో విశ్వ కుటుంబ భావనలు మొలకెత్తే విధంగా 01 జనవరి రోజున ప్రపంచ కుటుంబ దినం వేదికగా సెమినార్లు, వెబినార్లు, కార్యశాలలు, శాంతి స్థాపన చర్చలు, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కొనసాగాలి. ప్రపంచ కుటుంబ దినం 2026 ఇతివృత్తంగా 'ఐక్య కుటుంబాలతో సుస్థిర భవిష్యత్తు వైపు' అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, అమానవీయ పోకడలను గుర్తించి అంతర్జాల వేదికగా శాంతియుత వాతావరణాన్ని కల్పించటానికి అవసరమైన చర్యలను నేటి యువత, శాంతి స్థాపన సంస్థలు, పౌర సమాజం సూచించడం జరగాలి. మూడవ ప్రపంచ యుద్ధ ఆలోచనలను మట్టుపెట్టడం, మానవాళి ఐక్యతతో శాంతియుత సహజీవనం గడపడం అత్యవసరమని నమ్మాలి. కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని వెచ్చిస్తూ, శాంతియుత కుటుంబాలకు సంబంధించిన సినిమాలను వీక్షించడం, శాంతి స్థాపనకు కృషి చేయడం, కుటుంబాలు తమ లక్ష్యాలను నిర్ణయించుకోవడం లాంటి అంశాలను విస్తృతంగా వివరించాలి. కుటుంబం మన ఆస్తిపాస్తుల కన్న మిన్న అంటూ నినదించాలి. కుటుంబంతో నాణ్యమైన సమయం గడపని వారు నిజమైన మానవులే కాదు అని ప్రచారం చేద్దాం. కుటుంబానికి విలువను ఇచ్చే సమాజం వసుదైక కుటుంబ భావనలకు కట్టుబడిఉంటుంది. ప్రపంచ మానవులందరూ ఒకే కుటుంబ సభ్యులు అని నమ్మాలి. శాంతి,ఐక్యతే మానవాళి నిత్యమంత్రం కావాలి. ●

# 'ఉపాధి'కి దూరమవుతున్న కొత్త పథకం!

బొల్లిముంత సాంబశివరావు

ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేసి చివరికి రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. నిధులు పెంచకుండా చేసి ఇప్పుడు ఆ పథకాన్నే రద్దుచేసే విధానాలు అమలు చేస్తున్నది. అందులో భాగమే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వికసిత్ భారత్ జీరామ్జీ (గ్యారంటీ ఫర్రోజ్గార్ అండ్ ఆజీవక్మిషన్గ్రామన్) గాపేరుపెట్టింది. దీనికి సంబంధించిన బిల్లును 16.12.25 పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఎటువంటి చర్చలేకుండానే నిరసనల మధ్య 18.12.25న బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టంగా ఆమోదింప చేసింది. ఈ బిల్లులో పంచాయతీల ద్వారా పనులు అమలు, పనిదినాలను 100 నుచి 125 రోజులకు పెంపు, వ్యవసాయ సీజన్లో కూలీల కొరతలేకుండా ఉపాధి పనులను 60 రోజుల వరకు తాత్కాలిక నిలిపివేత,వికసిత భారత లక్ష్యాలకు అనుగుణంగారాష్ట్ర, జిల్లా, బ్లాకాల స్థాయిలో పనులు, ప్రణాళికలు, వారానికి ఒకసారి కూలి చెల్లింపు, ఏబీసీలు గ్రామపంచాయతీల విభజన, కేంద్ర నిర్ధారించిన పారామీటర్స్ ఆధారంగా రాష్ట్రాల వారీగా ఉపాధి పనుల కేటాయింపు, కేటాయింపులకు అదనంగా నిధులు ఖర్చుచేస్తే దాన్ని రాష్ట్రాలే భరించడం,ఉపాధి పనుల కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం నిధుల కేటాయింపు ఈ బిల్లులోప్రధాన అంశాలుగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి తగ్గి,నిరుద్యోగం పెరగడం, ఉపాధికోసం గ్రామీణపేదలు పట్టణాలకు వలస బాటపట్టటం, ప్రభుత్వం వెడల గ్రామీణ పేదల్లో వ్యతిరేకత వ్యక్తం కావడం దృష్టిలో పెట్టుకుని,ఆ వ్యతిరేకతను చల్లార్చేందుకు యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధిహామీ పథకం తేవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో నికరమైన ఆదాయ కల్పన, వనరుల ఉత్పాదక,అభివృద్ధి లక్ష్యాలుగా 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకం లక్ష్యంగా ప్రకటించింది. 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా యూపీఏ ప్రభుత్వం పథకం పేరు మార్చింది. ఈ పథకం కింద జాబ్‌కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పిస్తామని చెప్పింది. 2024 నాటికి దేశంలో జాబ్‌కార్డులు పొందిన కుటుంబాలు 9 కోట్ల, 2 లక్షలుగా ఉన్నాయి. ఉపాధి పథకం ప్రారంభమైన దగ్గర నుంచి ఇప్పటి వరకు కుటుంబాలకు వందరోజుల పని కల్పించడంలో పాలక ప్రభుత్వాలన్నీ విఫలం అయ్యాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 40.70 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని లభిస్తే, 2025-26 ఆర్థిక సంవత్సరంలో 6.74 లక్షల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని లభించింది. యూపీఏ ప్రభుత్వ పాలనలోనే పథకాన్ని నీరుగార్చే విధానాలు ప్రారంభమై నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో అది తీవ్రమైంది. అందుకు అనుగుణంగానే పథకానికి నిధుల కేటాయింపులు తగ్గించడం లేదా పెంచకపోవడం జరిగింది. 4కోట్ల, 57లక్షల జాబ్ కార్డులు తొలగించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 18.34 జాబ్‌కార్డులు తొలగించి 100 రోజులు పని కల్పించడంలో విఫలమైంది. ఈ విషయాన్ని కేంద్రగ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌవాన్ 9.12.2025న పార్లమెంట్‌కు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 18.34 లక్షల జాబ్



కార్డులు తొలగించింది. 2019-20, 2024-25 మధ్య అత్యధికంగా తొలగించబడిన జాబ్‌కార్డుల సంఖ్య కోటి, 4 వేలమంది.రాష్ట్రాల వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా 11మంది జాబ్‌కార్డులు తొలగించబడ్డాయి. తెలంగాణలో 3,45,445, ఒడిశాలో 80,896, ఉత్తరప్రదేశ్లో 91.48 లక్షలు జాబ్‌కార్డులు తొలగించబడ్డాయి. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్ నిధుల కేటాయింపులు పెంచడంలేదు. 2020-21 వార్షిక బడ్జెట్లో 63 వేలు కేటాయించిన తర్వాత కోవిడ్ రావడంలో పట్టణాలకు వలసవెళ్లిన ప్రజలందరూ తిరిగి గ్రామాలకు రావడంలో వారికి ఉపాధి సమస్యగా మారడం, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు రావడంతో, గ్రామీణజాతీయ ఉపాధి పథకానికి 63వేల కోట్ల నుంచి 1,11,170 కోట్లకు నిధులు కేటాయింపు జరిగింది. ఆమరుసటి ఆర్థిక (2022-23) సంవత్సరం బడ్జెట్ కేటాయింపు మాత్రం 73 వేల కోట్లకే పరిమితమైంది. 2024-25 బడ్జెట్లో 60వేలకోట్లు కేటాయించి,ఆ తర్వాత 86 కోట్లుగా ప్రకటించింది. 2025-26వార్షిక బడ్జెట్లో 89,153.73 కోట్లు ప్రకటించింది. గత బడ్జెట్ కన్నా పెంపుదల 3వేలు మాత్రమే. దీన్ని పెంపుదల అనలేం. కోవిడ్ సమయంలో తప్ప ఉపాధి పథకానికి నిధుల పెంపుదల జరగలేదు. వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లులో ప్రతిపాదించిన సెక్షన్ 5(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాంతాలను నోటిఫై చేస్తుందో, అక్కడ మాత్రమే ఈ పథకం అమలు జరుగుతుంది. కేంద్రం నోటిఫై చేసిన ప్రాంతాల్లో మాత్రమే నైపుణ్యంలేని పనిచేయడానికి ముందుకు వచ్చే కుటుంబాలకు 125రోజులకు తగ్గకుండా గ్యారంటీ పనిని రాష్ట్రప్రభుత్వ కల్పిస్తుంది. నోటిఫై చేయని ప్రాంతాల్లో పేద కుటుంబాలకు కొత్తపథకంలో పని లభించదు.కొత్త పథకంలోని సెక్షన్ 5(1) రాష్ట్రాల హక్కులను హరిస్తుంది. ఇంతకు ముందు ఉపాధి చట్టంలో పనులు ఏప్రాంతాల్లో నిర్ణయించాలన్నది రాష్ట్రప్రభుత్వాలు ఉండేవి. ఇప్పుడు కొత్త ఉపాధి పథకం రాష్ట్రాల హక్కును తొలగించి, కేంద్ర ప్రభుత్వానికి కట్టబెట్టింది. కేంద్రప్రభుత్వం, తనకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాల్లో పనుల కేటాయింపులలో వివక్షకు అవకాశం ఉంది. ఉపాధి వేతనాల్లో ఖర్చులో కూడా గతంలో ఉన్న కేంద్రం 90 శాతం, రాష్ట్రాల 10శాతం నిధులను 60:40 నిష్పత్తిలో పంచుకోవాలి. ఇది రాష్ట్రాలపై భారం మోపడమే. ఈ భారాన్ని ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాలు భరించలేక ఉపాధి పనులను గణనీయంగా తగ్గిస్తాయి. ఫలితంగా జాబ్ కార్డు పొందిన కుటుంబాలకు పని లభించదు. ఉపాధి హామీ పథకంలో రోజు కూలీ 307రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వాస్తవ రూపంలో రూ.240లకు మించి రావడం లేదు. వ్యవసాయ,వ్యవసాయేతర పనుల్లోనూ రోజు కూలి రూ.500గా ఉంది. దీన్ని గమనిస్తే ఉపాధి పథకం కూలి ఎంత తక్కువగా ఉందో తెలుస్తుంది. వ్యవసాయ సీజన్లో 60 రోజులపాటు ఉపాధి పనులు ఉండవని తాజా బిల్లులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లాంటి కొన్ని రాష్ట్రాల్లో వ్యవసాయ పనుల్లో యంత్రాల వినియోగం వల్ల గ్రామీణ పేదలకు లభించే ఉపాధిలో80శాతం తగ్గిపోయింది. గ్రామీణ ఉపాధి పనులే వారికి ఆధారం. వ్యవసాయ సీజన్ పేరుతో ఉపాధి పథకం పనులు నిలిపివేస్తే పేదకుటుంబాలు పనులు దొరక్క తీవ్ర సంక్షోభంలో పడతాయి. ఉపాధి పనుల కూలీలకు వారం రోడుల్లోనే వేతనాలు చెల్లించాల్సి ఉండగా,నెలల తరబడి వారికి కూలిడబ్బులు అందకపోగా ఉపాధి బకాయిలు మాత్రం పేరుకుపోతున్నాయి. ఉపాధి పనులకు చెల్లించాల్సిన బకాయిల మొత్తం దేశవ్యాప్తంగా 1,340 కోట్లు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధికంగా 402.93 కోట్ల బకాయిలు ఉన్నాయి. కేరళలో 339.87కోట్లు, తమిళనాడులో 220.13కోట్లు, మధ్యప్రదేశ్ 131 కోట్లు బకాయిలున్నాయి. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథక లక్ష్యం అనుగుణంగా పనిచేయకపోయినా, అవకతవకలు, అవినీతితో నిండిఉన్నా గ్రామీణ, ఆదివాసీ ప్రజలకు పథకం కొంతమేరకు ఉపశమనంగా ఉంది. దీన్ని కూడా వారికి లేకుండా చేసేందుకే కేంద్ర నాయకత్వాన ఉన్న ఎన్‌డియే ప్రభుత్వం తెచ్చిన కొత్తగ్రామీణ ఉపాధి చట్టం. ఉపాధి పొందడం ప్రజల హక్కు. అది భిక్షకాదు. ●

# ప్రజావాక్కు



### ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ

కోవిడ్‌లాంటి విపత్కర పరిస్థితులలోను గ్రామీణ రైతులకు, పని చేసేవారికి బువ్వ పెట్టింది ఉపాధి. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణకు ఉపాధిహామీనే ఒకముఖ్యమైన మూల స్తంభంగానిలిచింది అయితే ఇప్పుడు తెచ్చిన బిల్ రాష్ట్రాల పైన కొంత భారం మోపుతున్నాయి. వాటిని తెలంగాణ లాంటి రాష్ట్రాలు ఎలా ఎదురుకోవాలి? అంటే తెలంగాణ లాంటి రాష్ట్రాలు ముందు ఒక సలహా సంఘాన్ని ఫామ్ చేయాలి. అంత మాత్రమే కాదు గ్రామాలలో ఎక్కువగా కమ్యూనిటీ మొక్కల పెంపకంను చేపట్టాలి. దీనివల్ల ఎక్కువమంది ఒకే దగ్గరపనిచేయడానికి వీలు అవుతుంది. ఆ కమ్యూనిటీ స్థలాలలో పండ్ల తోటల పెంపకం, కురాగాయాల పెంపకం చేపట్టాలి. చిన్నగ్రామ పంచాయతీలకుఆర్థికదన్నుగా అదిఉపయోగపడుతుంది. ముఖ్యంగా నీటి కుంటల నిర్మాణం చేసి, చేపల పెంపకం చేపట్టాలి.

- భారత అవినాష్, జనగామ

### నిబంధనలతో ఎండిపోతున్న రైతు

వ్యవసాయాన్నిఆదుకోవాలనే లక్ష్యంతోరూపొందిన మద్దతు ధరవ్యవస్థే నేడు రైతుకు భారంగా మారుతోందాఅన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సోయాబీన్‌రైతుల విషయంలో నాఫెడ్ అమలు చేస్తున్న నాణ్యతా నిబంధనలు ఈ సందేహాలకు బలం చేకూరుస్తున్నాయి. అకాలవర్షాల కారణంగా పంట తడిసి రంగు మారిందన్న కారణంతోనే ప్రభుత్వ కొనుగోళ్ల నుంచి రైతులను దూరం పెట్టడం ఎంతవరకు సమంజసం?రైతు పంటను పండిస్తాడుగానీ వర్షాన్ని ఆపలేడు. ప్రకృతి ప్రతికూల పరిస్థితుల వల్ల వచ్చిన నష్టానికి రైతునే బాధ్యుడిగా చేయడం విధానపరమైన లోపమే. వ్యవసాయం లాభసాటిగా లేకపోతే రైతు వ్యవసాయాన్ని వదిలివేయడం తప్ప మరొక మార్గం ఉండదు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### తీవ్ర శిక్షలు పడాలి

ఇండియాలో ప్రతిఎనిమిది నిమిషాలకు ఒకచిన్నారి తప్పిపోతున్నట్లు అంచనా. వాళ్లల్లో చాలా మంది ఆచూకీ ఎప్పటికీ తెలియట్లేదు. అభం శుభం తెలియని పిల్లలను అపహరించి సొమ్ము చేసుకుంటూ, కన్నవారికి గర్భశోకం మిగుల్చుతున్న కిరాతకుల్ని కనిపెట్టి, కటకటాల వెనక్కినెట్టి, తీవ్ర శిక్షలు పడేలా చేయాలి.

- మా. శ్రీ. రాజు, పాల్వంచ

### ప్రమాదకరంగా ప్లాస్టిక్

ప్రస్తుత కాల వాతావరణం, పర్యావరణ రక్షణకు ప్లాస్టిక్,పాలిథిన్ సంచుల విపరీత వినియోగం చాలా ప్రమాదకరంగా ఉన్నది.ప్రభుత్వం లేక సంస్థలు వాటివాడకం తగ్గించాలని ప్రచారం బాగానే ఉంటోంది. విక్రయాల్లో వాడిన వారు వారి వ్యాపారం కోసం వాడకం జరుగుతున్నది. ప్రజలు సదుపాయం కోసం తెలిసినా వాడుతున్నారు. సంచుల విషయంలో ప్రత్యామ్నాయ ఇతర పదార్థాలతో చేసిన ఉత్పత్తులను కేవలం కొన్ని చోట్ల స్వల్పంగా ప్రదర్శనలేక పరిచయం వరకే పరిమితం అవుతున్నది. పూర్తి స్థాయిలో పరిష్కారంకోసం కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఈ కొత్తరకం సంచులు లేక మెటీరియల్ తయారీని దేశస్థాయిలో పెంచాలి. ఉత్పత్తి కోసం పరిశ్రమలను ముందుకు వచ్చే వారికి ప్రోత్సహిస్తూ వారికి అమ్మకం కోసం రాష్ట్రప్రభుత్వాలు ద్వారా మార్కెట్‌ను పెంచాలి. దీనికి ఇతరశాఖల ద్వారా ప్రజాప్రకటన ఇస్తే తప్పనిసరిగా ప్రజలు వాటినేకొంటారు.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### కాలుష్య కోరల్లో ఢిల్లీ

దేశరాజధాని ఢిల్లీ మరోసారి వాయుకాలుష్య కోరల్లో చిక్కుకుంది. ప్రతి ఏడాది శీతాకాలం ప్రారంభంలో పొగమంచు, వాహనాల ఉద్గారాలు, పారిశ్రామిక వ్యర్థాలు, పంట అవశేషాల దహనం కలిపి నగరాన్ని ముసిరేస్తాయి. ఈసారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. పంజాబీ బాగ్ వద్ద ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్)మార్క్ దాటటం ద్వారా హాజర్డస్ స్థాయికి చేరింది. అంటే, ఈగాలి పరిస్థితుల్లో సర్వసాధారణ ప్రజలు మాత్రమేకాదు, ఆరోగ్యవంతులైనా ఊపిరిపీల్చడం కష్టమవుతుంది. వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు శ్వాససంబంధ వ్యాధులున్న వారికిది ప్రాణాంతకమని వైద్య నిపుణులు హెచ్చ రిస్తున్నారు.

- కె.సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

### ప్రైవేట్ బస్సులను నియంత్రించాలి

ప్రస్తుతం రోడ్లపై ప్రైవేట్ బస్సుల సంఖ్య పెరుగుతున్నందున వాటిపై కఠినమైన నియంత్రణ అవసరం. ప్రభుత్వం, రవాణా శాఖలు ప్రైవేట్ బస్సుల లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్‌లు, బీమా పత్రాలు వంటి అంశాలను నిరంతరం తనిఖీ చేయాలి. డ్రైవర్లు సరైన అర్హతలు, అనుభవం కలిగి ఉండాలి. బస్సుల సాంకేతిక స్థితి, టైర్లు, బ్రేకులు,లైట్లుమొదలైన వాటిని సమయానుకూలంగా పరిశీలించాలి.అలాగే బస్సుల్లో అధిక వేగం, ఓవర్‌లోడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్‌ను కఠినంగా నిషేధించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

ong-6_ong-6.qxd 1/1/2026 12:39 AM Page 1




ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

















6_6.qxd 12/31/2025 11:11 PM Page 1



## వృద్ధులకు భరోసా వృద్ధాప్య పింఛన్ - డిప్యూటీ ఎంపీడీవో



**బల్లికురవ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

వృద్ధాప్యంలో వృద్ధులకు ఆసరాగా నిలిచి, తమ అవసరాలు తీర్చుకునేందుకు ప్రభుత్వం అందజేస్తున్న వృద్ధాప్య పెన్షన్ వయోజనుల అవసరాలు తీరుస్తుందని డిప్యూటీ ఎంపీడీవో అంజనాదేవి అన్నారు. బుధవారం మండలంలోని గుంటుపల్లి గ్రామంలో ఆమె పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులను ఆప్యాయంగా, పేరుపేరునా పలకరిస్తూ పెన్షన్లను అందజేశారు. భారతదేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా వృద్ధులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆ కుటుంబాలు ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన, ఆదివారం వస్తే ముందు రోజున, ఒక సందర్భాల్లో ఆసరాగా నిలిచేందుకు ఒకటో తేదీ కంటే ముందుగానే అవ్వ తాతలకు భరోసా చేతిలో ఉంటుందన్నారు. పెన్షన్లు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.34 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందంటే సంక్షేమంలో భారతదేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మొదటి వరుసలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆమె వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## అవ్వతాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా



**బల్లికురవ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

వృద్ధాప్యంలోని అవ్వతాతలకు చంద్రబాబునాయుడు ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేస్తూ ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా మారాడని నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి అన్నారు. మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలో బుధవారం వృద్ధాప్య పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీలోని వృద్ధులను పేరు పేరునా పలకరిస్తూ పెన్షన్ సొమ్మును ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటుంది అడిగి తెలుసుకున్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా నాలుగు వేలు పెన్షన్ ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోని వృద్ధులకు అందుతుందంటే సంక్షేమం పట్ల చంద్రబాబు చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గంలో సంక్షేమ పథకాల రూపకర్తగా మారారని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు, మంత్రి గొట్టిపాటి చేస్తున్న సేవలను వృద్ధులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మీరావలి, సిబ్బంది ఉన్నారు.

## ముస్తాబు కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంఈఓ



**మార్టూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమం అమలు తీరును ఈ రోజు మండల విద్యాశాఖ అధికారి ఎంఏహెచ్ షరీఫ్ నాయక్ పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్టూరు తండాలోనిప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం విద్యార్థుల్లో ప్రాథమిక స్థాయి నుంచే వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహిస్తూ పాఠశాలల్లో ఒక గదిని కేటాయించి విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించుటకు అవసరమైన వస్తువులు ఏర్పాటు చేసి, ప్రతి ఒక్క విద్యార్థి కూడా వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించడం, తద్వారా భవిష్యత్తులో వ్యక్తిగత పరిశుభ్రత నుండి సమాజ పరిశుభ్రత వారి ప్రవర్తన దారితీయుటకు ఆశాభావంతో ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి ముస్తాబు కార్యక్రమంలోని విద్యార్థులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులను సీహెచ్ శ్రీరామ్మూర్తిని అభినందించారు.

## పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### - ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన





**మార్టూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

పేదల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమం ఇంకొల్లు మండలం ఇంకొల్లు పంచాయతీ కార్యాలయంలోబుధవారం జరిగింది.అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో రూ.4లక్షలతో దాతలు నిర్మించిన నూతన వేదికను కలెక్టర్ వినోద్ కుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరిసాంబశివరావు కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. పేదలు, నిరుపేదలను సంరక్షించడానికి పింఛన్ పథకాన్ని ప్రభుత్వం సమర్ధంగా అమలు చేస్తుందని కలెక్టర్ చెప్పారు. వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు విస్మరించరాదని సూచించారు. పింఛన్ పంపిణీ సమయంలోనైనా తల్లిదండ్రులను పరామర్శించాలని సూచించారు. నూతన సంవత్సరంలో జిల్లాలో మార్పులు వచ్చాయన్నారు. బాపట్ల జిల్లా 20 మండలాలకు చేరడం, అద్దంకి నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కొనుగోలు చేసిందన్నారు. మిగిలిపోయిన మరికొంత పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. గడిచిన నష్టాలను చూసిన రైతులు ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగు చేసుకోవాలని సూచించారు. మొక్క జొన్నకు మంచి గిట్టుబాటు ధరలు ఉన్నాయన్నారు. పత్తి రైతుల సమస్యను పరిష్కరించి గుంటూరులోని పత్తి కొనుగోలు కేంద్రంలో కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేయరాదని, ప్రభుత్వం ప్రకటించిన తదుపరి సాగు చేసుకోవాలన్నారు. ఆర్ఎస్‌కేలు, రైతు సహకార సంఘాల వద్ద యూరియా అందుబాటులో ఉందన్నారు. ఏ మండలంలో రైతులకు భూములు ఉంటే ఆ మండలాల్లోనే యూరియా కొనుగోలు చేయాలని సూచించారు.మార్టూరు మండలంలో ఎంఎస్ఎం ఈ పార్కు ఏర్పాటుకు చర్యలు తసీఉకుంటున్నామన్నారు. ఇంకొల్లు మండలంలో ఆటో నగర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రతి నెలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్ధంగా అమలు చేస్తున్నారని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. కూటమి పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. జనవరి ఒకటో తేదీన ప్రజలంతా వేడుకల్లో ఉంటారనే ఉద్దేశంతో ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఒక ఆటోనగర్, ఫెసిలిటేట్ సెంటర్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఏటా ఎత్తిపోతల పథకం కింద తాగునీటి అవసరాల కొరకు పంచాయతీ నుంచి రూ.8లక్షల నిధులను ఖర్చు చేస్తున్నారని వివరించారు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, పర్చూరు, ఇంకొల్లు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు. బ్లాక్ బర్లీ పొగాకు మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసిందని, ఇలాంటి పరిస్థితి మరోసారి రాకుండా చూడాలన్నారు. ఈ విషయాన్ని గుర్తించి రైతులు వాణిజ్య పంటలు వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ ఛైర్మన్ విజయ కుమార్,చీరాల ఆర్డీవోచంద్రశేఖర్, ఉపకలెక్టర్ లవన్న,మండల ప్రత్యేకాధికారి శాఖ సహాయ సంచాలకులు రమేష్‌బాబు, ఏఎంసీ ఛైర్మన్ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## యడవల్లిలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి

**రాచర్ల, డిసెంబరు 31 ,ప్రభాతవార్త**

మండలంలోని యడవల్లి గ్రామంలో బుధవారం మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో లబ్ధిదారులందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రజా సంక్షేమానికి, అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రామాపురం సొసైటీ బ్యాంక్ ఛైర్మన్ భవనం పుల్లారెడ్డి అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఓవికె కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం

### - జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వర్లు



**పెద్దదోర్నాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

పారిశుధ్య పరిశుభ్రత కాలుష్య నివారణతో ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన పెద్దదోర్నాల మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఎంపీడీవో టి.లోఈశ్మ ప్రసూనాదేవి, డిప్యూటీ ఎంపీడీవో నలగాటి శివ కోటేశ్వరరావు, తదితరులు పట్టణంలోని పలు ట్యాంకులు, మురుగు కాలువలు, ఇతర ప్రాంతాలను పరిశీలించారు. పారిశుధ్యం, ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్‌పై పంచాయతీ అధికారులకు సూచనలు చేశారు. గ్రామాలు, పట్టణాల్లో శుభ్రత పాటించడమే ప్రజల ఆరోగ్య రక్షణకు మౌలిక ఆధారమని ఆయన తెలిపారు. చెత్తను ఎక్కడకక్కడ వేయకుండా వేర్వేరుగా సేకరించి శాస్త్రీయంగా నిర్వహించాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లు ప్రతి రోజు కేటాయించిన ఇళ్లకు వెళ్లి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సేకరించాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు తగ్గించాలని కోరారు. ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఉదయం వేళ విలేజ్ విజిట్లో భాగంగా గార్బేజ్ కలెక్షన్ ప్రాంతాలను పరిశీలించారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా గ్రామంలో ఉన్న గార్బేజ్ హిప్స్, క్యాటిల్ డంగ్ గుర్తించి వెంటనే క్లియర్ చేసి సంబంధిత వివరాలను గూగుల్ స్ప్రెడ్ షీట్‌లో నమోదు చేయాలని తెలిపారు. అలాగే ప్రతి ఇంటి పన్ను ఆన్‌లైన్ విధానం ద్వారా, ముఖ్యంగా క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించాలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా పారదర్శకత పెరుగుతుందని, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. పారదర్శక వసూళ్లతో గ్రామ పంచాయతీ ఆదాయ వనరులు పెరుగుతాయి. అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ఇంటి పన్ను వసూళ్ల ప్రచారంలో భాగంగా ప్రధాన వీధుల్లో స్టిక్కర్లు అంటించడం ద్వారా పన్నుల చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించి, గడువులోగా వసూళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. డిసెంబర్ నెలను జిల్లా కలెక్టర్ సేఫ్ వాటర్ నెలగా ప్రకటించిన నేపథ్యంలో ప్రతి 15 రోజులకు ఒక సారి అన్ని ఓవర్ హెడ్ నీళ్ల ట్యాంకులను పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు. ట్యాంకులను శుభ్రపరిచిన తర్వాత పూర్తిగా నీటితో నింపి తప్పనిసరిగా క్లోరిషన్ చేయాలని తెలిపారు. నీటినమూనాలను పరీక్షించి కలుషితం లేకుండా చూడాలని సూచించారు. బోర్ల నీటి నమూనాలు ఇంజనీరింగ్ అసిస్టెంట్ సహాయంతో ఫీల్డ్ టెస్ట్ కిట్ ద్వారా ప్రజల సమక్షంలో పరీక్షించి రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం వెచ్చ వెంకట సుబ్బయ్య నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ప్రసూనదేవి, డిప్యూటీ ఎంపీడీవో నలగాటి శివ కోటేశ్వరావు లబ్దిదారులకు పంపిణీ చేశారు.

## మార్కాపురం జిల్లాగా ఆవిర్భవించడం పెద్దదోర్నాల మండల అభివృద్ధికి శుభసూచక



**పెద్దదోర్నాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా మార్కాపురం జిల్లాగా ఆవిర్భవించడం వెనుకబడిన ప్రాంతంగా ఉన్న పెద్దదోర్నాల మండల అభివృద్ధికి శుభ సూచికంగా మారిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు దూరంగా జిల్లా కేంద్రంగా ఉన్న ఒంగోలుపై ఆధార పడాల్సిన పరిస్థితి ఉండగా మార్కాపురం జిల్లా కావడం, జిల్లా కేంద్రం అతి సమీపంలోకి రావడం వల్ల పాలన సౌలభ్యం మరింత మెరుగవుతుందని స్థానికులు భావిస్తున్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుతో రహదారులు, తాగునీరు, వైద్య సేవలు, విద్యా సదుపాయాలు, వ్యవసాయ మౌలిక వసతుల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశాలు పెరిగాయి. ముఖ్యంగా గిరిజన, వెనుకబడిన వర్గాలు అధికంగా నివసించే పెద్దదోర్నాల మండలంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిపథకాలు వేగంగా అమలయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం అవుతుంది. జిల్లా స్థాయి కార్యాలయాలు సమీపంలో ఏర్పాటు కావడం వల్ల ప్రజలకు ధృవపత్రాలు, పింఛన్లు, భూమి సమస్యలు, రెవెన్యూ సేవలు,తక్కువ సమయంలో పరిష్కారం అవుతాయని అధికారులు చెబుతున్నారు. అలాగే ఉపాధి అవకాశాలు పెరిగి యువతకు ఉద్యోగాల లభ్యత కూడా మెరగవుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ఈ నేపథ్యంలో మార్కాపురం జిల్లా ఆవిర్భవనం పెద్దదోర్నాల మండలానికి సమగ్ర అభివృద్ధి దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని ప్రజా ప్రతినిధులు, సామాజిక వేత్తలు, ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోట్ల గోవిందు



**పుల్లలచెరువు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

పుల్లలచెరువు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ మండల అధ్యక్షులు పోట్ల గోవిందు రానున్న నూతన సంవత్సరం సందర్భంగా ముందుగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు. అదే సమయంలో డిసెంబర్ 31 రాత్రి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ఏ ఒక్కరు మద్యం సేవించి వాహనాలు నడపడం రహదారులపై అల్లర్లు సృష్టిస్తూ అనవసరమైన గొడవలు శబ్ద కాలుష్యం కలిగించే కార్యకలాపాలు న్విహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహారించాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యమని పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని ఆయన కోరారు. మండలంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులకు మరో సారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దోమకాల వెంకటేశ్వర్లు



**పుల్లలచెరువు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

నూతన సంవత్సరంను పురష్కరించుకుని పుల్లలచెరువు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు రానున్న నూతన సంవత్సరం సందర్భంగా ముందుగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు. అదే సమయంలో డిసెంబర్ 31 రాత్రి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ఏ ఒక్కరు మద్యం సేవించి వాహనాలు నడపడం రహదారులపై అల్లర్లు సృష్టిస్తూ అనవసరమైన గొడవలు శబ్ద కాలుష్యం కలిగించే కార్యకలాపాలు న్విహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహారించాలని ఆయన కోరారు. ప్రజల భద్రతే మన బాధ్యత అంటూ ఎటువంటి ఆటంకాలు జరగకుండా, పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని ఆయన కోరారు. మండలంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులకు మరో సారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## విష్ణు సహస్ర నామ అఖండ పారాయణం, లక్ష్మీ నారాయణ హోమం నిర్వహణ



**మార్కాపురం, డిసెంబరు 31,ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్‌లోగల శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్ర నామ అఖండ పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కొనసాగిన కోటి విష్ణు సహస్ర నామ పారాయణం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా బుధవారం ఉదయం షోడశోపచార పూజలు నిర్వహించి, అనంతరం లక్ష్మీ నారాయణ హోమాన్ని నిర్వహించారు. హోమ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాదం సమర్పించగా, సుమారు 500 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే విష్ణు సహస్ర నామాన్ని అత్యధికంగా పారాయణం చేసిన భక్తులకు వెండి డాలర్లు బహూకరించారు. ఈ సందర్భంగా మందిరం వ్యవస్థాపక కార్యదర్శి గోపాలుని హరిహర రావు మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన శివ ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకుని బాబా మందిరంలో వెలిసిన శివాలయంలో శివ-పార్వతుల ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కోశాధికారి పిఎల్ఎన్‌వి నాగరాజు, కమిటీ సభ్యులు గోపిశెట్టి కొండయ్య, సాయిబాబా, విజయ్, బొంతల సుధాకర్, సూరే నాగేశ్వర రావు పాల్గొన్నారు. మహిళా కమిటీ సభ్యులు బొంతల భారతి, వరలక్ష్మి, అలవాల సుబ్బరత్నం, గౌరీ తదితరులు విశేషంగా పాల్గొన్నారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని మందిరం మేనేజర్ అంగం సతీష్ నాయుడు పర్యవేక్షించారు.

## మారుమూల ప్రాంత గ్రామాల్లో సైతం వెళ్లి

### పింఛన్ పంపిణీ చేస్తున్న నియోజకవర్గ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు



**త్రిపురాంతకం, డిసెంబరు 31, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మారుమూల ప్రాంతాల్లోని గ్రామాలకు పింఛన్ లబ్ధిదారులకు తెల్లవారేసరికి అధికార యంత్రాంగంతో వెళ్లి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పింఛన్ల పంపిణీ కార్యక్రమం స్వయంగా చేపట్టారు. త్రిపురాంతకం మండలంలోని గుట్టలో ఉమ్మడివరం గ్రామపంచాయతీ శివారు గ్రామమైన గుట్లపల్లి గ్రామంలో ఉదయాన్నే ఎరిక్షన్ బాబు మండల పరిధిలో ఉన్న అధికార యంత్రంగాన్ని మండల పార్టీ నాయకులను సచివాలయ సిబ్బందితో ఎరిక్షన్ బాబు ఇంటింటికి స్వయంగా వెళ్లి పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్క ఇంటికి సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆ గ్రామంలోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. దీంతో గ్రామ ప్రజలంతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయని అందరూ హర్షం వ్యక్తం చేశారు. మారుమూల గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం తాను మండలంలోని అన్ని గ్రామాలను ప్రత్యేకంగా సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించి ఆయా గ్రామాలకు అవసరమైన మోలిక సదుపాయాలను కల్పించేందుకు అధికారులను ఆదేశించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేయించి సత్వరమే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. పేద ప్రజల సంక్షేమ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రతి విషయాన్ని ప్రజలను అడిగి తెలుసుకోవడమే కాక, పనులు చేపట్టడంలో కూడా విమర్శకు తావు లేకుండా పనులు చేపడుతున్నామని ఎరిక్షన్ బాబు గుట్లపల్లి ప్రజలకు తెలిపారు. ఈయన వెంట మండల అభివృద్ధి అధికారి జి రాజ్ కుమార్, తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మేకల వలరాజు యాదవ్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు డిసి దేవినేని చలమయ్య, మండల సొసైటీ ప్రెసిడెంట్ గుత్త వెంకట నారాయణ, మండల పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల నాసర్ రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు మల్లెల అల్లూరి రెడ్డి, మండలంలోని సర్పంచులు, మాజీ సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, గ్రామ నాయకులు, ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

## నూతన జిల్లాగా మార్కాపురం అవతరణ

### - ప్రభుత్వ కార్యాలయాల్లో బోర్డుల మార్పిడి



**మార్కాపురం,డిసెంబరు 31,ప్రభాతవార్త**

నూతన జిల్లాగా మార్కాపురం అవతరించడంతో ప్రభుత్వ కార్యాలయాలపై ఇప్పటివరకు ఉన్న ప్రకాశం జిల్లా - మార్కాపురం అనే పేరును తొలగించి, దాని స్థానంలో మార్కాపురం జిల్లా అని బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ బోర్డుల మార్పిడి కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ రాజబాబు, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్లు, ఇన్‌చార్జ్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, డీఎస్పీ యు. నాగరాజు, తహసీల్దార్ కె చిరంజీవి తదితర అధికారులు పాల్గొని పర్యవేక్షించారు. నూతన జిల్లాగా మార్కాపురం గుర్తింపు పొందిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా పేర్ల మార్పు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు.

## జనవరి 2 నుండి మండలంలో రీ సర్వే



**రాచర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త**

మండలంలో జనవరి 2వ తేదీ నుండి రీ సర్వే కార్యక్రమం చేపడుతున్నట్లు రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ వై స్వాతి తెలిపారు. మండలంలోని జేపీ చెరువు, చిన్నగానిపల్లి గ్రామాల్లో బుధవారం రీ సర్వేకు సంబంధించి రైతులకు గ్రామ సభ నిర్వహించారు. చిన్నగానిపల్లి, జేపీ చెరువు గ్రామాల రెవిన్యూ భూములపై రీ సర్వే నిర్వహిస్తున్నామని రైతులు తమ భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ఈ సర్వే ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు భూ రైతులకు నోటీసులు ఇస్తారని వాటిని పొందిన రైతులు భూపత్రాలు తీసుకొని తమ పొలాల వద్దకు వచ్చి సర్వే చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వోలు రత్నస్వామి, శివపార్వతి, ఆయా పంచాయతీల సర్వేయర్లు పాల్గొన్నారు.

## గంగంపల్లి, గౌతవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**రాచర్ల, డిసెంబరు 31, ప్రభాతవార్త**

మండలంలోని గంగంపల్లి,గౌతవరం గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ జాతీయ నూనె గింజల అభివృద్ధి పథకం ద్వారా నువ్వు సాగు చేసే రైతులకు 50శాతం సబ్సిడీపై పురుగు మందులు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న తదితర పంటలు సాగు చేసుకోవాలని అన్నారు. శనగ పంట ఆశించే పురుగులనివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం రైతులకుసబ్సిడీపై పురుగుమందులు అంద జేశారు. కార్యక్రమంలో విఎఎలు లలిత, హర్షవర్ధిని పాల్గొన్నారు.

## దొనకొండ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి

**దొనకొండ,డిసెంబరు 31 ,ప్రభాతవార్త**

దొనకొండ ప్రజలకు,అధికారులకు,తెలుగుదేశం పార్టీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఓ ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రంగారెడ్డిపల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై రోడ్డుప్రమాదం

### - ప్రమాదంలో సజీవదహనమైన వాహన డ్రైవర్ - మరొక వ్యక్తికి గాయాలు

### - గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసుల వెల్లడి









**రాచర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త**

మండలంలోని రంగారెడ్డి పల్లి గ్రామ సమీపంలోని నంద్యాల-ఒంగోలు జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున ఘోరరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ఎర్రి స్వామి(50) సజీవ దహనం కాగా డ్రైవర్ ప్రక్క ఉన్న వాహన యజమాని కన్నంపల్లి జయరామిరెడ్డికి గాయాల య్యాయి. ముందున్న వాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రమాద తీరును బట్టి తెలుస్తుంది. వివరాల్లోకి వెళితే ఏపీ02 టిహెచ్ 4111 నంబర్ గల వాహనం జీడిపప్పులోడుతో తుని నుండి అనంతపురం వెళ్తుంది. బుధవారం తెల్లవారుజామున 5:45గంటల ప్రాంతంలో రాచర్ల మండలం రంగారెడ్డిపల్లి సమీపంలోకి రాగానే డ్రైవర్ నిద్ర మత్తు కారణం లేదా ప్రమాదవశాత్తు ముందున్న, లేదా వెళ్తున్న వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి.ఈ సంఘటనలో డ్రైవర్ వాహన క్యాబిన్లో స్టీరింగ్, సీట్ మధ్యలో ఇరుక్కుపోయి బయటపడే వీలు లేకపోవడంతో సజీవ దహనమయ్యాడు. డ్రైవర్ ప్రక్కన ఉన్న వాహన యజమాని స్వల్ప గాయాలతో బయటపడగా 108 వాహనం ద్వారా అతనిని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్సలుఅందిస్తున్నారు. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సీఐ పి చంద్రశేఖరరావు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని దగ్ధమవుతున్న వాహనం మంటలను ఆర్పివేశారు. రాచర్ల ఎస్సై పి.కోటేశ్వర రావు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండాఏర్పాటుచేసి, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని యడవల్లి వీఆర్వో ఎస్ రంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు కాలిపోయిన డ్రైవర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



**జరుగుమల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**


కొండపి నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు,వైఎస్సార్ అభిమానులకు, జగనన్న అభిమానులకు మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపుసురేష్ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలను బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతుల తో ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు.

ong-5_ong-5.qxd 1/1/2026 12:40 AM Page 1



## ప్రభుత్వ కార్యాలయపై మార్కాపురం జిల్లాగా మార్పు..

మార్కాపురం, ప్రభాతవార్త



కలెక్టర్ ఆధ్వర్యంలో మార్పులు మార్కాపురం ప్రభాతవా ర్తఅన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్ష తీరింది. రాష్ట్ర ప్రభుత్వం మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో మార్కాపురం జిల్లా ఆవిష్కృతమైంది. జిల్లా ప్రతిబింబించేలా ప్రభుత్వ కార్యాలయాలపై మార్కాపురం జిల్లా గా పేరు మారింది. ఆ విషయం ప్రస్ఫుటించేలా రాష్ట్ర సాంఘిక సక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి.రాజాబాబు, ఇంచార్జి ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఇతర ప్రజా ప్రతినిధుల సమక్షంలో కార్యాలయాలపై ఉన్న ప్రకాశం జిల్లా పేరును మార్కాపురం జిల్లాగా అధికారులు బుధవారం మార్పించారు. మార్కాపురం తహ సిల్దార్ కార్యాలయం, పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లపై ఉన్న ప్రకాశం జిల్లాను.. మార్కాపురం జిల్లాఖిగా మార్చారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై మార్కాపురం జిల్లాగా మార్పులు చేయాలని వివిధ శాఖ అధికారులకు కలెక్టర్ పి రాజబాబు ఆదేశాలు జారీ చేశారు.

### ప్రతి ఇంట పెన్షన్ల అందుకున్న అమ్మమ్మలు, తాతయ్య కళ్ళలో ఆనందాన్ని చూసిన మంత్రి గొట్టిపాటి పించన్లు పంపిణీలు

## దేశంలోనే ఏపీ నెంబర్ వన్

జె. పంగులూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త



నిరుపేద ప్రజలను ఆదుకునేందుకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అనేకమందికి చేయూతనందిస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని నూజిల్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను బుధవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ ప్రతి ఇంట పెన్షన్ అందుకుంటున్న తాతయ్య అమ్మ కళ్ళల్లో మమకారంతో కూడిన ఆనందాన్ని వారి అభినందనలు చూసి ఆస్వాదించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సమాజంలో అంతరాలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి అన్నారు. లబ్ధిదారులకు పించన్లు పంపిణీ చేసి వారి కష్ట సుఖాలు అడిగి తెలుసు కున్నారు. పేదలకు పెన్షన్ వెయ్యి పెంచడానికి వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల సమయం పట్టిందని, కూటమి ప్రభుత్వం సీ.ఎం. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పెన్షన్ ను ఒకేసారి వెయ్యి రూపాయిలు పెంచారన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి అత్యధికంగా నెలకు రూ.15,000 అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సుమారు 65 లక్షల మందికి సామాజిక పెన్షన్లు ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. డిఎస్సీ ద్వారా 16,300 టీచర్ పోస్టులతో పాటు, 6 వేల పోలీస్ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం భర్తీ చేసి 20 లక్షల ఉద్యోగాల కల్పనలోనూ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని గుర్తు చేశారు. గడిచిన సంవత్సరంన్నర కాలంగా రాష్ట్రంలో గ్రామ స్థాయిలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నా, కూటమి ఏం చేసిందని జగన్మోహన్ రెడ్డి సిగ్గు లేకుండా ప్రశ్నిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. స్వరూప రాణి, తాసిల్దార్ పి.సింగారావు, ఎంఈఓ జి. ఆంజనేయులు, న్యూజిల్లపల్లి గ్రామ నాయకులు కృష్ణ చైతన్య, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు రావు రమేష్ బాబు, నాయకులు చింతల సహదేవుడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కెవి సుబ్బారావు, కుక్కపల్లి పద్మ ఏడుకొండలు, గొట్టిపాటి కాజా, కొండ మంజులూరు సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకట్రావు, కోటపాడు సొసైటీ అధ్యక్షులు రావుల సింగరకొండ, బాచిన చౌదరిబాబు ఓబుల్ రెడ్డి పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆనార్తులను ఆదరించేదే తెలుగుదేశం పార్టీ

జె.పంగులూరు డిసెంబర్ 31 ప్రభాతవార్త



నిరుపేద ప్రజలకు ప్రజలను ఆదుకునేందుకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా అనేకమంది నిరుపేదలుకు ఊతమిచ్చేలా దోహదపడుతుందని తెలుగుదేశం మండల నాయకులు కుక్కపిల్ల ఏడుకొండలు అన్నారు. మండలంలోని ముప్పవరం గ్రామ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు ముప్పవరం నాయకుడు కుక్కపల్లి ఏడుకొండలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుక్కలు ఏడుకొండలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ ని నాలుగు వేల రూపాయలు పెంచి అన్నా అతను ఆదరించారని అన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ జానీ బేగం,అద్దంకి నియోజకవర్గం సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు ,మండల శీ.ది సెల్ అధ్యక్షులు అద్దేపల్లి యోహాను, గ్రామ పార్టీ అధ్యక్షులు వేల్పుల మరియాదాసు, బూత్ కన్వీనర్ లు గరిమిడి రాఘవ, తల్లపునేని రజినేష్ , తిరుమలశెట్టి వీరాంజనేయలు, వేల్పుల యోహాను,గ్రామ టీడీపి జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### చీమకుర్తిలో రూ 8.25 కోట్ల రూపాయలతో అభివృద్ధికి కౌన్సిల్ ఆమోదం

చీమకుర్తి ప్రభాతవార్త




డిసెంబర్ 31, చీమకుర్తి పట్టణ పరిధిలో సుమారు 8.25 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడానికి కౌన్సిల్ సభ్యులు పలు తీర్మానాలను ఆమోదించారు. చీమకుర్తి మున్సిపల్ కార్యాలయం సమావేశపు హాలులో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశానికి చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. కమిషనర్ వై రామకృష్ణయ్య పలు అంశాలను సమావేశంలో చదివి వినిపించగా సభ్యులు పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం మొత్తం 13 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో ఉంచిన 13 తీర్మానాలను, సంతనూతలపాడు ఎమ్మెల్యే బియన్ విజయకుమార్ ప్రతిపాదించిన 5



తీర్మానాలను ఆమోదించారు. డిస్టిక్ మినరల్ ఫండ్ నుంచి సుమారు 2.5 కోట్ల రూపాయలతో చీమకుర్తిలోని పలు వార్డులలో రోడ్లు డ్రైన్లు నిర్మించాలని ఆమోదం తెలిపారు. అంబేద్కర్ నగర్ నందు ఒక కోటి రూపాయలతో నిర్మించ తలపెట్టిన స్కిల్ డెవలప్మెంట్, ఐకానిక్ తరహా భవన నిర్మాణానికి చేసిన ప్రతిపాదనను ఆమోదం తెలిపారు. దర్శి రోడ్డు లోని మంచినీటి భావి వద్ద ఒకటి పాయింట్ రెండు సున్నా కోట్ల రూపాయలతో అర్బన్ ఫారెస్ట్ నిర్మాణానికి పచ్చ జెండా ఊపారు. 17వ వార్డు పరిధిలోని గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద 2.5 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మించాలని తీర్మానం చేశారు. క్రిస్టియన్ పాలెం నందు 75 లక్షల రూపాయలతో కమ్యూనిటీ భవనం, బరియల్ గ్రౌండ్ నందు 30 లక్షల రూపాయలతో స్ట్రోమ్ వాటర్ డ్రైన్‌ను నిర్మించడానికి ప్రతిపాదన చేశారు. వైస్ చైర్మన్ లు బాపతు వెంకటరెడ్డి, నలమోలు మాణిక్యం, కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు హాజరయ్యారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నేతలు

ఒంగోలు, ప్రభాతవార్త

జిల్లా ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలను మంత్రులు డోలా స్వామి, గొట్టిపాటి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, శిద్దా రాఘవరావులు వేర్వేరు ప్రకటనలో తెలిపారు. జాతి, మత, కుల,వర్గ విభేధాలకు అతీతంగా ప్రపంచ ప్రజలందరూ నూతన సంవత్సర పండుగను జనవరి 1వ తేదీన ఎంతో ఘనంగా జరుపుకొంటారు. 2026 నూతన సంవత్సరంలో ప్రజలందరూ చైతన్యవంతులై మంచి నిర్ణయాలతో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.



# మార్కాపురం జిల్లా ఏర్పాటు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం







**- ఆర్ అండ్ ఆర్ కాలనీలో నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రారంభం**
**- వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి తాగు-సాగునీరు అందిస్తాం :**
**- మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి**

మార్కాపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త :

ఇచ్చిన హామీలకు కట్టుబడి అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు కావడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటు నేపథ్యంలో బుధవారం పట్టణ శివారులోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి ఇన్చార్జి కలెక్టర్ పి రాజబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రజా ప్రతినిధులకు స్థానిక ప్రజలు, అధికారులు బాణసంచా కాల్చుతూ, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇన్చార్జి కలెక్టర్ రాజబాబు బాధ్యతలు స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, హామీ ఇచ్చినట్టుగానే మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

**నూతన జిల్లాతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ : ఇన్చార్జి కలెక్టర్ రాజబాబు**

నూతన జిల్లా ఏర్పాటుతో అన్ని శాఖల ఉన్నతాధికారులు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటారని ఇన్చార్జి కలెక్టర్ రాజబాబు తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అడుగులు పడుతున్నాయని, రానున్న రోజుల్లో మార్కాపురం అభివృద్ధి చెందిన జిల్లాగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ నూతన జిల్లాతో శాంతిభద్రతల పరిరక్షణపై మరింత దృష్టి సారించవచ్చని అన్నారు. మొట్టమొదటి ఎస్పీగా సేవలందించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

**మార్కాపూర్ కాదు.. అభివృద్ధి ప్రతీకగా మార్కాపురంగా : ఎమ్మెల్యే కందుల**

జిల్లా సాధన కోసం ప్రజలు చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తూ ఇకపై మార్కాపూర్‌గా కాకుండా అభివృద్ధిని ప్రతిబింబించేలా మార్కాప్రు రంగా పిలవాలని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లాను ‘చంద్రన్న మార్కాపురం జిల్లాగా పేరు మార్చేందుకు మరోసారి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ బి చిన్న ఓబులేసు, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఆర్డీవోలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. అనంతరం ఇన్చార్జి కలెక్టర్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

# చంద్రబాబు దేవుడికి గుడికట్టిస్తా...

**- మార్కాపురం జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కందుల బాగోద్వేగం**

మార్కాపురం, ప్రభాతవార్త

ఇచ్చిన మాటకు కట్టుబడి, మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసి దశాబ్దాల పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వల్ల నా జన్మ ధన్యమైందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బాగోద్వానికి లోనయ్యారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి గుడికట్టి జీవితాంతం ఆరాధిస్తా నంటూ స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లా కోసం కోసం చేసిన ఉద్యమాలు, పశ్చిమ ప్రాంత ప్రజలు ఎదుర్కొం టున్న పరిస్థితులను నెమరు వేసుకుంటూ జిల్లా ఆకాంక్షను నెరవేర్చడం పట్ల ఎమ్మెల్యే కందుల ఆవేదన వ్యక్తం చేశారు.



మార్కాపురం శివారులోని తర్లపాడు రోడ్డులో జిల్లా ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడారు. దశాబ్దాల పశ్చిమ ప్రాంత ఆకాంక్షలకు అనుగుణంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు కోసం 66 రోజులపాటు ఉద్యమాలు చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలతోపాటు ప్రభువు ప్రభుత్వ ఉద్యోగుల సంఘీభావంతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడిందన్నారు. రిలే నిరాహార దీక్షలు, రాస్తారోక వంటి ఎన్నో ఆందోళన కార్యక్రమాలను చేపట్టిన అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేద న్నారు. ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు చేపట్టిన సైకిల్ యాత్రను సైతం అడ్డుకోవడం జరిగిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ ప్రాంత ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చా రన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన చంద్రబాబు దేవుడికి గుడి కట్టించి కొలుస్తానంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. వలసలతో జీవనాధారం సాగించే పశ్చిమ ప్రాంత ప్రజలకు జిల్లా ఆవిర్భావం ద్వారా ఏర్పాటు కానున్న పరిశ్రమలతో మరింత జీవన ప్రమాణం మెరుగవుతుందన్నారు. అసంపూర్తిగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టును మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జాతికి అంకితం చేశామంటూ పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జిల్లా ఏర్పాటు చేసి ఆకాంక్షలనెరవేర్చినం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెలుగొండ ప్రాజెక్టును కూడా పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భిక్షం నుంచి విముక్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వెలుగొండ ప్రాజెక్టును తురిమితి కీర్తన పూర్తి చేయాలన్న సంకల్పంతో ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామా నాయుడు ఎప్పటికి నాలుగు పర్యాయాలు ప్రాజెక్టును సంద ర్శించడం జరిగిందన్నారు. ఇచ్చిన వాగ్దానం, చెప్పిన మాటను చిత్తశుద్ధితో చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. 2026 లో వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఏర్పాటు ద్వారా పశ్చిమప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగు రానుందన్నారు. జిల్లా అధికారులు పశ్చిమ ప్రాంత ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ వారి ఆదరాభిమానాలను చురగొనాలన్నారు. అన్నిరంగాల వెనుకబడిన పశ్చిమ ప్రాంతఅభివృద్ధికి ప్రతి అధికారి సహకరించాలన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే మార్కాపురం జిల్లాఅభివృద్ధికి నోచుకుంటుందన్నారు. పెట్టు కున్న ఆశలుఆకాంక్షలు నెరవేర్చడం వల్ల కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధిని చాటుతూ జిల్లా అభివృద్ధికి అధికారులందరూ సహకరించాలని కందుల కోరారు.

### అసాంఘిక, అనుచిత, అనుమతులు లేని కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ

ఒంగోలు, ప్రభాతవార్త



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అసాంఘిక, అనుచిత, అనుమతులు లేని కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బుధవారం జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సర సంబరాల నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు అధికారులు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొనుటకు కేక్ కటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, డీజే సంగీతం, రోడ్డు కూడళ్ళలో గుమిగూడటం, బహిరంగంగా పార్టీలు, నృత్యాలు తదితర నూతన సంవత్సర వేడుకలను బహిరంగ ప్రదేశంలో నిర్వహించరాదన్నారు. పెద్ద పెద్ద ధ్వనులతో లౌడ్ స్పీకర్లు/ డీజేలు పెట్టి ప్రజా శాంతికి, ప్రజా క్రమానికి భంగం కలిగించరాదని సూచించారు.

# అభివృద్ధిలో అద్దంకికి మహర్దశ

*- 250కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి*
*- అద్దంకిని ప్రకాశంలో విలీనం - అద్దంకి కేంద్రంగా రెవిన్యూ డివిజన్*
*- ప్రారంభమైన రెవిన్యూ డివిజన్ పాలన*
*- అద్దంకిని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి కృషి*
*- ఆదిశగా ఇప్పటికే అద్దంకికి ప్రత్యేక గుర్తింపు*

అద్దంకి, డిసెంబరు 31, ప్రభాతవార్త :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అద్దంకి నియోజకవర్గం రాష్ట్రంలోనే ఒ ప్రత్యేక గుర్తింపును సంతరించు కుంది. అందుకు అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గానికి గుర్తింపు తేవడం ఒక ఎత్తేయితే పరిపాలన పరంగా అద్దంకికి రెవిన్యూ డివిజన్ సాధించి, రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా చేశారు. తను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత నిత్యమూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుంటూ రాష్ట్రస్థాయిలో మంత్రి బాధ్యతలను నిర్వర్తించడంలో కూడ ఆయన గుర్తింపు పొం దారు. నియోజకవర్గ అభివృద్ధి, పరిపాలన పరమైన సౌలభ్యాలు, ప్రజా సంక్షేమాన్ని కూడ దృష్టిలో పెట్టుకొని తన పరిపాలనలో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే అద్దంకిలో 18కోట్లతో మినీ బైపాస్ నిర్మాణం ప్రారంభం, రిలయన్స్ వారి ద్వారా ఎయిడ్స్ సెంటర్ నిర్మాణం, కిడ్నీ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, ఊరచెరువు అభివృద్ధికి నిధులు మంజూరు లాంటి చారిత్రకమైన పనులను అద్దంకి నియోజకవర్గ కేంద్రంలో చేపట్టారు. ఎన్నికలలో అద్దంకిని బాపట్ల జిల్లా నుండి ప్రకాశంలోకి మార్చేందుకు, కృషిచేస్తానన్న గొట ్టిపాటి 2026 జనవరి 1నాటికే పూర్తిచేసి, ఆవాగ్దానాన్ని నిలుపుకు న్నారు. ఈ రెండేళ్ళ పాలనలో అద్దంకి నియోజకవర్గానికి మంత్రి సుమారు 250కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధిని పరు గులు వేగంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు. మౌళిక సదుపాయాలైన రోడ్లు, త్రాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, తదితర విషయాలలో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూకుంటూ వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రధానంగా నియోజకవర్గంలోని 20 00 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 19కోట్ల రూపాయల నిధుల ను ప్రజల ఆరోగ్యం కొరకు అందజేశారు. ప్రధానంగా నియోజక వర్గంలోని విద్యార్థినీ, విద్యార్థులు, విద్యకు దూరం కాకూడదనే ఆలోచనతో 2.50కోట్లతో ఇప్పటికే 4500మంది విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్ళను అందజేశారు. ఇక రహదారుల విషయంలో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి శాఖల ద్వారా 105కోట్లతో రోడ్లను అభివృద్ధి చేశారు. 133మందికి వికలాంగులకు మూడు చక్రాల స్కూటీలను 2కోట్ల రూపాయలతో మంత్రి ఉచితంగా అందజేశారు. అద్దంకి పట్టణంలో విద్యుత్ లైన్ల ఆధునీకరణ కొరకు, క్రొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు సుమారు 25కోట్లతో ఏర్పాటు చేశారు. అద్దంకికి ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేసి శాశ్వత భవననిర్మాణాన్ని కూడ ఏర్పాటు చేశారు. పట్టణంలో సిసి రోడ్లు, డ్రైన్‌లకు 6కోట్ల రూపాయలను వెచ్చించారు. 1.10కోట్లతో అద్దంకిలో టౌన్ హాల్ నిర్మాణం, 65లక్షలతో ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు, పునరావాస కేం ద్రం, 10కోట్లతో నియోజకవర్గంలో 30కమ్యూనిటీ హాలులు, మం జూరు చేయించారు.విద్యశాఖపరంగా గిరిజన, ఎస్.సి.బిసి, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలుకు పి4 విధానంలో 50లక్షలతో 1009, ఫ్యాన్లు, 1160లైట్లను సమకూర్చి విద్యను ప్రోత్సహించేందుకు మౌళిక వసతులను కల్పించారు. పేదలైన చిరు వ్యాపారులను ఆదుకునేందుకు ఇప్పటికే 180మందికి నియోజకవర్గంలో ఉచితంగా తోపుడుబండ్లను అందించారు. వ్యవసాయశాఖ పరంగా యాంత్రీకరణలో భాగంగా సబ్సిడీపై కోటి రూపాయల విలువ కలిగిన డ్రోన్‌లను మంజూరు చేసి రైతులకు అందజేశారు. అదేవిధంగా అద్దంకి నియోజకవర్గంలో తాను నిర్వహిస్తున్న విద్యుత్‌శాఖపరంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లాలోనే మొట్టమొదటి అతి పెద్ద సబ్‌స్టేషన్‌ను అద్దంకిలో నిర్మించేందుకు 6.73కోట్లతో 33/11 పనులు ప్రారంభమైయ్యాయి. అద్దంకి పరిధిలోని ద్వారాక నగర్‌లో 4.50కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం, 18.65కోట్లతో అద్దంకి టౌన్‌లో రెండు, మల్లాయిపాలెం 1, కొప్పరం 1, 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ల నిర్మాణం కొరకు శంఖుస్థాపన నిర్వహించారు. ఈ మూడు సర్వేనంబర్లు విషయంలో భూములు వున్నా, ప్రవేటు వ్యక్తులు తమ ఇబ్బందులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్ళగా సంబంధిత అధికారులను పరిశీలించి, చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈనేపద్యంలో ఇప్పటికే రెవిన్యూ అధికారులు ఆయా సర్వేనంబర్లు భూములను పరిశీలించడం జరిగింది. ఈ విధంగా అద్దంకి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజాఅవసరాలు, తదితర విషయాలపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక దృష్టిసారించి, అద్దంకి నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు, ఇప్పటికే తెచ్చారు అనడంలో సందేహం లేదు.









## ఒక రోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు



**దర్శి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
దర్శి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కురిచేడు రోడ్డులోని డీవీఎస్ నగర్‌లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒక రోజు ముందుగా పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకి పెద్దకొడుకు లాగా పెన్షన్‌ను పెంచి ప్రతి నెల 1వ తేదీ, ముందు రోజే అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వందే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, నాయకులు శ్రీనాథ్, దినకర్, సత్యం, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**ముండ్లమూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
ముండ్లమూరు గ్రామ మాజీ సర్పంచ్ బేతపూడి బ్రహ్మేశ్వరరావు ఇటీవల కాలంలో ఆపరేషన్ చేపించుకోగా వారి నివాసంకు వెళ్లి పరామర్శించిన దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, ముండ్లమూరు గ్రామ సర్పంచ్ మేదరమెట్ల నారాయణమ్మ, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా దర్శి మండలం పాపిరెడ్డిపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు మార్తుల కోటిరెడ్డి ఇటీవల హార్ట్‌కి స్టెంట్ వేయగా విషయం తెలుసుకున్న దర్శి టీడీపీ ఇన్‌చార్జిడాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాపిరెడ్డిపాలెంలోని వారి నివాసంకు వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, నీటి సంఘం డీసీ వెలుగొండారెడ్డి, మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# ప్రతి ఇంటికి నూతన సంవత్సరం శోభ

### - ఒక రోజు ముందుగానే తీసుకువచ్చిన కూటమి ప్రభుత్వం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**ముండ్లమూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
క్రమం తప్పకుండా పంపిణీ చేసే ఎన్టీఆర్ పెన్షన్లను బుధవారం మండల కేంద్రమైన ముండ్లమూరులో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. డాక్టర్ లక్ష్మీతో పాటు టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, సచివాలయ అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేస్తూ వారి కళ్ళల్లో ఆనందాన్ని చూసి పరితపించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల పెన్షన్లని పంపిణీ చేస్తూ పెన్షన్లను పెంచిన ఘనత మన కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని, కూటమి ప్రభుత్వంలో అవ్వ తాతలు ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి- సుబ్బారావు, ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, ముండ్లమూరు గ్రామ సర్పంచ్ మెదరమెట్ల నారాయణమ్మ, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**దర్శి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
దర్శి మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఎంఈఓలు కే.మాలకొండయ్య, బి.రమాదేవిల చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిమీనిగ శ్రీను మాట్లాడుతూ ఉపాధ్యాయుల కు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు చేపడుతున్న సందర్భంగా అప్రమత్తతతో అడుగులు వేయాలని ఉపాధ్యాయుల పట్ల విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వం సానుకూల వైఖరితో, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉపాధ్యాయులను నడిపించాలని కోరారు. ఇందులో మండల అధ్యక్షులు కే.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కే.రమారావు, కోశాధికారి జే.రవి, గౌరవ అధ్యక్షులు వి.రామిరెడ్డి, జిల్లా కౌన్సిలర్ ఎస్‌కే అల్లాబక్షు, మీరా, ఐ.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి సభ్యులు పి.కాశీం, మహిళా కార్యదర్శి బొగ్గవరపు జ్యోతి, కార్యదర్శులు పి.ఆదిశేషయ్య, పి.శ్రీనివాసరావు, సీనియర్ బాధ్యులు దుగ్గినేని వెంకటేశ్వర్లు, డి.వెంకటరెడ్డి, పి.సుధాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## దర్శి నియోజకవర్గ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
అభివృద్ధి ఎజెండాగా గత ఏడాది దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీసింది. దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నిరంతర కృషితో అసంపూర్తిగా ఉన్న అనేక ప్రాజెక్టులు ముందుకు తీసుకెళ్తూ ప్రజల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరేందుకు డాక్టర్ లక్ష్మీ కృషి మరువలేనిదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,ఐటీ విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, ఎంపీమాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, జిల్లా అధికార యంత్రాంగం స్థానిక ప్రజా ప్రతినిధులు కూటమి నేతలు, కార్యకర్తల సంపూర్ణ సహకారంతో దర్శి ప్రాంతమైన వాతావరణంలో అభివృద్ధి వైపు పయనిస్తూ ప్రజలు ఎంతో ఆనందంగా 2025 సంవత్సరాన్ని కూటమి ప్రభుత్వంలో ఆనందమైన సంవత్సరంగా ముగించుకున్నాం.వచ్చే 2026 మనకు ఒక స్వర్ణ సంవత్సరంగా దర్శి రూపురేఖలు మార్చే సంవత్సరంగా రూపుదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు అడుగు వేస్తున్నామన్నారు. అందరూ కలిసి రావాలని ఆమె పిలుపునిచ్చారు.

## కనిగిరి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - వైసీపీ జెండా మళ్లీ ఎగరవేయాలి - పల్నాటి భాస్కర్‌రెడ్డి

**కనిగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకునికనిగిరి నియోజకవర్గ ప్రజలకు పల్నాటి భాస్కర్‌రెడ్డి(రియల్టర్), కనిగిరి నియోజకవర్గం వైసీపీ సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, సుఖసమృద్ధులను అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు పేదలు, మధ్య తరగతి వర్గాలకు నిజమైన మేలు చేకూర్చాయని గుర్తు చేశారు. అదే విధంగా, కనిగిరి నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించి, కనిగిరి కొండపై వైసీపీ జెండాను మళ్లీ గర్వంగా ఎగురవేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలంతా ఐక్యతతో ముందుకు సాగుతూ, వైసీపీ ఆశయాలను గ్రామ గ్రామాన విస్తరించాలని పల్నాటి భాస్కర్‌రెడ్డి కోరారు.

## కనిగిరి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - వైసీపీకి మద్దతు పలకాలి - ఆళ్ల శివ నారాయణ



**కనిగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కనిగిరి నియోజకవర్గ ప్రజలకు హనుమంతునిపాడు మండలం వీర రామాపురం సర్పంచ్ ఆళ్ల శివ నారాయణ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుఖ సమృద్ధులను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆళ్ల శివ నారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రజలందరూ ఐక్యంగా వైసీపీ పార్టీకి మద్దతు పలికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అమలైన సంక్షేమ పథకాలు పేదలు, రైతులు, మహిళలు, యువతకు ఎంతో మేలు చేశాయని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా కనిగిరి నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. నూతన సంవత్సర సందర్భంగాప్రజలంతా ఐక్యతతో ముందుకు సాగుతూ, వైసీపీ ఆశయాలను గ్రామ గ్రామాన విస్తరించాలని ఆళ్ల శివ నారాయణ కోరారు.

## కనిగిరి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - గుడిపాటి ఖాదర్

**కనిగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కనిగిరి ప్రజలకు కనిగిరి పట్టణ టీడీపీ 13వ వార్డు అధ్యక్షుడు గుడిపాటి ఖాదర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతిసుఖ సమృద్ధులను అందించలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గుడిపాటి ఖాదర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారాంశంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని ఎమ్మెల్యే డాక్టర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రాంత అభివృద్ధికి భాగస్వాములుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.



# పాలన ప్రజల దగ్గరకు చేరాలనే లక్ష్యంతో కొత్త జిల్లాలు,రెవిన్యూ డివిజన్ల్ ఏర్పాటు

### - రెవిన్యూ సమస్యల సత్వర పరిష్కారానికై రెవిన్యూ క్లినిక్‌ల ఏర్పాటు

### - ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు





**అద్దంకి, డిసెంబరు 31, ప్రభాతవార్త**
ప్రజలకు మరింత చేరువగా పాలనను తీసుకురావాలన్న ఉద్దేశంతో రాష్ట్రం లో కొత్తగా కొన్ని జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. ప్రకాశం జిల్లాలో నూతనంగా అద్దంకిలో ఏర్పాటు చేసిన అద్దంకి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు పాలనను మరింతగా చేరువ చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా కొన్ని జిల్లాలను, రెవెన్యూ డివిజన్ల ను, మండలాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో అద్దంకి నియోజకవర్గాన్ని కలుపుతూ,దర్శి నియోజకవర్గం లోని మండలాలను కూడా చేరుస్తూ మొత్తం 10 మండలాలతో కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదే విధంగా ప్రకాశం జిల్లా నుండి వేరుచేస్తూ కొత్తగా మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదివారం ఉదయం మార్కాపురం జిల్లా ఇంచార్జి జిల్లా కలెక్టర్‌గా తాను బాధ్యతలు తీసుకోవడం జరిగిందన్నారు. అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కావడంతో డివిజన్ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గర అవడంతో పాటు ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే వినతుల్లో ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలపై రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 29 నుండి జిల్లా కేంద్రంలో రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసి సత్వరమే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. వాటి అమలు తీరునుబట్టి త్వరలో డివిజన్ స్థాయిలో కూడా రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేస్తామన్నారు. రెవెన్యూ సమస్య లపరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమసమస్యలపరిష్కారానికై అధికారుల కు సహకరించా లన్నారు. ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే ప్రభుత్వ ప్రధానలక్ష్యమని జిల్లాకలెక్టర్ రాజాబాబు తెలిపారు.అనంతరం జిల్లాకలెక్టర్,ఇంచార్జి రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్నతో కలిసి డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులతో సమావేశమై పాలనా విధానంపై దిశానిర్దేశం చేశారు.

## పింఛన్ల పంపిణీ



**చీరాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లో భాగంగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ఒక రోజు ముందుగానే పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దోగిపర్తి బాలకృష్ణ, మండల తెలుగు యువత కార్యదర్శి కిరణ్, మస్తాన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు ఒకరోజు ముందుగానే నూతన సంవత్సర వేడుకలు

### - చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



**వేటపాలెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
రాష్ట్రంలో ఎన్టీఆర్ సమాజాకి పెన్షన్లు అందుకుంటున్న వారికి ఒక రోజు ముందుగానే నూతన సంవత్సర వేడుకలు మొదలయ్యాయని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల మండలం ఓడరేవు గ్రామం వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ తుఫాన్ పేటలో ఆయన కూటమి నాయకులతో కలిసి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను అర్హులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నెల 1వ తేదీన పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతోందని, అయితే జనవరి 1వ తేదీన జరగాల్సిన పంపిణీ నూతన పెన్షన్లు అందించడం జరుగుతోందన్నారు. కొత్తగా మంజూరైన పెన్షన్లను అర్హులకు ఈ రోజు నుంచి ఇవ్వడం జరుగుతోందన్నారు. కాగా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా ప్రతి నెల ఖచ్చితంగా ఒకటవ తేదీనే పెన్షన్లను అర్హుల ఇళ్ల వద్దకే వెళ్లి అందించడం జరుగుతోందన్నారు. గడిచిన 18 నెలల్లో ఇప్పటి వరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 677మందికి రూ.6.58 కోట్ల సాయం అందించామని, చీరాల చరిత్రలోనే ఇది ఒక రికార్డు అని అన్నారు. ఇది మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి పారదర్శకతకు నిదర్శనమన్నారు. గతంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కు కోసం ఏళ్ల తరబడి ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ప్రస్తుతం అలాంటిదేమి లేదన్నారు. గత వైసీపీ హయాంలో ఒక్కటంటే ఒక్క చెక్కు ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న సెయింట్ ఆన్స్



**వేటపాలెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలకు చెందిన పాలిటెక్నిక్ విద్యార్థులు జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఒంగోలు పట్టణంలోని దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొని వివిధ కేటగిరిలో విజేతలుగా, రన్నర్స్‌గా నిలిచి అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌వీడీ అనిల్ కుమార్ తెలిపారు. వాలీబాల్, చెస్, షటిల్ బ్యాడ్మింటన్(సింగిల్స్ అండ్ డబుల్స్) పోటీల్లో విజేతలుగా నిలవడంతో పాటు, కబడ్డీ పోటీలలో రన్నర్స్‌గా గెలిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించినట్లు కళాశాల డైరక్టర్ డాక్టర్ కే.విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు, డాక్టర్ సి.సుబ్బారావు,ఆర్‌వి రమణమూర్తి, విభాగాధిపతులు విజేతలను అభినందించారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - బోయళ్ల, బొబ్బూరి





**సీఎస్‌పురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
2026 నూతన సంవత్సరాన్ని మండల ప్రజలు ఘనంగా జరుపుకోవాలని సింగిల్ విండో మాజీ చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బొబ్బూరి రమేష్‌లు ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,ప్రతి ఇంటఅష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

## మండల ప్రజలకు నారాయణరెడ్డి, గురవయ్యల శుభాకాంక్షలు





**సీఎస్‌పురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
సీఎస్‌పురం మండల ప్రజలకు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్యలు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కనిగిరి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ దంతులూరి ప్రకాశం

**కనిగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మండల పరిషత్ అధ్యక్షులు(ఎంపీపీ) దంతులూరి ప్రకాశం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుఖ సమృద్ధులను అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం కనిగిరి ప్రాంత అభివృద్ధికి కొత్త ఆశలను తీసుకురావాలని, రైతులు, కార్మికులు, యువత, మహిళలు అన్ని వర్గాల ప్రజలకు మంచి రోజులు రావాలని కోరుకున్నారు. ప్రజలు ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కనిగిరి మండల ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి బాటలో నడవాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం పిలుపునిచ్చారు.

## మంత్రి గొట్టిపాటి విశేష కృషితో అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు

### - రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తా

### - ఆర్డీవో కె.లక్ష్మీ ప్రసన్న





**అద్దంకి, కొరిశపాడు, డిసెంబరు 31, ప్రభాతవార్త**
ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నియోజక వర్గ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు చేసినవిశేష కృషి ఫలితంగా అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పడిందని ఆర్డిఒ కె. లక్ష్మీ ప్రసన్న తెలిపారు. బుధవారం అద్దంకి బంగ్లా రోడ్డులోని ఆర్ అండ్ బి బంగ్లాలో నూతనంగా ఏర్పాటుచేసిన అద్దంకి రెవిన్యూ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ చిరకాల కోరిక మేరకు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడంతో పాటు రెవెన్యూ డివిజన్ కేంద్రం కూడా మంత్రి గొట్టిపాటి కృషితోనే ఏర్పడిందన్నారు. గతంలో బాపట్ల జిల్లా లో అద్దంకి నియోజకవర్గం ఉండటంతో తమ ప్రజల సమస్యల పరిష్కారానికి రెవిన్యూ డివిజన్ కేంద్రమైన, చీరాలకు జిల్లా కేంద్రమైన బాపట్లకు వెళ్లడానికిప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు. ఇప్పుడు ప్రకాశం జిల్లాలో అద్దంకిని కలపడంతో పాటు రెవెన్యూ డివిజన్ కేంద్రం కూడా అద్దంకిలో ఏర్పాటు చేయటం తో నియోజకవర్గ ప్రజల కు చాలా మేలు జరిగిందన్నారు. రెవిన్యూ డివిజన్ పరిధిలో మొత్తం పది మండలాలు ఉన్నాయని,ఈ మండలాలలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానంటూ ఆమె ముగించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి తహసిల్దార్ శ్రీ చరణ్, కొరిసపాడు తహశీల్దార్ జి.వి.సుబ్బారెడ్డిలతోపాటు డివిజన్ పరిధిలోని పలువురు తహశీల్దార్‌లు అధికారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలకు అందరికి ఆహ్వానం

### - టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నసింహారెడ్డి ఆధ్వర్యంలో నేడు అనగా గురువారం హనుమంతునిపాడు రోడ్డులో గల ఏకో ఫారెస్ట్ పార్కులో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కావున మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కుటుంబ సమేతంగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి దంపతులు



**హనుమంతునిపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వైఎస్సార్‌సీపీ ప్రకాశంజిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, అంజలి దంపతులు తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ వారి దివ్య ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికి ఉండాలని, సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగ సాయి యాదవ్



**హనుమంతునిపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గ మండల ప్రజలకు కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి, ఉమ్మనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ముప్వా రంగ సాయి యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాలపాటి మనోహర్‌రెడ్డి



**హనుమంతునిపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
2026 నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆకాంక్షిస్తూ హనుమంతునిపాఉ మండలం నల్లగండ్ల టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలపాటి మనోహర్‌రెడ్డి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## చింతల, మర్రిపాలెంలో పొలం పిలుస్తోంది



**పెద్దదోర్నాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలంలోని చింతల, మర్రిపాలెం గ్రామంలో వ్యవసాయశాఖ వారు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామాలలో సాగు చేసిన మొక్కజొన్న, మినుము, మిరప పంటలను సందర్శించి రైతులకు సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న రైతు విశిష్ట నమోదు సంఖ్య, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, జాతీయ ఆహార భద్రత మిషన్, భూసార పరిరక్షణ పథకం గురించి రైతులకు తెలియజేశారు. రబీ కాలంలో సాగు చేసిన ప్రతి పంటను గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి.పరిపూర్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ భూమని వెంకటయ్య, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో న్యూ ఇయర్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**- నూతన సంవత్సరం ప్రజలకు సుఖ సంతోషాలు తీసుకురావాలి**

**- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**



**మార్కాపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త**

ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కోర్ట్ సెంటర్‌లోని మొగల్స్ గెస్ట్ హౌస్‌లో బుధవారం న్యూ ఇయర్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ అన్నా రాంబాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరికీ సుఖసంతోషాలు, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, ఏపియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, మీడియా స్టేట్ కౌన్సిల్ మెంబర్ అల్లూరి రెడ్డి, మార్కాపురం టౌన్ అధ్యక్షులు షేక్ సలీం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, గోలమారి సత్యనారాయణ రెడ్డి, బట్టగిరి తిరుపతి రెడ్డి, పీఎల్‌పీ యాదవ్, కౌన్సిలర్లు సిరాజ్, కరీముల్లా, రంగారెడ్డి, చాటకొండ నాగరాజు, ముంగమూరి శ్రీనివాసులు, కొత్త కృష్ణ, ఉత్తంకుమార్, చాంద్ భాషా, రమణయ్య, సోషల్ మీడియా ప్రతినిధులు మహమ్మద్ రఫీ, ఆది, షేక్ అయుబ్ అలీ,గఫూర్ తదితర నాయకులు,పత్రికా విలేకరులు, న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పత్రికా విలేకరులకు, న్యాయవాదులకు నూతన సంవత్సర క్యాలెండర్లు మరియు డైరీలను బహుకరించారు.

## కుట్టు మిషన్లు పంపిణీ



**కొమరోలు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

లిటరసి ఇండియా ట్రస్ట్ సహకారంతో షాలోమ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలోబుధవారం కశినపల్లె షాలోమ్ మినిస్ట్రీస్ కార్యాలయంలో కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. వయోజన విద్యాకేంద్రములలోని పేదలు, వితంతువులకు షాలోమ్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు డాక్టర్ బిజ్జం. చిన్న నరసయ్య, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ బిజ్జం చిన్న నరసింహులు చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. షాలోమ్ మినిస్ట్రీస్ సొసైటీ ద్వారా మండలములో 15గ్రామాలలో వయోజన విద్యా కేంద్రాలను నిర్వహిస్తు అనేక మంది వయోజనులను అక్షరాస్యులుగా తీర్చు దిద్దుతూ నిరుపేదలుగా వుంటున్న వారికి జీవనోపాది కల్పించుటకు కుట్టుమిషన్‌లు లిటరసి ఇండియా ట్రస్ట్ సహాయంతో అందించినట్లు తెలిపారు. కార్యక్రమములో బి.రంగనాయకులు, పిటలు మరియదాసు, దీవెనమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వద్దు.. ఆడపిల్లకు చదివే ముద్దు..



**కొమరోలు, డిసెంబర్ 31,ప్రభాతవార్త**

ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేయకుండా, తల్లిదండ్రులు వారి చదువుపై దృష్టి పెట్టాలని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా 100 రోజుల ప్రయాణంలో భాగంగా బుధవారం అంగన్వాడి కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. కార్యక్రమానికి ఎంపిపి కామూరి అమూల్య పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు వద్దు ఆడపిల్లకు చదివే ముద్దు అనే స్లొగన్స్‌తో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో సత్యం, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి, కొమరోలు మండల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన డాక్టర్ వనారియల్‌ను సన్మానించిన ఎంపీపీ

**నాగులుప్పలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌గా పని చేస్తూ పదవీ విరమణ చేసిన డాక్టర్ వనారియల్ నిబద్ధతగా పని చేశారని నాగులుప్పలపాడు ఎంపీపీ నల్లమోతు అంజమ్మ పేర్కొన్నారు. బుధవారం నాడు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులను సన్మానించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పీహెచ్‌సీ పరిధిలోని ఏఎన్ఎంలు, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్



**నాగులుప్పలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మండలం కనపర్తి పంచాయతీ లోని చిన్నంగారి పట్టపాలెం, మరియు కుక్కలవారి పాలెం నందు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరిలు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తేల మనోజ్ కుమార్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాట్ల నారాయణ, ఎంపీడీవో తేళ్ల రవికుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి ఈదర వెంకటకృష్ణారావు,గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఏడుగుండ్ల వెంకటేశ్వరరావు,యూనిట్ ఇన్‌చార్జి నాగార్జునరెడ్డి, మండల నాయకులు స్వర్ణ కిషోర్‌బాబు, మెట్టు సుబ్బయ్యనాయుడు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**పామూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026వ సంవత్సరంలో ఎన్నో ఆశలు, ఆశయాలతో నియోజకవర్గంలోని ప్రజల కలలన్నింటిని సాకారం చేయాలని, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆనందం, విజయం, శాంతి, కొత్త అవకాశాలతో నిండి ఉండాలని, మీ లక్ష్యాలన్నీ నెరవేరాలని, కొత్త ఏడాదిలో అద్భుతమైన జ్ఞాపకాల సృష్టించుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన మోహన్‌రావు, నరసయ్య



**పామూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పామూరు మండలంలోని తూర్పు కట్టకిందపల్లి గ్రామంలో అవ్వతాతలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుమోహనరావు,వార్డు మెంబర్ నరసయ్య, సచివాలయసిబ్బంది మహేష్ పాల్గొన్నారు.

## ఎంఎస్‌పీఎస్ ఫిర్యాదుతో రిమ్స్ హాస్పిటల్ అవుట్ పోస్టులో పని చేస్తున్న ఏఎస్ఐ ఏడుకొండలు వీఆర్‌కు




**నాగులుప్పలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

బాధితులకు పోలీసులు అండగా ఉంటున్నారని,అలేఖ్య కేసులో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు చెప్పిన మాట నిరూపిత మైందని, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. మంగలవారం ఒంగోలులో స్థానికకార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్న అలేఖ్య పై కత్తితో దాడి చేసి గాయపరిచిన కేసులో రిమ్స్ పోలీసు అవుట్ పోస్టులో పని చేస్తున్న ఏఎస్ఐ ఏడుకొండలు బాధితురాలు ఫిర్యాదును తారుమారు చేశారని ఆరోపణల నేపథ్యంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును కలిసి సోమవారం ఏఎస్సై తీరుపై ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. దీంతో పాటుగా హత్యాయత్నం కేసుతో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఎస్పీని కోరడం జరిగింది. ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ, ప్రత్యేక విచారణ జరిపి ఏఎస్సై ఏడుకొండలును వీఆర్‌కు బదిలీ చేశారు. దీంతో పాటుగా అలేఖ్యపై కత్తితో దాడి చేసిన భాషా అతను కుటుంబ సభ్యులపై హత్యాయత్నం కేసుతో పాటుగా, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. బాధితుల పక్షాన పోలీసులు ఉంటారని నిరూపితమైందని మాదిగ సంక్షేమ పోరాట సమితి తరుపున ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్ బందారు,సురేష, పొగడ్త నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను జయప్రదం చేయండి

**- టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి**



**హనుమంతునిపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని 23 పంచాయతీల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, కేఎస్ఎస్ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా శక్తి టీం, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కూటమి నాయకులతో కలిసి ఇంటి- ఇంటికి వెళ్లి హనుమంతునిపాడు రోడ్డులో గల ఎకో ఫారెస్ట్ పార్క్ లో నేడు నిర్వహించే 2026 నూతన సంవత్సర వేడుకలకు కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరిని ఆహ్వానించాలని కుటుంబ సమేతంగా కలిసి పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కోటపాటి సందీప్‌రెడ్డి



**హనుమంతునిపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్సార్‌సీపీ నాయకులు కోటపాటి సందీప్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలు ప్రజలందరూ శాంతియుతంగా సుఖ సంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. 2026 సంవత్సరం ప్రతి ఒక్కరికి ఆనందం, విజయం తీసుకురావాలని, అనుకున్న ప్రతి పనిలోనూ విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బలసాని కోటయ్య



**హనుమంతునిపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బాలసాని కోటయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలు ప్రజలందరూ శాంతియుతంగా,సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. 2026 సంవత్సరం ప్రతి ఒక్కరికి ఆనందం, విజయం తీసుకురావాలని, అనుకున్న ప్రతి పనిలోనూ విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## సీఎస్ఆర్ ఫ్యామిలీ గార్డెన్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్, టీడీపీ జిల్లా నేత బొమ్మినేనిలు



**సంతనూతలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

సంతనూతలపాడు సమీపంలోని ఒంగోలు-కర్నూలు రహదారి వద్ద నున్న మన్నంవారిపాలెం డొంక వద్ద బుధవారం నాడు ఏర్పాటు చేసిన సీఎస్ఆర్ ఫ్యామిలీగార్డెన్ రెస్టారెంట్‌ను సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్,జిల్లా టీడీపీ నాయకులు బొమ్మినేని రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సంద్భంగా సీఎస్ఆర్ ఫ్యామిలీ గార్డెన్ రెస్టారెంట్ యాజమాన్యం చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, చిట్టెంశెట్టి వెంకట సురేష్‌బాబులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్, జిల్లా టీడీపీ నాయకులు బొమ్మినేని రామాంజనేయులులను ఘనంగా సత్కరించారు. మొదట వేద పండితులు గూడా సాయిరాం ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్, జిల్లా టీడీపీ నాయకులు బొమ్మినేని రామాంజనేయులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలలో వీరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, సంతనూతలపాడు, చీమకుర్తి, మండలాల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గొట్టిపాటి రాఘవరావు, బాపట్లపార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మన్నం రంగనాయకమ్మ, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల టీడీపీ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, టీడీపీ నాయకులు కొంకా చిన్నారావు, ఈదర విష్ణు, వాశేపల్లి వెంకటేశ్వరరెడ్డి, సాదినేని శ్రీరామమూర్తి, బొడ్డు శంకర్‌బాబు, షేక్ మక్బూల్, పి.నాగూర్ బొడ్డపాటిచంద్రశేఖర్,ఎన్.ఆంజనేయులు, బి.రామదాసు,ఎం.పోలిశెట్టి,డి.అనిల్‌కుమార్, బి.యల్లమంద, కొప్పోలు శ్రీనివాసరావు,బొమ్మినేని సుబ్బారావు,కామేపల్లి వెంకటేశ్వర్లు, ఎం.రామకృష్ణారెడ్డి ,ఎన్.సుబ్బారెడ్డిలు త్రిపురాంతక స్వామి దేవస్థానం చైర్మన్ ఎస్.ఉమామహేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు నగర పాలక సంస్థ 39వ డివిజన్ మర్రిచెట్టు కాలనీలో బుధవారం నాడు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కే.వెంకటేశ్వర్లు, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య చైర్మన్ మండవ జయంతిబాబు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, రాష్ట్ర టీడీపీ మహిళా నేత ఆరికట్ల సుమతి, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, 39వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు కొల్లా మహేష్, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపికృష్ణ, మండల టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నందిగం కోటయ్య, టీడీపీ నాయకులు కొంకా చిన్నారావు, ఎం.రామకృష్ణారెడ్డి, బొడ్డపాటి చంద్రశేఖర్, షేక్ నన్నేసా, రాంబాబు, మణి, నాని, ఎన్.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఏవో శారద దంపతులకు ఘన సత్కారం



**సంతనూతలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండలపరిషత్ ఏవో జి.శారద కుమారిస్వచ్ఛంద పదవీ విరమణ అభినందన కార్యక్రమం లో ఎంపీడీవో డి.సురేష్ బాబు, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు,ఎంపీపీ బుడంగుంట విజయ, జడ్పీటీసీ దుంపా రమణమ్మ తదితరులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఏవో జి.శారద కుమారి, భార్గవ్ రామ్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఏవో శారద సేవలను ఎంపీడీవో సురేష్ బాబు తన ప్రసంగంలో కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు పి.రవికుమార్,యు.అరుణ్ కుమారిలు, మండల పచాయతీ అభివృద్ధి అదికారుల సంఘం అధ్యక్షులు ఎన్.ప్రతాప్‌కుమార్,చీమకుర్తి మండల పరిషత్ ఏవో జి.శ్రీనివాసరావు, జరుగుమల్లి, చీమకుర్తి, డిప్యూటీ ఎంపీడీఓలు కామేశ్వరరావు, శ్రీధర్‌బాబు, మండల పంచాయతీ అభివృద్ది అధికారులు, మండల పరిషత్ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ రైట్స్ దినోత్సవంపై గ్రామస్తులకు అవగాహన



**సంతనూతలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం చంద్రపాలెం ఎస్సీ కాలనీ నందు బుధవారం నాడు సివిల్ రైట్స్ దినోత్సవవేడుకలు నిర్వహించారు.సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సివిల్‌రైట్స్‌పై వివరించారు.సమస్యలపై తహసీల్దార్ నారాయాణరెడ్డి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.కులమత బేధాలు అంటరానితనం తదితరులు జరుగుతున్నాయా అని వారిని తహసీల్దార్ నారాయణరెడ్డి ప్రశ్నించారు. ఇక్కడ ఎటువంటి సమస్యలు లేవని కాలనీ వాసులు ఆయనకు వివరించారు. మానవ హక్కు చట్టాలపై ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై జి.వెంకటరావు, వీఆర్వో ఎం.మరియకుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒక రోజు ముందుగానే పింఛన్‌ల పంపిణీ



**తాళ్లూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతినెలా క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తు డటంతో అవ్వ,తాతల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని టీడీపీ యువనేత ఐడమకంటి శ్రీనివాసరెడ్డి,వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డి, పేర్కొన్నారు. బుధవారం తాళ్లూరు లో ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు.జనవరి ఒకటో తేదీన నూతన సంవత్సరం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయటంతో పింఛన్ దారులు ఎంతో ఆనంద వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. అలాగే మండలంలో అన్ని గ్రామాల్లో కూటమి ప్రజాప్రతినిధులు , నాయకులు ఆయా గ్రామాల్లో పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు.

## ఎమర్జెన్సీ ల్యాండింగ్ ప్రాజెక్ట్ వద్దని దామచర్ల సత్యకు జేఏసీ రైతులు వినతి



**సింగరాయకొండ,డిసెంబర్ 31,ప్రభాతవార్త**

సింగరాయకొండ మండల పరిధిలో జాతీయ రహదారి-16పై కనుమల్ల నుంచి కలికివాయి వరకు ప్రతిపాదించిన విమానాల ఎమర్జెన్సీ ల్యాండింగ్ విస్తరణ కోసం చేపడుతున్న భూసేకరణను నిలుపుదల చేసి, ప్రాజెక్టును వేరే ప్రాంతానికి తరలించాలని జేఏసీ సభ్యులు మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యకు వినతిపత్రం అందజేశారు.బుధవారం మండలంలోని చిన్న కనుమల్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మూలగుంటపాడు, కనుమల్ల, కలికివాయి గ్రామాలకు చెందిన రైతులు ఎమర్జెన్సీ ల్యాండింగ్ వల్ల తమ వ్యవసాయ భూములు కోల్పోయే ప్రమాదం ఉందని, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని చైర్మన్‌కు వివరించారు.రైతుల వినతిపై స్పందించిన దామచర్ల సత్య ఈ అంశాన్ని ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు, మూలగుంటపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున, నరాల సుధాకర్‌తో పాటు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చిన్న కనుమళ్లలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



**సింగరాయకొండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మండలంలోని చిన్న కనుమళ్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు.సత్య చేతుల మీదుగా వృద్ధులు, వికలాంగులు పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధిక మొత్తంలో పెన్షన్లు పంపిణీ చేస్తూ అర్హులైన పేదలు, వృద్ధులు, వికలాంగులకు భరోసా కల్పిస్తోందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బైరపునేని మోహన్ రావు,విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అజీమ్,మండల నాయకులు చీమకుర్తి కృష్ణ చైతన్య,కూనపు రెడ్డి సుబ్బారావు అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

**దొనకొండ డిసెంబర్ 31,ప్రభాతవార్త**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ముఖ్యంగా మహిళలు కట్టెల పొయ్యి ద్వారా వంట వండుకోవటం వల్ల పొగ బారినపడి అనారోగ్యానికి గురవుతున్నారని, ఉజ్వల యోజన కింద దేశంలో పేద ప్రజలందరికీ ఉచితంగా గ్యాస్ స్టవ్ సిలిండర్ పైప్ రెగ్యులేటర్ ఉచితంగా ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా దొనకొండ సాదియా ఇండియన్ గ్యాస్ నందు లబ్ధిదారులైన పోల్ల ఆదిలక్ష్మికి భారతీయ జనతా పార్టీ దొనకొండ మాజీ అధ్యక్షులు రోడ్డ వెంకట్రావు పంపిణీ చేశారు.

## సిద్దాయిపాలెం రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది



**దొనకొండ డిసెంబర్ 31,ప్రభాతవార్త**

దొనకొండ మండలం వ్యవసాయ అధికారి బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ కంది పంటలో మరూక మచ్చల పురుగుని గమనించడం జరిగింది. ఈ యొక్క పురుగు నివారణకు పంట వేసిన 30 రోజుల నుండి ప్రతి పది రోజులకు ఒకసారి 5 వేప గింజల కషాయం లేదా వేప నూనె 5ల్ది ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే క్లోరి ఫైరిఫాస్ 500 లేదా నోవల్యూరాన్ 200 లేదా ఫ్లూ బెండమైడ్20 జూబి 40 గ్రాములు లేదా ఎమామెక్టిన్ బెంజోయెట్ 80గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి మందును మార్చి మార్చి వారానికి ఒక సారి పిచికారి చేయాలి అన్నారు.కంది పంటలో వెర్రి తెగులు కని పించడం జరిగింది. ఇది వడల తెగులు సోకిన మొక్క లేదా ఆకు పచ్చ రంగు గల చిన్న ఆకులను విపరీతంగా తొలుగుతుంది పూత పూయదు ఈ తెగులు ఆశ్రయ కజాని అనే ఫీడ్ నల్లి ద్వారా వ్యాపిస్తుంది నల్లి నివారణకు లెటర్ కు నీటికి మూడు గ్రాములు నీటిలో కరిగే కందకు పొడి లేక 4 కేరాతేన్ కలిపి వారానికి ఒకసారి రెండు జపాలుగా పిచికారి చేయాలి ఈ తెగులును తట్టుకోగల ఐ సి పి ఎల్ 86 11 9 లేదా ఐ సి పి ఎల్ 85 0 6 3 బీఎస్ఎన్ఆర్3 బిఎస్ఎన్ఆర్ 736 రకాలను సాగు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బహులార్ధ ప్రయోజన విస్తరణ అధికారి విన్నీబాబు, గ్రామవ్యవసాయ సహాయకులు మహమ్మద్ రఫీ ఆయా గ్రామరైతులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**తాళ్లూరు,డిసెంబర్31,ప్రభాతవార్త**

బొద్దికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరం చదివిన పదోతరగతి పూర్వ విద్యార్థులు జనవరి 12తేదిన పూర్వ విద్యార్థులఆత్మీయసమ్మేళనం కార్యక్రమం నిర్వహించనున్నారు. అందులో భాగంగా తాళ్లూరు, దర్శి లోని ప్రభుత్వ పాఠశాల లలో చదువుతున్న విద్యార్థుల లో సృజనాత్మకత పెంచుటకు జనవరి 3తేదిన ఉదయం 10.00నుండి 11.30 వరకు 100 మార్కులుతో టాలెంట్ టెస్ట్ 18 పాఠశాలలలో నిర్వహించుటకు, 4పాఠశాలలలో, క్విజ్, వ్యాస రచన, డిబేట్, ముగ్గుల పోటీ లు నిర్వహిస్తున్నారు. టాలెంట్ టెస్ట్ నిర్వహణ వాల్‌పోస్టర్‌ను దర్శి, తాళ్లూరు,ఎంఈవోలు మాలకొండయ్య,రమాదేవి, సుబ్బయ్య,సుధాకరరావులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్రవంతి, సుబ్బారావు, ఓబుల్‌రెడ్డి, కోటిరెడ్డి, ప్రసాద్, మహాలక్ష్మి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను, మండల అధ్యక్షులు కమ్మ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దూసుకెళుతోంది

**- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**పొన్నలూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త**

కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి,సంక్షేమంలో దూసుకెళ్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మండలంలోని రాజోలుపాడు, అగ్రహారం, కొత్తపాలెం గ్రామాలలో బుధవారం ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అధిక మొత్తంలో సామాజిక భద్రతా పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందని,జగన్ లాగా ప్రజలను మోసం చేయబోమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని మార్కాపురం జిల్లా ఏర్పాటు చేశామని , కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపామని గుర్తు చేశారు. కూటమి పాలనలో రాష్ట్రంఅభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తోందని, 2025 సంవత్సరం అభివృద్ధి, సంక్షేమ నామ సంవత్సరంగా ముగుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ,ఎంపిడివో సుజాత, మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపిపి కొండ్రగుంట శ్రీనివాసరావు, మండల నాయకులు కర్నా కోటిరెడ్డి, మండవ ప్రసాద్, మండవ మురళి, తానికొండ మహేంద్ర,అగ్రహారం సర్పంచ్ చిన్న మస్తాన్, జనసేన మనోజ్ కుమార్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23 వ డివిజన్‌లో NTR భరోసా పింఛన్‌లను పంపిణి



**ఒంగోలు- ప్రభాతవవార్త**

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ రావు ఆదేశాల మేరకు ఒంగోలు నగరం, 23వ డివిజన్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విగిళి భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా 23వ డివిజన్ టిడిపి నాయకులు సచివాలయం సిబ్బందితో కలిసి పాల్గొని పింఛన్‌దారులకు పింఛన్ లను పంపిణి చేశారు.ఈ సందర్భంగా నూతనసంవత్సర కానుకగా ఒక రోజు ముందే పింఛన్ లను కూటమి ప్రభుత్వం అందజేసిందని, ఉదయం 7 గంటల నుండే సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ శ్రేణులు పింఛన్‌లను పంపిణి చేశారు. రాబోయే కొత్త సంవత్సరం మరియు సంక్రాంతి పండుగ ముందు పెన్షన్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని , పండుగ ఖర్చులకు కూడా మాకు ఎంతో ఉపయోగపడుతుందని పెన్షన్ దారులు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలుఆర్ల వెంకటరత్నం,ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధానకార్యదర్శి గోపు వీరాంజనేయులు, డివిజన్ ప్రధాన కార్యదర్శి కుంచాల హనుమంతరావు, డివిజన్ ఉపాధ్యక్షులు షేక్ అక్బర్ బాషా, డివిజన్ 106 బూత్ ఇంచార్జి షేక్ అష్రఫ్ అబ్దుల్లా, 107 బూత్ ఇంచార్జి పబ్బిశెట్టి రాము,107 బూత్ కో కన్వీనర్ వాయల మల్లిఖార్జున, సచివాలయం అడ్మిన్ నాగలక్ష్మి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

1-1Pg6exHMNWJQE 10_1-1Pg6exHMNWJQE.qxd 31/Dec/25 10:50 PM Page 1





అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఆనం

## ఏఎస్‌పేటలో అభివృద్ధి కార్యక్రమాల జాతర

• మంత్రి ఆనం, ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్సీ బీద

అనుమసముద్రంపేట (నెల్లూరు), డిసెంబరు 31 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా అనుమసముద్రం పేటలో రూ.4.50 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం వారు శ్రీశ్రీశ్రీ ఖాజా నాయబ్ రసూల్, దొరసాహెబ్‌ముల్ల దర్గాలో సమాధుల వద్ద చాదర పుష్పాలను సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈసందర్భంగా నేతలకు దర్గా కమిటీ సభ్యులు స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల శేషవస్త్రాలను బహూకరించారు. అనంతరం వారు ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.42 లక్షలతో నిర్మించిన గ్రామ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి, ఎంపి, ఎమ్మెల్సీలు ప్రారంభించారు. రూ.15 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించి రూ.27 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్లకు శంకుస్థాపన చేశారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.50.50లక్షల తాగునీటి పథకానికి వారు శంకుస్థాపన చేశారు. రూ.2.12 కోట్లతో నిర్మించనున్న కెజిబివి జూనియర్ కాలేజ్ భవనాలకు శ్రీకారం చుట్టారు. రూ.43 లక్షలతో ల్యాబ్ భవనాల గదులకు కూడా శంకుస్థాపన చేశారు. మోడల్ స్కూల్లో రూ.15 లక్షలతో మరమ్మత్తు పనులకు మంత్రి, ఎంపి, ఎమ్మెల్సీలు శ్రీకారం చుట్టారు. ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. సువరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు తాళ్ళూరి గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, రాష్ట్ర పాఠశాల మరియు సంక్షేమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్, టిడిపి మండల అధ్యక్షుడు అబ్బూరి రమేష్‌నాయుడు, రాజవోలు సొసైటీ చైర్మెన్ కాంటరెడ్డి నారసింహారెడ్డి టిడిపి మైనార్టీ నాయకుడు, సర్పంచ్ భర్త షేక్ జిలానీబాషా, జిల్లా తెలుగుయువత మాజీ అధ్యక్షుడు ఏలూరి మాల్యాద్రి నాయుడు, మండల ఉపాధ్యక్షుడు పులిమి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ షబ్బీర్‌బాషా, ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా పింఛన్ల వెలుగులు

• మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి



నెల్లూరు, డిసెంబరు 31 ప్రభాతవార్త- వైద్యం: వృద్ధాప్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సిఎం చంద్రబాబునాయుడు అండగా నిలిచారని తెలిపారని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలో 54వ డివిజన్‌లోని భగత్ సింగ్ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగింది. ఒక్క రోజు ముందే మంత్రి నారాయణ ఇంటింటికి వెళ్లి పెన్షన్‌లు అందజేశారు. వృద్దులు, వికలాంగుల బాగోగుల స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మంచును సైతం లెక్కచేయకుండా తెల్లవారుజామునే ఆ ప్రాంతానికి వచ్చిన మంత్రి నారాయణ, కమీషనర్ నందన్, ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మసీదులో మంత్రి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. పెన్షన్ దారులు కళ్ళలో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. రేపు నూతన సంవత్సరం కవడంతో సిఎం ఆదేశాలతో ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. పెన్షన్ 3 వేల నుంచి 4 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం అమలు చేస్తున్నామని, రైతులకు రూ.20 వేలు అందిస్తున్నామన్నారు. మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో మరో 70 అన్నా క్యాంటీన్లు త్వరలో ప్రారంభిస్తామన్నారు. పరిశ్రమల స్థాపనకు సీఎం చంద్రబాబు యువనేత లోకేష్ కృషి చేస్తున్నారని, అందులో భాగంగా 175 నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈలు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ నేతలు ఓర్వలేకున్నారని, విమర్శలు చేయటమే పనిగా పెట్టుకొన్నారని ధ్వజమెత్తారు. మంచి పనిని కూడా చేదుగా వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్నీ ఆటంకాలు సృష్టించిన సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఒక రోజు ముందుగా అందించారన్నారు. ప్రజలు నూతన సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించుకునే విధంగా పింఛన్లు అందజేయడం జరిగిందన్నారు. నగర ఇన్‌చార్జి మేయర్ రూపు కుమార్ యాదవ్ మాట్లాడుతూ పేదవాళ్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పెన్షన్లను రూ.4 వేలకు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ నందన్, 54వ డివిజన్ కార్పొరేటర్ సఫియా, డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి జహీర్, కో ఆప్షన్ మెంబర్ జమీర్, 54 డివిజన్ ప్రెసిడెంట్ షాహీద్, యూనిట్ ఇన్‌చార్జి ఖాదర్ భాషా, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఐఎస్‌వో గుర్తింపు పత్రాలను అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

## కాణిపాకం ఆలయానికి ఐఎస్ఓ త్రీ స్టార్ గుర్తింపు

కాణిపాకం, డిసెంబరు 31 ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో పరిపాలనా పరంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల నాణ్యతా ప్రమాణాలకు భారతీయ ప్రమాణాల సంస్థ (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) మూడు రకాల త్రీస్టార్ గుర్తింపు పత్రాలను ఆలయ అధికారులకు బుధవారం అందజేసింది. రాష్ట్రంలోని ఆలయాలు, సంస్కృతీ, సంప్రదాయాలు గురించి ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయడానికి ఆలయాలకు ఐఎస్ఓ గుర్తింపు పత్రాలను అందిస్తోంది. ఈమేరకు కాణిపాకం దేవస్థానంలో పరాపాలనాపరంగా అమలువుతున్న వివిధ కార్యక్రమాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన ఐఎస్ఓ ప్రతినిధులు ఈ గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈమేరకు ఆలయంలో పరిపాలనా విభాగంలో అమలు చేస్తున్న లడ్డుపోటు, ప్రసాదాల నాణ్యత, అన్నదాన భవన్‌లో భోజనం నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి ఐఎస్ఓ త్రీస్టార్ గుర్తింపు పత్రాలను అందజేశారు. దేవస్థానంలో క్యూలైన్ల నిర్వహణ, పారిశుద్య నిర్వహణ, లడ్డూ ప్రసాదాలను, అన్న ప్రసాదాల నాణ్యత వంటి వాటిని పరిశీలించిన ఐఎస్ఓ ఈపత్రాలను అందజేసింది. క్యూలైన్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, లడ్డూ ప్రసాదాలను,అ న్న ప్రసాదాల నాణ్యత వంటివి ఐఎస్ఓ మార్గదర్శకాలకు అనుగుణంగా వున్నాయా? లేదా? అని పరిశీలించిన అనంతరం దేవస్థానంకు ఈగుర్తింపు పత్రాలను అందజేశారు. ఈపత్రాలను ముందుగా ఆలయం ఎదుట వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రధాన ఆలయంలోని బంగారు ధ్వజస్థంభం వద్ద ఐఎస్ఓ సీఈఓ శివయ్య పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ చేతుల మీదుగా దేవస్థానం చైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లకు అందజేశారు. ఈసందర్భంగా సంస్థ సీఈఓ శివయ్య మాట్లాడుతూ ఆలయంలో పరిపాలనాపరంగా అమలు చేస్తున్న పలు కార్యక్రమాలపై ఆడిట్ నిర్వహించి ఈపత్రాలను అందజేసినట్లు తెలిపారు. అలాగే ఆలయ చైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్‌లు మాట్లాడుతూ దేవస్థానంకు ఐఎస్ఓ త్రీస్టార్ గుర్తింపు రావడం సంతోషంగా వుందన్నారు. గుర్తింపు పత్రాలు రావడంతో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, పాలకమండలి సభ్యులు నాగరాజునాయుడు, కృష్ణవేణి, స్థానిక టిడిపి నాయకులు గిరిధర్ బాబు, నాగేశ్వర చౌదరి తదితరులు పాల్గొనా న్నరు.

## పండగలా ప్రజాసేవలో ప్రభుత్వం

• టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిది: ప్రజల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు.. ఆ పార్టీ నేతలకు సూచించారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సి న బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులు, శ్రేణులపై ఉందని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. డిసెంబరు 31, జనవరి ఒకటో తేదీల్లో ప్రజలకు వివరించాలన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం, ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లతో పాటు మత్స్యకారులు, ఆటో డ్రైవర్లు, నేతన్నలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పార్టీ అందరికీ అన్ని అవకాశాలు కల్పిస్తుందని, అందరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు. మై టిడిపి యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వ పనితీరును తెలుసుకోవాలన్నారు.

## పెరుగుతున్న స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు

### ఎపిలో 22 మంది మృతి

విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు గణనీయంగా పెరిగాయి. గత రెండేళ్ల లోనూ ఏటా వేయికి పైగా కేసులు వచ్చినా, అధికారికంగా మరణాలు నమోదు కాలేదు. కానీ ఈ సారి ఏకంగా పాజిటివ్ కేసుల్లో మరణాల సంఖ్య 22కి చేరింది. అన్ని జిల్లాల్లోనూ కేసులు గుర్తిస్తున్నా గత మూడేళ్లుగా చిత్తూరు జిల్లాలోనే తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలో 2023లో 548 పాజిటివ్ కేసులు రాగా, 2024లో 514, ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 491వరకు నమోదయ్యాయి. 2023లో తిరుపతి జిల్లాలోనూ 276, 2024లో 184, ఈ ఏడాది 99 కేసులు బయటపడ్డట్టు అధికారుల నివేదికలు తెలుపుతున్నాయి. ఈ ఏడాది కేసుల తీవ్రతలో కాకినాడ (198), విశాఖపట్నం (158) జిల్లాలు రెండు, మూడు స్థానాల్లో ఉన్నట్లు అధికారులు వివరిస్తున్నారు. స్క్రబ్ టైఫస్‌ను సకాలంలో గుర్తిస్తే సమస్య ఉండదని అవగాహన కల్పిస్తున్నప్పటికీ తొలుత జ్వరాలకు వాడే సాధారణ మందులు వేసుకొని, పరిస్థితి చేయిదాటాక ఆసుపత్రుల్లో చేరుతుండటంతో ప్రాణాల మీదకు వస్తోందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. పరిసరాల అపరిశుభ్రత, జాగ్రత్తలపై అవగాహన లేమి సమస్యగా మారుతున్నాయన్నారు. చిగ్గర్ అనే చిన్న పురుగు కుట్టడం వల్ల శరీరంపై నల్ల పొక్కు వస్తుంది. పురుగు కుట్టిన వారం రోజుల్లో చలిజ్వరం, ఒళ్లు నొప్పులు, తలనొప్పి లక్షణాలు ఉంటాయి. ఈ లక్షణాలతో శరీరంపై నల్లని పొక్కు ఉంటే స్క్రబ్ టైఫస్‌గా నిర్ధరించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. శరీరంపై ఎలాంటి మచ్చ లేకుండా ఈ లక్షణాలు కనిపిస్తే ఎలైసా పరీక్ష నిర్వహించి స్క్రబ్ టైఫస్‌ను తెలుసుకోవచ్చు. శుభ్రత లేమి, తేమ ఉన్న పొదలు, వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో తేవీటి పురుగు (చిగ్గర్ మైట్) సంచారం ఎక్కువ. ఇది కొత్తగా పుట్టుకొచ్చిన కీటకం కాదని, ఏళ్లుగా సంచరిస్తున్నదేనని నిపుణులు చెబుతున్నా కీటకం ప్రమాదకరంగా రూపాంతరం చెందడం వెనుక కారణాలు అంతుచిక్కడం లేదంటున్నారు దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు వస్తున్నా, ఏపీలోనే మరణాలు నమోదవుతుండటం కలవరానికి గురి చేస్తోంది. ఈ ఏడాది మొత్తం 11,271 పరీక్షలు నిర్వహించగా.. 2,150 మంది పాజిటివ్ గా నమోదైంది. అయితే, అంటువ్యాధుల కట్టడికి జాతీయ వైద్యసంస్థలు, కీలక రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ టాస్క్‌ఫోర్స్ వ్యాధి నియంత్రణకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తుంది. ఏపీలోని చిత్తూరు, తిరుపతి, కాకినాడ, విశాఖపట్టణంలో కేసులు అధికంగా నమోదవుతున్నాయి.

స్క్రబ్ టైఫస్‌ను సకాలంలో గుర్తిస్తే సమస్య ఉండదని అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. తొలుత జ్వరాలకు వాడే సాధారణ మందులు వేసుకొని, పరిస్థితి చేయిదాటాక ఆస్పత్రుల్లో చేరుతుండటంతో ప్రాణాలమీదకు వస్తోందన వైద్యులు పేర్కొంటున్నారు. ఈ వ్యాధి నిర్ధారణ జరిగితే సాధారణ యాంటిబయాటిక్స్‌తో నయం అవుతుందని, అస్వస్థతకు గురవ్వగానే నిరక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. అయితే, ఈ స్క్రబ్ టైఫస్ కీటకం కొత్తగా పుట్టుకొచ్చింది కాదు. ఏళ్లుగా సంచరిస్తున్నదేనని నిపుణులు చెబుతున్నారు. కీటకం ప్రమాదకరంగా రూపాంతరం చెందడం వెనుక కారణాలు అంతుచిక్కడం లేదు. దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు వస్తున్నా, ఏపీలోనే మరణాలు నమోదుకావడం కలవరపెడుతోంది. వ్యాధి పూర్వాపరాలపై లోతుగా అధ్యయనానికి, బ్యాక్టీరియాలో రకాలు గుర్తించడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.



## గణనాధుని సన్నిధిలో పలువురు ప్రముఖులు

కాణిపాకం, డిసెంబరు 31 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి వారిని బుధవారం పలువురు ప్రముఖులు కుటుంబసమేతంగా వేర్వేరుగా దర్శించుకున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనిల్‌కుమార్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంలు కుటుంబసమేతంగా వేర్వేరుగా దరి శ్ంచుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారి వెంట సూపరింటెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు బాలాజినాయుడు, రవి, ఎస్ఐ నరసింహులు, చిత్తూరు కోర్టు సిబ్బంది, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనోత్తేజంతో సరికొత్త ప్రయాణానికి నాంది పలకాలి

### రాష్ట్ర ప్రజలకు మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి కొత్త సంవత్సర శుభాకాంక్షలు



విజయవాడ, డిసెంబరు 31 ప్రభాత వార్త ప్రతినిధి: గత సంవత్సరపు మధుర జ్ఞాపకాలను మదిలో గుర్తు తెచ్చుకుంటూ సరికొత్త ప్రయాణానికి సిద్ధమ వుతున్న వేళ.. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.. ఎన్నో ఆశలు, ఆశయాలతో, నూతనోత్తేజంతో సరికొత్త ప్రయాణానికి నాంది పలికే తరుణంలో.. ప్రతి ఒక్కరి కలలు సాకారం చేయాలని ఆ భగవంతుణ్ని ప్రార్ధిస్తూ... కొత్త ఏడాది మీ జీవితాల్లో నిత్య నూతన వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను.. నూతన సంవత్సరంలో ప్రజలంతా చిరునవ్వులతో, సిరి సంపదలతో తులతుగాలని ఆకాంక్షి స్తున్నా.. స్వర్ణాంధ్ర రూపశిల్పి, నవ్యాంధ్ర రథసారథి.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కొత్త ఏడాది 2026వ సంవత్సరంలో రాష్ట్రం అభివృద్ధి దిశలో మరింత బలమైన అడుగులు పడాలని ఆశిస్తున్నా.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా.. అభివృద్ధి - సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరువయ్యేలా, సుపరిపాలన అందించేందుకు మా కూటమి ప్రభుత్వం అనుక్షణం ఆలోచిస్తోంది. అంటూ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఎన్‌టిఆర్ వైద్యవిశ్వవిద్యాలయం ఉద్యోగులకు

## సిపిఆర్‌పై అవగాహన




విజయవాడ (గన్నవరం), డిసెంబరు 31 ప్రభాతవార్త: అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడే సిపిఆర్ విధానంపై విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య విశ్వవిద్యాలయం ఉద్యోగులకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. విశ్వ విద్యాలయంలోని ఆలోచన హాల్‌లో ఈకార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కేవలం వైద్య వృత్తి నిపుణులకు మాత్రమే కాకుండా సామన్య ప్రజలకు సిపిఆర్‌పై అవగాహన కల్పించటం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడేందుకు వీలవుతుందన్నారు. అకస్మాత్తుగా గుండె ఆగిపోవటం (కార్డియాక్ అరెస్ట్)కు గురైన వ్యక్తికి సత్వరమే సిపిఆర్ చేయటం ద్వారా సదరు వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. దేశంలోని ప్రతిపౌరునికి ఈవిధానం పట్ల అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈసందర్భంగా సిపిఆర్ చేసే విధానాన్ని డమ్మీపై చేసి చూపించటంతో పాటు, ఉద్యోగులతోనూ చేయించారు. ఈకార్యక్రమంలో ఐఆర్‌సిఎఫ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎస్‌సి. చక్రరావు, ఎన్‌టిఆర్ వైద్యవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, ప్రొఫెసర్ సుశీల తదితరులు ప్రసంగించారు.



### ఉద్యోగవిరమణ చేసిన ఇంటెలిజెన్స్ అధికారికి సన్మానం

విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త: రాష్ట్ర పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగంలో సీనియర్ ఎనలిటికల్ అధికారిగా పనిచేసి ఉద్యోగవిరమణ చేసిన అల్లంశెట్టి భానోజీరావును ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. బుధవారం ఇంటెలిజెన్స్ అదనపు డిజి మహేష్‌చంద్ర లడ్డా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహేష్‌చంద్ర లడ్డా భానోజీ రావు, హేమలత దంపతులను సత్కరించారు. గత 28 సంవత్సరాలుగా ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసిన భానోజీరావు ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని కమీషనర్ కార్యాలయంలో 1992లో విధుల్లో చేరి 1997 నుండి ఇంటెలిజెన్స్ విభాగంలోకి మారారు. పలువురు ఉద్యోగులు భానోజీరావును పూలమాలలతో సత్కరించారు.



గుడిమల్లం ఆలయం యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

## గుడిమల్లం అలయ యూట్యూబ్ ఛానల్ ప్రారంభం

శ్రీకాళహస్తి, డిసెంబరు 31 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని కొండ కోనల్లో జలపాతాల మధ్య వెలసిన దివ్యక్షేత్రం గుడిమల్లం. ఈ ఆలయాన్ని ప్రస్తుతం పురావస్తుశాఖ పర్యవేక్షణలో సాగుతుంది. ఈ ఆలయానికి సంబంధించి బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ 'యూట్యూబ్ చానల్‌ను' ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిమల్లంలో ఉన్న పరశురామేశ్వరుని ఆలయం భారతదేశంలోనే అత్యుత్తమమైనదని, శివాలయాల్లో ప్రసిద్ది చెందిన అతి పురాతనమైన ఆలయమని వివరించారు. ఆలయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వంతో పాటు దాతలు ముందుకు వచ్చి భక్తులకు బస సదుపాయాలు, మధ్యాహ్నం భోజన వసతుల కల్పనకు నిత్యాన్నదాన సత్రాన్ని నిర్మించుటకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. ఆలయానికి విస్తృత ప్రచారం నిర్వహించుటకు యూట్యూబ్ చానల్‌ను ఏర్పాటు చేసుకోవటం అభినందనీయం అన్నారు. శ్రీకాళహస్తి, తిరుపతి పుణ్యక్షేత్రాల చెంత ఉన్న గుడిమల్లం ఆలయాన్ని అభివృద్ది పరచుటకు రాష్ట్ర పర్యాటక శాఖ తమ బస్సులను నడుపుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, ఆలయ చైర్మన్ గిరినాయుడు, ఇఓ రామచంద్రారెడ్డి, తహశీల్దార్ భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు నాయుడు, ధనుంజయులు నాయుడు, వేమూరి బాలాజి, కమిటి సభ్యుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టెంపో డ్రైవర్ సజీవదహనం


• రంగారెడ్డిపల్లిలో రోడ్డు ప్రమాదం • వాహన యజమానికి గాయాలు

• ప్రకాశం జిల్లా రాచర్ల మండలం రంగారెడ్డిపల్లి వద్ద ఘటన



రాచర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త: ప్రకాశం జిల్లా రాచర్ల మండలం రంగారెడ్డి పల్లి గ్రామ సమీపంలోని నంద్యాల- ఒంగోలు జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ఎర్రిస్వామి(50) సజీవ దహనం కాగా డ్రైవర్ ప్రక్క ఉన్న వాహన యజమాని కన్నంపల్లి జయరామిరెడ్డికి గాయాలయ్యాయి. ముందున్న వాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రమాద తీరును బట్టి తెలుస్తుంది. వివరాల్లోకి వెళితే ఎపి02 టిహెచ్ 4111 నంబర్ గల వాహనం జీడిపప్పు లోడుతో తుని నుండి అనంతపురం వెళ్తున్నది. బుధవారం తెల్లవారుజామున 5:45గంటల ప్రాంతంలో రాచర్ల మండలం రంగారెడ్డిపల్లి సమీపంలోకి రాగానే డ్రైవర్ నిద్ర మత్తు కారణం లేదా ప్రమాదవశాత్తు ముందున్న, లేదా వెళ్తున్న వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ సంఘటనలో డ్రైవర్ వాహన క్యాబిన్‌లో స్టీరింగ్, సీట్ మధ్యలో ఇరుక్కుపోయి బయటపడే వీలు లేకపోవడంతో సజీవ దహనమయ్యాడు. డ్రైవర్ ప్రక్కన ఉన్న వాహన యజమాని స్వల్ప గాయాలతో బయటపడగా 108 వాహనం ద్వారా అతనిని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సిఐ పి చంద్రశేఖర రావు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని దగ్ధమవుతున్న వాహనం మంటలను ఆర్పివేశారు. రాచర్ల ఎస్ఐ పి కోటేశ్వరరావు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఏర్పాటుచేసి, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని యడవల్లి వీఆర్వో ఎస్ రంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## వక్ఫ్‌బోర్డు సమావేశం... ముతావలీల నియామకం



విజయవాడ (గన్నవరం), డిసెంబరు 31 ప్రభాతవార్త: వక్ఫ్‌బోర్డు సమావేశంలో పలు మేనేజింగ్ కమిటీలు, ముతావల్లిలను నియమించారు. వక్ఫ్‌బోర్డు 11వ సమావేశం బుధవారం విజయవాడ కాళేశ్వరావు మార్కెట్‌లోని ఏపివక్ఫ్‌బోర్డు కార్యాలయంలో చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా అజెండాలోని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. 28జిల్లాల ఇన్స్‌పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్‌లతో జిల్లాల, శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న పనులు, ఫిర్యాదులు, పాత ఉత్తర్వుల అమలుపై చర్చించారు. మెమొలు క్లియర్ చేయటంపై జరుగుతున్న ఆలస్యంపై చైర్మన్ అధికారులను వివరణ కోరారు. ఫేస్-1 ఉమీద్ పోర్టల్ నమోదు 100శాతం పూర్తిచేసినందుకు ఇన్స్‌పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్‌లను అభినందించారు. ఈస్ఫూర్తితో ఫేస్-2 నమోదును సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. పెండింగ్ పనుల్లో నిర్లక్ష్యం వీడి పనులను వేగవంతం చేయాలని, నిర్ధిష్టగడువు నిర్దేశించుకుని పనులు పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బోర్డుసభ్యులు ఎమ్మెల్సీ రూహుల్లా, ఎమ్మెల్యే మొహమద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్‌బేగ్, ఆఫియా, ముక్రం హుస్సేన్, బేపారి జాకిర్ అహ్మద్, సీఈఓ మొహమద్ ఆలీ, వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.



## బర్డ్ ఆస్పత్రిలో త్వరలో వైద్యులు భర్తీ

### మోకాలిమార్పిడి శస్త్రచికిత్సల రోగులకు చెన్నై ట్రస్ట్ ఉదారత

తిరుమల, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: దక్షిణ భారతదేశంలోనే పేరెన్నికగన్న ప్రముఖ ఆర్థో ఆస్పత్రి టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రిలో ఖాళీలను భర్తీచేయడానికి టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు ఆదేశించారు. ఇప్పటికే అవసరమైన వైద్యుల నియామకం, ఖాళీల భర్తీపై మరింతమంది డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది నియామకం కానున్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులు కలిగిఉండి, మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకుంటున్న రోగులలో ఏటా వందమంది నుండి 150మంది రోగులకు అయ్యే పూర్తి ఖర్చును భరించడానికి చెన్నైకి చెందిన గువీ హెల్త్‌కేర్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలను వినియోంచుకోవడంపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. బుధవారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, టిటిడి బోర్డు సభ్యులు జానకిదేవి, నరేశ్‌కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

1-1P□g7exHMNWJQE 11_1-1P□g7exHMNWJQE.qxd 31/Dec/25 11:49 PM Page 1





శ్రీవాసుదేవానంద సరస్వతి జీకి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## దుర్గమ్మవారి సేవలో శ్రీవాసుదేవానంద సరస్వతి జీ

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 31 ప్రభాతవార్త: శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లోని ముఖ్యమైన ధర్మకర్తలలో ఒకరైన పూజ్య శ్రీ స్వామి వాసుదేవానంద సరస్వతి జీ మహారాజ్ (ప్రయాగ్‌రాజ్) బుధవారం దుర్గమ్మవారి దర్శనానికి రాగా ఆయనకు దేవస్థానం అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. స్వామిజీ శ్రీఅమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**దుర్గమ్మవారి ఆలయానికి విరాళాలు:**

దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి బెంగళూరుకు చెందిన మద్దూరి శ్రీనివాసరావు, వీర వెంకట శ్రీ లక్ష్మి ్మ దంపతులు, వారి పిల్లలు సాన్వి, షైవి రూ. 1 లక్ష విరాళం అందించారు. విశాఖపట్నంకు చెందిన వంగపండు తిరుపతి, సత్యవతి దంపతులు శ్రీ కనకదుర్గ దేవస్థానం డెవలప్‌మెంటల్ ట్రస్ట్ పథకం కింద ఆలయానికి రూ. 1,00,116/ విరాళంగా ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణకు అందించారు. ఆలయ అర్చకులు, అధికారులు దాతలకు అమ్మవారి శేషవస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు.

## కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

### వైసిపి ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని, నేరాలు పెరిగాయని వైసిపి ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని తెలిపారు. బాధిత మహిళలకు వైసిపి అండగా ఉంటుందని పేర్కొన్నారు. శాంతిభద్రతల్లో జాతీయ స్థాయిలో రాష్ట్రం అట్టడుగున ఉందన్నారు. శాంతిభద్రతల వైఫల్యంపై సిఎం చంద్రబాబుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా లేఖ రాశారని, కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు స్వయంగా తెలిపారని వివరించారు. జగన్ హయాంలో దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటుచేసి మహిళలకు అండగా ఉన్నామన్నారు. ఇక యాప్ పేరుతో సచివాలయ ఉద్యోగులను వేధించడం సరికాదని, వాట్సాప్ గవర్నెన్స్ ఫెయిలైతే ఆ నెపం సచివాలయ ఉద్యోగులపై పెడితే ఎలాగని వైసిపి ఉద్యోగుల విభాగం నాయకులు చంద్రశేఖరరెడ్డి విమర్శించారు. మనమిత్ర యాప్ పేరుతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ సేవలను 68 శాతం మంది ప్రజలు ఉపయోగించడం లేదని ప్రభుత్వ సర్వేలో వెల్లడైందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన వలంటీర్ల వ్యవస్థ బాగుందని అన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజలపై బలంగా రుద్దారన్నారు.

**ప్రసాదంలో నత్త ఉందన్న వారిపై కేసు: నాగార్జున యాదవ్**

సింహాచలం ఆలయంలోని పులిహోరలో నత్త వచ్చిందని ఫిర్యాదు చేసిన వ్యక్తిపైనే కేసు నమోదు చేశారని వైసిపి అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ అన్నారు. పులిహోరలో నత్త ఉందని యాత్రికులు ఫిర్యాదు చేస్తే ప్రసాదాన్ని లాక్కుని దిక్కున్నచోట చెప్పుకోవాలన్నారని, సోషల్ మీడియాలో పెడితే వారిపై అన్యాయంగా కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పవర్ చాలా కీలకం

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్
- ఎపి పవర్ యుటిలిటీస్ డైరీ 2026 ఆవిష్కరణ

విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: అన్ని రంగాల్లోకన్న విద్యుత్తూ రంగం చాలా కీలకమైనదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయా నంద్ అన్నారు. 24 గంటలూ విద్యుత్తూ సరఫరా చేయడం అనేది మన లక్ష్యమన్నారు.ఏపీ పవర్ యుటిలిటీస్ డైరీ 2026 ఆవిష్కరణ, ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ 6వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కె.విజయానంద్ పాల్గొన్నారు. విజయానంద్ మాట్లాడుతూ అన్ని రంగాల్లోకన్న విద్యుత్తూ రంగం చాలా కీలకమైనదని 24 గంటలూ విద్యుత్తూ సరఫరా చేయడం అనేది మన లక్ష్యమన్నారు. నాణ్యతతో కూడిన విద్యుత్ నిరంతర సరఫరాతో ప్రజల్లో సంతృప్తి స్థాయి ప్రభుత్వంపై గౌరవం పెరుగుతాయన్నారు. విద్యుత్ రంగ సెక్టార్ లో అనేక అంశాలు ఇమిడి ఉన్నాయన్నారు. దేశంలో సాంకేతికతను వినియోగించుకునే సంస్థల్లో విద్యుత్ రంగ సంస్థ కూడా ఒకటన్నారు. విద్యుత్ సరఫరాలో తక్కువ స్థాయిలో అనగా 9.6 శాతం మాత్రమే విద్యుత్ లాస్‌తో సరఫరా చేసే రాష్ట్రంగా మనం గుర్తింపు పొందామన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని నాణ్యతను మెరుగు పరుస్తూ నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేలా మన సంస్థ చర్యలు తీసుకుంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ ఆర్థిక సంస్థల సహకారంతో పూర్తి స్థాయిలో నూరు శాతం రాష్ట్రాన్ని విద్యుదీకరించుకున్నామన్నారు. కొండ ప్రాంతాలు గిరిజన ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో విద్యుత్ రంగం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విద్యుత్ శాఖలో క్రింది స్థాయి నుండి పై స్థాయి అధికారి వరకూ ప్రతీ ఒక్కరూ నిబద్దతతో విధులు నిర్వర్తించడం మనకు గర్వకారణం అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో విద్యుత్ రంగ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రి ఫేస్ విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ రంగానికి ఉచితంగా 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి యూనిట్ కాస్ట్ 4 రూపాయల 60 పైసలు ఉండేలా అదేవిధంగా 2029 నాటికి కాస్ట్ అఫ్ పవర్ రూ.4 లక్ష్యంతో ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేయాలని సిఎస్ కె. విజయానంద్ అన్నారు. ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ఏపీ సీపీడీసీఎల్ ఆరవ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆధునిక సాంకేతికత వినియోగించుకొని విద్యుత్ సరఫరాలో లాస్ తగ్గిస్తూ మెరుగైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలు చేస్తూ సాంప్రదాయేతర వనరులు వినియోగంతో విద్యుత్ ఉత్పత్తి తదితర రంగాలపై దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి అధికారులు, సిబ్బంది సిద్దంగా ఉండాలని నాగలక్షి ్మ అన్నారు.



ఎపి పవర్ యుటిలిటీస్ డైరీ 2026 ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

నెడ్ క్యాప్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎంఎం కమలాకర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించుకున్న ఇంధన లక్ష్యాలను, ముఖ్యంగా సోలార్, విండ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాల్లో సాధించాల్సిన ప్రగతిని వివరించారు.. 2029 నాటికి నిర్దేశించుకున్న ఇంధన సామర్థ్య లక్ష్యాలను చేరుకోవడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.

ఏపీ సిపిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎపిసీపీఎల్ కంపెనీని ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి ఎంతో కష్టపడుతున్నారని రాబోయే కాలంలో కూడా ఇలాగే పని చేయాలన్నారు.. పీఎం సూర్యఘర్‌ను ప్రతి ఇంటిపైన ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయం కోసం కృషి చేస్తున్నామన్నారు. గతంలో 60 62 ఉన్న ప్రజాభిప్రాయం, డిసెంబర్ నాటికి 75 కి చేరింది. దీనిని 85కి తీసుకెళ్లడమే లక్ష ్యం అని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్, సరైన వోల్టేజ్ అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి సిబ్బంది కృషి చేయాలన్నారు.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలను అరికట్టి భద్రతా ప్రమాణాలను పాటించడంపై దృష్టి సారించా మన్నారు. రాష్ట్రాన్ని విద్యుత్ ప్రమాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడం, "100 సేఫ్టీ 0 యాక్సిడెంట్స్" అనే లక్ష్యాన్ని చేరుకోవడం మన విధి అన్నారు. విద్యుత్ ప్రమాదాల సంఖ్యను తగ్గించడానికి ప్రజల్లో అవగాహన కల్పించడం ఒక ఉద్యమంలా జరగాలన్నారు. ప్రతి ఇంట్లోనూ మెయిన్ డిస్ట్రిబ్యూషన్ బాక్స్‌లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇది షార్ట్ సర్క్యూట్, లీకేజ్ కరెంట్ మరియు ఫాల్ట్ వైరింగ్ వంటి సమస్యల నుండి రక్షణ ఇస్తుందని విజయలక్ష్మి అన్నారు.

జేఎండి (హెచ్‌ఆర్‌డి) జేఎండి (విజిలెన్స్) సూర్యసాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ గత ఏడాది సుమారు 130 కిలోమీటర్ల సర్క్యూట్ లైన్లను మరియు 1200 మెగా వాట్ల అదనపు ట్రాన్స్మిషన్ సామర్థ్యాన్ని జోడించడం జరిగిందన్నారు. డిస్కామ్ల పరిధిలో కొత్తగా 27 సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. గత ఏడాది దాదాపు 80,000 మిలియన్ యూనిట్ల విద్యుత్తును సరఫరా చేయగా, గరిష్ట డిమాండ్ 13,120 మెగావాట్లకు చేరుకుందన్నారు. రాష్ట్ర విద్యుత్ సామర్థంలో సుమారు 40 వాటా సోలార్ మరియు విండ్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులదే అని సూర్య సాయి ప్రవీణ్ చంద్ అన్నారు. అనంతరం విద్యుత్ రంగ సంస్థలకు చెందిన 2026 నూతన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐ పృథ్వీతేజ్, సిజియంలు, జియంలు, సిఇలు, ఎస్ఇలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# సీనియర్ రెసిడెంట్లుగా 784 మంది స్పెషలిస్టులకు పోస్టింగులు

- మానవ జోక్యానికి చెక్
- ఆన్‌లైన్ కౌన్సెలింగ్ విధానంలో పిజి వైద్యులకు ఆటోమేటిక్‌గా ఉత్తర్వులు
- 6 నెలల అనంతరం మరో ఆస్పత్రిలో విధులు
- మార్కుల ప్రాతిపదికన పారదర్శకంగా పోస్టింగులు
- వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపిలోని సెకండరీ/ టీచింగ్ ఆసుపత్రుల్లో సీనియర్ రెసిడెంట్‌గా ఏడాదిపాటు పనిచేసేలా పీజీ మెడికల్ వైద్యులకు పోస్టింగులు ఇచ్చినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడ్నిచారు. మానవ ప్రమేయం లేకుండా ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ద్వారా మొత్తం 23 డిపార్ట్మెంట్లలో పోస్టింగులు ఇచ్చినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోస్టింగులు పొందిన వైద్యులు జనవరి 5వ తేదీలోగా సదరు ఆసుపత్రుల్లో విధుల్లో జాయిన్ కావాలని స్పష్టం చేసారు. 202223 విద్యా సంవత్సరంలో రాష్ట్ర కన్వీనర్ కోటాలో, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలలో ప్రవేశాలు పొంది, పీజీ పూర్తిచేసిన వైద్యులు ఏడాదిపాటు తప్పనిసరిగా ప్రాంతీయ, సామాజిక, జిల్లా, బోధనాసుపత్రుల్లో పనిచేసే విధానం అమల్లోకి వచ్చింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ గత వారం జారీచేసిన నోటిఫికేషన్ అనుసరించి కన్వీనర్ కోటాలో 784 మంది ప్రవేశాలు పొందారు. వీరిలో 8 మంది మినహా మిగిలిన వారు ఆప్షన్లు ఇచ్చారు. వీరిలో 348



మందికి (13 డిపార్ట్మెంట్‌లు) జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనిక్, పిడియాట్రిక్, ఇతర స్పెషాలిటీల్లో పనిచేసేలా సెకండరీ (సీహెచ్‌సీ, ఏరియా, డిస్ట్రిక్ట్) ఆసుపత్రుల్లో పోస్టింగులు ఇచ్చారు. మిగిలిన వారిని బోధనాసుపత్రులకు కేటాయించారు. ప్రతి వైద్యుడు 6 నెలలపాటు ఒక బోధనాసుపత్రి, మరో 6 నెలలపాటు సెకండరీ అనుపత్రిలో పనిచేయాల్సి ఉంటుందని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు వెల్లడించారు. ప్రస్తుతం వైద్యులకు అందజేసిన పోస్టింగు ఉత్తర్వుల్లోనే 6నెలల అనంతరం ఏ ఆసుపత్రిలో పనిచేయాలో కూడా స్పష్టంగా తెలిపినట్లు పేర్కొన్నారు. నాన్ క్లినికల్ (ఆరు బ్రాంచ్‌లు) వైద్యులు బోధనాసుపత్రుల్లోనే పనిచేయాలి. అలాగే రేడియోషన్ ఆ్నకాలాజీ వంటి బ్రాంచెస్ వారికీ కూడా టీచింగ్ ఆసుపత్రులోనే పోస్టింగులిచ్చారు.

మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఎంబీబీఎస్, పీజీ, ఇతర ప్రవేశాల్లో అనుసరించిన ఆన్లైన్ కౌన్సెలింగ్ విధానాన్నే సీనియర్ రెసిడెంట్స్‌కు పోస్టింగులు ఇవ్వడంలోనూ అనుసరించినట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ తెలిపారు. పీజీ వైద్య విద్య పరీక్షల్లో సాధించిన మార్కుల ప్రతిపాదికన ప్రాధాన్యతా క్రమంలో పోస్టింగులు ఇచ్చామన్నారు. పారదర్శకగా ఈ ప్రక్రియ జరిగిందని పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌లో పాల్గొనని వారికి ఒరిజనల్ డిగ్రీ పట్టాల జారీ జరగదని, లేదంటే జరిమానా కింద రూ.40 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశాను. 784 మందిలో 8 మంది ఆప్షన్లు ఇవ్వలేదని చెప్పారు. నిబంధనల ప్రకారం వీరికి కూడా పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిపారు. పీజీ వైద్య విద్య పూర్తిచేసిన వారు 18 నెలల్లోగా ఏడాదిపాటు ప్రభుత్వ సర్వీసులో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.

## రాజస్థాన్ ఓపియం స్మగ్లర్ల బెయిల్ రద్దు

**హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో అమాయకులను మాదకద్రవ్యాల వ్యసనపరులుగానూ, చిన్నపాటి స్మగ్లర్లుగా మార్చి లక్షల రూపాయలు సంపాదిస్తున్న రాజస్తాన్‌కు చెందిన ముగ్గురు ఓపియం స్మగ్లర్లకు నాంపల్లి కోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను హైకోర్టులో ఈగల్ పోలీసు లు రద్దు చేయించారు. దీనికి సంబంధించిన వివరాలను ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్యా బుధవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జాలోర్‌కు చెందిన సావ్‌లారాం బిష్ణోయ్, హాపురాం బిష్ణోయ్, లాలారాం బిష్ణోయ్‌లు ఈ ఏడాది జూలై నెలలో రాజస్తాన్ నుంచి భారీగా ఓపియం తె స్తూ ఈగల్ పోలీసులకు హైదరాబాద్‌లో పట్టుబడ్డారు. వీరిని అరెస్టు చేసి విచారించగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. అమాయకులను ఓ పియం వ్యసనప రులుగా వీరు మారుస్తున్నట్లు తేలింది. శృంగార సామర్థ్యం పెంచేందుకు ఓపియం వాడాలని యువతను పాడు చేస్తున్నట్లు తేలింది, ఓపియంకు అలవాటుపడిన వారు ఆ తరువాత శారీరకంగా బలహీనంగా మారి అనా రోగ్యం పాలై చివరకు చనిపోతున్నట్లు తేలింది. ఈ ముగ్గురి కారణంగా అనేక మంది వ్యసనపరులుగా మారగా కొందరు స్మగ్లర్లుగా మారారు. వీరిని చంచల్‌గూడ జైలులో నిర్బంధించగా నాంపల్లి కోర్టు వీరికి ఇ టీవలే బెయిల్ ఇచ్చింది. కాగా బెయిల్‌పై బయటకు వచ్చిన నిందితులు మళ్లీ ఇదే దందాను మొదలు పెట్టడంతో నాంపల్లి కోర్టు నిర్ణయాన్ని ఈగల్ పోలీసులు హైకోర్టులో సవాల్ చేసి ముగ్గురి బెయిల్‌ను తాజాగా రద్దు చేయించారు. అనంతరం ముగ్గురిని మళ్లీ అరెస్టు చేసి జైలుకు తరలించారు.

## మహారాష్ట్ర డిజిపిగా సదానంద్ దాతే

### ముంబయి ఉగ్రదాడుల ఏరివేత హీరోకు అత్యున్నత పదవి



**ముంబయి, డిసెంబరు 31:** మహారాష్ట్ర కొత్త డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి, 26/11 ముంబై ఉగ్రదాడుల హీరో సదానంద్ వసంత్ దాతే నియమితులయ్యారు. ప్రస్తుత డిజిపి రష్మీ శుక్లా జనవరి 3న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, ఆమె స్థానంలో దాతేను నియ మిస్తూ మహారాష్ట్ర హోం శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, ఆయన రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారు. 1990 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన సదానంద్ దాతే, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తూ ఇటీవలే మహారాష్ట్ర కేడర్‌కు తిరిగి వచ్చారు. 2008 నవంబర్ 26న ముంబైపై ఉగ్రవాదులు దాడి చేసినప్పుడు, అప్పటి అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా ఉన్న దాతే చూపిన ధైర్యసాహసాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయి. కామా అండ్ అల్బెస్ ఆసు పత్రిలో ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, అబు ఇస్మాయిల్‌లతో ఆయన ముఖాముఖి తలపడ్డారు. ఈ క్రమంలో ఉగ్ర వాదులు విసిరిన గ్రెనేడ్ పేలడంతో తీవ్రంగా గాయ పడినప్పటికీ, ఆయన వెనక్కి తగ్గకుండా పోరాటం కొనసాగించారు. ఆయన సాహసానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి శౌర్య పతకంతో సత్కరించింది. సదానంద్ దాతే తన కెరీర్‌లో అనేక కీలక పదవులను సమర్థవంతంగా నిర్వహించారు. మహారాష్ట్ర ఏటీఎస్ చీఫ్‌గా, ముంబై జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్, క్రైమ్ బ్రాంచ్‌లోనూ పని చేశారు. మీరాభయం దర్, వసాయి విరార్ (ఎంబీవీవీ) పోలీస్ కమిషనరేట్‌కు తొలి కమిషనర్‌గా కూడా ఆయనే వ్యవహరించారు. కేంద్ర సర్వీసుల్లో భాగంగా సీబీఐలో డీఐజీగా, సీఆర్పీఎఫ్‌లో ఐజీగా కూడా సేవలం దించారు. విద్యాపరంగా కూడా ఆయన ఉన్నత అర్హతలు కలిగి ఉన్నారు. పుణే యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందడమే కాకుండా, క్వాలిఫైడ్ కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్‌గా కూడా గుర్తింపు పొందారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఎంప్యానెల్‌మెంట్ కమిటీ సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన నియా మకాన్ని ఖరారు చేసింది. జనవరి 3న బాధ్యతలు స్వీకరించ నున్న సదానంద్ దాతే, సుమారు 2 లక్షల మంది సిబ్బంది ఉన్న మహారాష్ట్ర పోలీస్ దళానికి నేతృత్వం వహించనున్నారు.

# జనవరి 10, 11 తేదీలలో ఫ్లెమింగో ఫెస్టివల్

- అత్యంత ప్రజారంజకంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- పండుగ వాతావరణంలో చేపడుతాం
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ





సూళ్లూరుపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త: జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్-2026ను అత్యంత ప్రజారంజకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సూళ్లూరుపేటలోని స్థానిక టీవీ ఆర్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఫ్లెమింగో ఫెస్టివల్-2026 నిర్వహణపై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జూ క్యూరేటర్ సెల్వం, సూళ్లూరుపేట శ్రీకాళహస్తి ఆర్‌డిఓలు కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి,పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్, డిఎస్పీలతో కలిసి కోఆర్డినేషన్ మీటింగును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ... జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్-2026ను విన్నూతంగా అందరిని ఆకర్షించేలా, ప్రజారంజకంగా నిర్వహించాలన్నారు. ఈ ఫెస్టివల్ నిర్వహణపై ప్రత్యేక ఫ్లెమింగ్ ఫెస్టివల్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం మూడు రోజులపాటు ఫ్లెమింగ్ ఫెస్టివల్ ని జరుపుకోవడం జరిగిందని ఈ సంవత్సరం రెండు రోజులు పాటు ఏడు ప్రాంతాలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సూళ్లూరుపేట, నేలపట్టు, బి వి పాల్యం, అటకానితిప్ప, ఇరుకుం ఐలాండ్, శ్రీ సిటీ, ఉబ్బల మడుగు జలపాతం తదితర ప్రాంతాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముఖ్య వేదిక ఉంటుందని, వివిధ స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ చాలా పెద్ద కార్యక్రమని, అందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా చేపట్టాలన్నారు. గత సంవత్సరం ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతం చేయడం జరిగిందని ఈ సంవత్సరం కూడా రాజకీయ నాయకులు, మీడియా సహకారంతో విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందుకు తగిన విధంగా అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. బీవి పాలెంలో అడ్వెంచర్ ఈవెంట్స్, ఏరో స్పోర్ట్స్, హార్ట్ ఎయిర్ బెలూన్స్ ప్లాన్ చేస్తున్నామన్నారు.ఇరుకం నందు బోటింగ్ ఏర్పాటుతో పాటు లైఫ్ జాకెట్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ పర్యాటక ప్రాంతాలలో అవసరమైనరోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని అటకాని తిప్ప పర్యాటక ప్రాంతం వద్ద వ్యూ పాయింట్స్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు.


ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పండుగ వాతావరణంలో చేపడుతామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. గతంలో నిర్వహించిన ఉత్సవాన్ని అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని అదే రీతిలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను అధికారులందరూ అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విజయవంతం చేయాలన్నారు. నేలపట్టు, బీవీ పాలెం వద్ద మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడు బ్యాంకుల్లో 13.40 కోట్లు

### పైరసీ లావాదేవీల్లో ఐబొమ్మరవి సంపాదన

### ఇంకా బహిర్గతంకాని పలు వివరాలు

### 12 రోజులు విచారణ జరిపిన పోలీసులు





**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవి మూడవ దఫా కస్టడీ విచారణ కు సంబంధించిన రిమాండు రిపోర్టులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. 12 రోజుల పాటు ఇతన్ని పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించి సినీ పైరసీకి సంబంధించి కీలక విషయాలను వెలుగులో కి తేవడం తెలిసిందే. దీనిపై సైబర్ క్రైం పోలీసులు బుధవారం నాంపల్లి కోర్టులో రిమాండు రిపోర్టును సమర్పించారు. సినిమా పైరసీ కోసం రవి రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను కొన్నాడని ఇందులో నార్మల్ దానికి 100డాలర్లు, హెచ్‌డి ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడని పోలీసుల రిమాండు రిపోర్టులో వుంది. ఈ సందర్భంగా జరిగిన లావాదేవీలలో సంపాదించిన డబ్బులను దాచుకునేందుకు రవి మొత్తం ఏడు బ్యాంకు ఖాతాలను వాడినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో మొత్తం 13.40 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు తేలిందని పోలీసుల రిమాండు రిపోర్టులో వుంది. దీంతో పాటు పైరసీ సినిమాలను బెట్టింగ్ యాప్‌లో ప్రమోట్ చేసినందుకు మరో 1.78 కోట్ల రూపాయలను రవి సంపాదించాడని పోలీసులు రిమాండు రిపోర్టులో తెలిపారు. ఇలా సంపాదించిన సొమ్ము నుంచి 90 లక్షల రూపాయలను రవి తన సోదరి చంద్రికకు పంపినట్లు పోలీసులు తేల్చారు. కాగా ఈ నగదు లావాదేవీలన్నీ రవి డాలర్ల రూపంలోనే జరిపినట్లు పోలీసుల విచారణలో తేలింది. తన స్నేహితుడు రాకేష్ ద్వారా ట్రెడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్ పైరసా నిర్వహించి వీటి ద్వారా సంపాదించిన సొమ్మును రవి తన జల్సా జీవితానికి వాడినట్లు పోలీసులు తేల్చా రు. సైబరాబాద్ పరిధిలోని కూకట్‌పల్లిలోనే రవి తన కార్యాలయం నడిపినట్లు పోలీసుల విచా రణలో తేలింది. విదేశాలలో కరేబియన్ దీవులు, నెథర్లాండ్స్‌లో కార్యాలయాలు నిర్వహించాడు. అక్రమాల ద్వారా సంపాదించిన సొమ్ములో పది కోట్ల రూపాయలను రవి జల్సాగా జీవిం చేం దుకు ఖర్చు చేసినట్లు తేలింది. ఖరీదైన పబ్‌లు, ఫైవ్ స్టార్ హోటళ్లలో పార్టీలు చేసుకునేవాడని పోలీసు లు తేల్చారు. రవి ఖాతాలలో ప్రస్తుతం మూడు కోట్ల రూపాయలు వున్నాయని, వీటిని జప్తు చేసినట్లు పోలీసులు కోర్టుకు తెలిపారు.

## 'నా అన్వేషణ' యూట్యూబ్ ఛానెల్‌పై కేసు నమోదు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాత వార్త:** నా అన్వేషణ యూ ట్యూబ్ ఛానెల్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం సోషల్ మీడియా ద్వారా నా అన్వేషణ యూ ట్యూబ్ ఛానెల్ మత విద్వేషాలను రెచ్చగొడుతున్న ఆరోపణలపై సినీనటి కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నా అన్వేషణ పేరుతో కొనసాగుతున్న యూ ట్యూబ్ ఛానెల్ ద్వారా నిందితుడు అన్వేష్ హిందూ సమాజం, హిందూ మతం, దేవతలు, సంప్రదాయాలపై దూషణాత్మక, అభ్యంతరకర, రెచ్చగొట్టే వ్యాక్యలు చేస్తూ వీడియోలు అప్‌లోడ్ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. హిందూ సంప్రదాయాలను అవమానించడం, పురాణాలను వక్రీకరించడం, మత విద్వేషాలను పెంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

1-01 pg10exH 12 ONG_1-01 pg10exH.qxd 31/Dec/25 10:39 PM Page 1



## మహిళల ఫుట్‌బాల్ లీగ్‌లో
# సెసాపై ఈస్ట్ బెంగాల్ విక్టరీ

**న్యూఢిల్లీ:** భారత మహిళల లీగ్ (ఐడబ్ల్యూఎల్)లో భారత్ మహిళల ఫుట్‌బాట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ ప్లేయర్ గగులోత్ సౌమ్యతో పాటు, ఫాజిలా ఇక్వాపుట్ విజృంభించి హ్యాట్రిక్ సాధించారు. లీగ్‌లో ఈస్ట్ బెంగాల్ తరపున ఆడుతున్న సౌమ్య, ఫాజిలా కూడా హ్యాట్రిక్ గోల్స్ కొట్టడంతో భారత్ మహిళల లీగ్‌లో ఈస్ట్ బెంగాల్ రికార్డు విజయం ఖాతాలో వేసుకుంది. ఈ లీగ్‌లో భాగంగా నాలుగో రౌండ్ మ్యాచ్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టు 9-0 గోల్స్ తేడాతో సెసా ఫుట్‌బాల్ అకాడమీపై విజయం సాధించింది. సౌమ్య (65వ నిముషం, 54,86) మూడు గోల్స్‌తో సత్తా చాటగా, ఫాజిలా ఇక్వాపుట్ (9, 22, 25, 72) నాలుగు గోల్స్‌తో దుమ్ము రేపింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఈస్ట్ బెంగాల్ జట్టు తమ స్థాయిని ప్రదర్శిస్తూ ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. మ్యాచ్ ఆరంభమైన ఆరో నిముషంలోనే సుష్మిత ప్రత్యర్థి పోస్ట్‌పై దాడి చేయగా, అక్కడున్న గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టించి గోల్ చేసి బెంగాల్ ఖాతా తెరచింది. మరో మూడు నిముషాల తర్వాత సుష్మిత ఇచ్చిన పాస్‌ను షాజిలా మరో గోల్‌తో జట్టు స్కోరును రెట్టింపు చేసింది. ఇక్కడ నుండి బెంగాల్ పదే పదే దాడులతో రెచ్చిపోగా వాటిని అడ్డుకోవడంతో సెసా జట్టు విఫలమైంది. ఈ క్రమంలో మూడు నిముషాల వ్యవధిలో మరో 2 గోల్స్ కొట్టిన ఫాజిలా హ్యాట్రిక్ పూర్తి చేసుకోగా, సులాజన రౌల్, రెస్టి చెరో గోల్ సాధించారు. దీంతో హాఫ్ టైమ్ ముగిసే సరికి బెంగాల్ 6-0తో స్పష్టమైన ఆధిక్యం సాధించింది. ద్వితీయార్ధంలో సౌమ్య మరో 2 గోల్స్, ఫాజిలా మరో గోల్ చేసింది. దీంతో ఈస్ట్ బెంగాల్ భారీ విజయాన్ని చవిచూసింది.



## పురుషుల హాకీ
## ఛాంపియన్‌గా పంజాబ్



**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా-2025 రౌండ్‌గ్లాస్ పంజాబ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో, రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్ అకాడమీ ఎస్‌జిపిసి హాకీ అకాడమీపై 4-0 తేడాతో నిర్ణయాత్మక విజయం సాధించి టైటిల్‌ను గెలుచుకుంది, సుఖ్‌ప్రీత్ సింగ్ (27వ నిముషంలో), జర్మాన్ సింగ్ (35), సుఖ్‌మన్‌ప్రీత్ సింగ్ (51), మరియు అమన్‌దీప్ (56) గోల్స్ చేసి తమ ఛాంపియన్‌షిప్‌ను ఖాయం చేసుకున్నారు. మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో, నామ్‌ధారి 11 జట్టు ఘుమన్‌హెరా రైజర్స్ అకాడమీపై 7-0 తేడాతో ఘన విజయం సాధించింది. బిహారా సింగ్ (23), (52) రెండుసార్లు గోల్స్ చేశాడు, మరియు గురుదయాల్ సింగ్ కూడా (30) మరియు (58) రెండు గోల్స్ చేశాడు. విక్రమ్ (26),నిఖిల్ (41), సెహాజ్‌ప్రీత్ సింగ్ (53) ఒక్కొక్క గోల్ చేశారు. అంతకు ముందు పంజాబ్ మరియు ఎస్‌జిపిసి హాకీ క్లబ్ 3వ హాకీ ఇండియా జోన్స్ ఎ, బి జోన్ల సెమీఫైనల్ మ్యాచ్‌లను గెలుచుకుని ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మొదటి సెమీఫైనల్లో పంజాబ్ ఘుమన్‌హెరా రైజర్స్ అకాడమీపై 8-1 స్కోరుతో విజయం సాధించింది. ప్రిన్స్ సింగ్ (7, 58) రెండుసార్లు. అమన్‌దీప్ (11, 47) రెండుసార్లు గోల్స్ చేశారు. జర్మాన్ సింగ్ (25, 59) బ్రేస్ సాధించాడు. వరేందర్ సింగ్ 2 నిమిషాల్లోనే స్కోరింగ్‌ను ప్రారంభించగా, ఉత్కర్ష్ 13 నిమిషాల్లో ఒక గోల్ చేశాడు. హితేష్ కటారియా రైజర్స్‌కి (47) ఏకైక గోల్ చేశాడు. రెండవ సెమీఫైనల్‌లో, ఎస్‌జిపిసి నామ్‌ధారి 2-1 తేడాతో విజయం సాధించింది.

## 2025 ప్రపంచ క్రీడల్లో..
# మహిళల ఆధిపత్యం

### భారత్ అథ్లెట్లదే రాజ్యం



**న్యూఢిల్లీ:** భారత మహిళా అథ్లెట్లు ప్రపంచ క్రీడా రంగాలను జయించిన సంవత్సరంగా 2025 నిలిచింది. భారత మహిళా అథ్లెట్లు కేవలం కేవలం అగ్రస్థానంలో రాణించి పతకాలు గెలవడమే మాత్రమే కాదు చెస్, ప్రపంచ ఛాంపియన్ బాక్సర్ల నుండి అంధ క్రికెటర్లు, స్కీయర్లు, ఐస్ హాకీ ఆటగాళ్ళు, కబడ్డీ డిఫెండర్లు, వికలాంగ ఆర్చర్లు మరియు ప్రాథమిక గుర్తింపు కోసం ఇప్పటికీ పోరాడుతున్న ఫుట్‌బాల్ క్రీడాకారుల వరకు వివిధ రంగాలలో ఇది ప్రత్యేకంగా నిలిచింది. దివ్య దేశ్‌ముఖ్ 2025 ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. 15వ సీడ్‌గా టోర్నమెంట్‌లోకి ప్రవేశించిన దివ్య ప్రపంచంలోని అత్యంత అనుభవజ్ఞులైన క్రీడాకారిణులను మట్టికరిపించింది. అలాగే నవంబర్ 23న, భారత మహిళా అంధుల క్రికెట్ జట్టు తొలి మహిళల టి20 అంధుల క్రికెట్ ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. శ్రీలంక, అమెరికా, పాకిస్తాన్, ఆస్ట్రేలియా ఓడించిన భారత్ ఫైనల్‌లో నేపాల్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తుచేసి టోర్నమెంట్‌ను అజేయంగా ముగించింది. ఇక దశాబ్దాలుగా, ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ భారత క్రికెట్ కథలో కనిపించని అంశంగా ఉంది. నవంబర్ 2న నవీ ముంబైలో అది మారిపోయింది. దక్షి ణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారి మహిళల వన్డే ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంది. భారతీయ మహిళలు బాక్సింగ్ రింగ్‌ను సొంతం చేసుకున్నప్పుడు 2025 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో, ప్రతి భారతీయ పతకాన్ని ఒక మహిళ గెలుచుకుంది. క్రొయేషియాలో జరిగిన ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో తొలిసారి ఆంటిమ్ పంగల్ మహిళల 53 కిలోల విభాగంలో 21 ఏళ్ల ఆమె కాంస్యం గెలుచుకుంది. ఛాంపియన్‌షిప్‌లలో ఇది భారతదేశానికి ఏకైక పతకం. మహిళల ఆసియా కప్‌లో భారత మహిళల ఐస్ హాకీ జట్టు మలేషియా, కిర్గియాజన్ వంటి జట్లను ఓడించి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. సౌత్ అమెరికా కప్‌లో భవాని 5 కి.మీ ఈవెంట్‌లో కాంస్యం సాధించి క్రాస్‌కంట్రీ స్కీయింగ్‌లో అంతర్జాతీయ పతకం గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా నిలిచింది. నవంబర్‌లో, చెన్నైకి చెందిన 23 ఏళ్ల అనుపమ రామచంద్రన్, ప్రపంచ స్నూకర్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న మొదటి భారతీయ మహిళగా నిలిచింది. ఢాకాలో జరిగిన మహిళల కబడ్డీ ప్రపంచ కప్ టైటిల్‌ను భారత మహిళలు విజయవంతంగా నిలబెట్టుకున్నారు. శీతల్ దేవితో వరల్డ్‌లోనే ప్రపంచ టైటిల్ గెలుచుకున్న తొలి మహిళా చేతులు లేని ఆర్చర్‌గా నిలిచింది.



## టెస్ట్‌ల్లో బుమ్రా నం.1

### టాప్ 10లో శుభ్‌మాన్ గిల్

**న్యూఢిల్లీ:** ఐసిసిటెస్ట్ ర్యాంకింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా నంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకోగా, బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో శుభ్‌మాన్ గిల్ టాప్ 10లోకి ప్రవేశించాడు. బుధవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఒక స్థానం మెరుగుపరుచుకుని కొత్త ప్రపంచ నంబర్ 2 టెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్ట్ సందర్భంగా రెండు ఇన్నింగ్స్‌లలో నలుగురు ఇంగ్లీష్ బ్యాటర్లను ఔట్ చేసిన ఎడమచేతి వాటం బౌలర్ 843 రేటింగ్ పాయింట్లను కలిగి ఉన్నాడు. భారత్‌కు చెందిన బుమ్రా ప్రపంచంలోనే అత్యుత్తమ టెస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. అహ్మదాబాద్‌కు చెందిన 32 ఏళ్ల ఈ ఫాస్ట్ బౌలర్ ర్యాంక్‌లో 879 రేటింగ్ పాయింట్లతో నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న యాషెస్ 2025-26 సిరీస్‌లో ఒకే ఒక టెస్ట్ ఆడిన పాట్ కమ్మిన్స్ రెండు స్థానాలు దిగజారి ఇప్పుడు 4వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌కు చెందిన గస్ అట్కిన్సన్ 4 స్థానాలు మెరుగుపరుచుకుని ఇప్పుడు 12వ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఐదు పరుగులతో మెల్‌బోర్న్‌లో ఇంగ్లాండ్ విజయానికి కారణమైన జోష్ టంగ్యూ 13 స్థానాలు ఎగబాకి 30వ స్థానానికి చేరుకున్నాడు. ఇక టెస్ట్ బ్యాట్స్‌మన్ ర్యాంకింగ్స్‌లో హ్యారీ బ్రూక్ మూడు స్థానాలు ఎగబాకి రెండవ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన స్టీవ్ స్మిత్ రెండు స్థానాలు దిగజారి ఐదవ స్థానంలో ఉన్నాడు. ఎంసిజి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలోనూ రాణించకపోవడంతో అలెక్స్ కారీ కూడా 4ర్యాంకులు దిగజారాడు. అయితే, కారీ ఓటమి భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్‌కు సహాయపడింది. అతను టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం ఎగబాకి 10వ స్థానానికి చేరుకున్నాడు.

## విజయ్ హజారే ట్రోఫీలో వరుస శతకాలతో పడిక్కల్, రుతురాజ్

**న్యూఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ-2025లో టీమిండియా యువ బ్యాటర్, కర్నాటక స్టార్ ప్లేయర్ దేవదత్ పడిక్కల్ భయంకరమైన ఫామ్‌లో ఉన్నాడు. నాలుగు మ్యాచ్‌లో 3 శతకాలతో శతక మోత మోగించాడు. బుధవారం పుదుచ్చేరితో జరిగిన మ్యాచ్‌లో 116 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 113 పరుగులు చేసిన అతను జార్ఖండ్ (147), కేరళపై (124) కూడా శతకాలు బాదాడు. తాజా శతకంతో లిస్ట్-ఏ క్రికెట్‌లో పడిక్కల్ శతకాల సంఖ్య 12కి చేరింది. పడిక్కల్ కేవలం ఇన్నింగ్స్‌లోనే 12 శతకాలు, 12 అర్థ శతకాలతో 80కి పైగా సగటుతో 2,300 పైచిలుకు పరుగులు చేశాడు. పుదుచ్చేరితో మ్యాచ్‌లో పడిక్కల్‌తో పాటు, కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (132) కూడా సెంచరీలతో చెలరేగడంతో తొలుత బ్యాటింగ్ చేసిన కర్నాటక నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 363 పరుగుల భారీ స్కోర్




చేసింది. కర్నాటక ఇన్నింగ్స్‌లో పడిక్కల్, మయాంక్ సెంచరీలకు కరుణ్ నాయర్ (62) మెరుపు అర్థ సెంచరీ కూడా తోడైంది. అలాగే బుధవారం నాటు జరిగిన మరో మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్, మహారాష్ట్ర స్టార్ ప్లేయర్ రుతురాజ్ గైక్వాడ్ (113 బంతుల్లో 124, 12 ఫోర్లు, 3 సిక్సులు) కూడా అద్భుత శతకంతో కదంతొక్కాడు. ఉత్తరాఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ ఈశతకం బాదాడు. జట్టు కష్టాల్లో ఉన్నపుపడు (50-3) రుతురాజ్ బ్యాట్ నుండి ఈ క్లాసిక్ సెంచరీ వచ్చింది. రుతురాజ్ శతకం కారణంగా తొలుత బ్యాటింగ్ చేసిన మహారాష్ట్ర భారీ స్కోర్ (331-7) చేసింది. ఈ సెంచరీతో రుతురాజ్ తన లిస్ట్-ఏ శతకాల సంఖ్య 19కి పెంచుకున్నాడు. రుతురాజ్ ఇటీవలే దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలోనూ సెంచరీ చేశాడు.

# మూచువల్ ఫండ్స్ అసెట్ బేస్ రూ.81 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** మూచువల్ ఫండ్స్‌లోని ప్రత్యేక ఇన్వెస్ట్‌మెంట్ పథకం సిప్స్ పెరగడంతో ఈ ఏడాది 14 లక్షలకోట్లు ఫండ్స్‌లో అసెట్‌బేస్ పెరిగింది. ఫండ్స్ నిర్వహణ ఆస్తులు మొత్తం నవంబరు చివరినాటికి 81 లక్షలకోట్ల రూపాయలుగా ఉన్నట్లు అసోసియేషన్ ఆఫ్ మూచువల్‌ఫండ్స్ ఆంఫీ తెలిపింది. సంస్థ సిఇఒ వెంకట్ చలసాని మాట్లా డుతూ ఫండ్స్ తీరు సానుకూలంగా ఉందని, సిప్ పట్టుబడులు పెరుగుతుండటం, విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు విత్‌డ్రాచేసినా సిప్ పెట్టుబడులు భర్తీచేసినట్లు చెప్పారు. దీనితో మార్కెట్లలో ఫండ్స్ సానుకూలంగా కొనసాగాయి. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను కీలకంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లు ఎక్కువగా లార్జ్‌క్యాప్, విభిన్న రంగాలకు విస్తరించడంతోపాటు హైబ్రిడ్ వ్యూహాలు అనుసరించారు. 2025 కూడా పెట్టుబడరలు ఏడు లక్షలకోట్లు వచ్చాయి. ఇన్వెస్టర్ల బేస్ కూడా 3.36 కోట్లకు పరిగింది. సిప్ విభాగం ఒక్కటే రూ.3 లక్షలకోట్లను రాబట్టాయి. అ పెట్టుబడుల రాకతోనే ఆంఫీ నిర్వహణ ఆస్తులు 21శాతంపెరిగి 2024లో ఉనన 61 లక్షలకోట్ల రూపాయలనుంచి రూ.81 లక్షలకోట్లకు చేరుకున్నట్లు వెంకట్ వివరించారు.

దీర్ఘకాలిక పెట్టుబడుల ట్రెండ్‌మాత్రం పటిష్టంగా ఉందని, 2022లో ఏడుశాతం వృద్ధి ఉందని, 2021లో 22శాతం వ1ద్ధి నమోదుచేసి సమిష్టిగా అసెట్‌బేస్‌కు రూ.50 లక్షలకోట్లు జతచేసినట్లు తేలింది. రెండేళ్లపాటు క్షీణించిన తర్వాత 13వ సారి వరుసగా వార్షిక పద్ధతిలో నిర్వహణ ఆస్తులుపెరిగాయి. ఎక్కువగా దీర్ఘకాలిక పెట్టుబడులకే మొగ్గుచూపించారు. ఈ మొత్తంలో 3.22 లక్షల కోట్లు ఈక్విటీ ఆధారిత స్కీమ్‌లలోకి వచ్చాయి. 3 లక్షలకోట్లు డెట్ పథకాల్లోకి మళ్లాయి.

# నష్టాలనుంచి సెన్సెక్స్, నిఫ్టీ రికవరీ




**ముంబయి, డిసెంబరు 31:** దేశీయ ఈక్విటీ సూచీలు బుధవారం కొంతమేర లాభాల్లోనే ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 545.52 పాయింట్లు పెరిగి 85,220.60 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ 190.75 పాయింట్లుపెరిగి 26,129.60 పాయింట్లకు చేరింది. గడచిన నాలుగు సెషన్లలో 0.91శాతం నష్టపోయింది. జెఎస్ డబ్ల్యు స్టీల్4.88శాతంపెరిగిగే రిలయన్స్ 1.9శాతం, టైటాన్ కంపెనీ 1.86 శాతం చొప్పున నిఫ్టీలో పెరిగాయి. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.01శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.19 శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్లపరంగా చూస్తే బిఎస్‌ఇలో 2799 కంపెనీల షేర్లు పెరిగితే 1413 షేర్లు క్షీణించాయి. 169 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. సెన్సెక్స్ ఈ యేడాది ఇప్పటివరకూ 9.06 శాతంపెరిగింది. నిఫ్టీ 50 సూచీ కూడా 10.51శాతం పెరిగినట్లు తేలింది. ప్రత్యేకించి బ్యాంక్ నిఫ్టీ 17.15 శాతం

## స్టీల్ కంపెనీల షేర్లు పైపైకి

పెరిగింది. ఇక మిడ్‌క్యాప్‌సూచీ 1.1శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 6.62శాతం చొప్పున 2025లో పెరిగినట్లు తేలింది. పదేళ్ల ఫెడరల్ బాండ్లు 0.02శాతంపెరిగి 6.577కి చేరాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 89.85వద్ద ఊగిసలాడింది. ముందురోజు 89.75వద్ద ముగిసింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదు సెటిల్‌మెంట్ నాటికి 0.82శాతం క్షీణించి రూ.1,35,542కి చేరాయి.

కమోడిటీ మార్కెట్‌లోబ్రెంట్ ముడిచమురుదరలు మార్చి సెటిల్‌మెంట్లకుగాను 11 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 61.44డాలర్లుగా కొనసాగింది. ఇక స్టాక్స్‌పరంగా హెచ్‌పిసిఎల్ 6.56శాతం, గుజరాత్ గ్యాస్ 5.63శాతం, గుజరాత్ పెట్రోనెట్ 4.26శాతం, బిపిసిఎల్ 3.78శాతం, ఆయిల్ ఇండియా 3.29శాతం ఐఒసి 2.95శాతంచొప్పున పెరిగాయి. ఒఎన్‌జిసి 2.46శాతం, మహానగర్ గ్యాస్ 2.22శాతం, క్యాస్ట్రాల్ ఇండియా 2.09శాతం, ఏజీస్ లాజిస్టిక్స్ 2శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.90శాతం, ఇంద్రప్రస్థ గ్యాస్ 1.76శాతం, పెట్రోనెట్ ఎల్‌ఎన్‌జి 1.52శాతం, గెయిల్ ఇండియా 0.80శాతం ఆదాని టోటల్‌గ్యాస్ 0.35శాతం చొప్పున పెరిగాయి. ఉక్కు దిగుమతులపై సుంకాలు 12శాతం పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించడంతో స్టీల్‌కంపెనీల షేర్లు పుంజుకున్నాయి. జెఎస్‌డబ్ల్యుస్టీల్ 4.89శాతం, జిందాల్‌స్టీల్ 2.75శాతం, టాటాస్టీల్ 2.45శాతం, జిందాల్‌స్టెయిన్‌లెస్‌స్టీల్ 0.15శాతం పెరిగాయి.

# ఆర్థికలోటు రూ.9.77 లక్షల కోట్లు!

### బడ్జెట్ అంచనాల్లో 62.3%





**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** ప్రభుత్వ ఆర్థికలోటు ఏప్రిల్ నవంబరు మధ్య కాలంలో రూ.9.77 లక్షలకోట్లకు చేరింది. అంటే బడ్జెట్ అంచనాల్లో 62.3 శాతానికి చేరింది. ఏటికేడాది 28శాతం చొప్పున పెరిగినట్లు కాగ్ ప్రకటించింది. స్థూల పన్ను రాబడులు 3.3శాతం పెరిగాయి. అంతకు ముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 3.3శాతం పెరిగాయి. నికర పన్ను రాబడులు అదే కాలంలో 3.4 శాతంతగ్గాయి. బడ్జెట్ అంచనాల్లో 49.1 శాతం మేర చేరుకున్నట్లు కాగ్ వివరించింది. అంతకుముందు యేడాది ఏప్రిల్ నవంబరు మధ్యకాలంలో అయితే 56శాతం బడ్జెట్ అంచనాలను చేరుకున్నట్లు కాగ్ గుర్తించింది. పన్నేతర రాబడులు 20.8 శాతంగా పెరిగాయి. బడ్జెట్ అంచనాల్లో 88.6శాతంకు చేరాయి. అదే గత ఏడాది బడ్జెట్ అంచనాల్లో కేవలం 78శాతంమాత్రమే లక్ష్యాలు సాధిం చాయి. ఐజిఎస్టీ సెటిల్‌మెంట్లు కూడా కొంత స్థూల పన్నురాబడులకు విఘాతం కలిగించాయి. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రూ.1.5 లక్షలకోట్లు కొరత ఉండవచ్చని కూడా ఇక్రా ఆర్థికవేత్త అదితినాయర్ అన్నారు. ఇక మొదటి ఎనిమిదినెలల్లో మూలధనవ్యయంరూ.6.58 లక్షలకోట్లకు చేరింది. అంటే బడ్జెట్ అంచనాల్లో 59శాతంగాఉంది. అంతకుముందు యేడాది ఏప్రిల్ నవంబరు మధ్యకాలంలోచూస్తే కేవలం 49శాతంమాత్రమే లక్ష్యాలు సాధించాయి. ప్రభుత్వ రెవెన్యూవ్యయం బడ్జెట్ అంచనాల్లో 57.5 శాతంగా ఉంది. గతయేడాది 60శాతంగాఉన్న ఈవ్యయం కొంత మేర తగ్గింది. కార్పొరేట్లు ముందస్తుపన్నులు చెల్లింపులు కొంతమేర భర్తీ చేసాయి. ఎందుకంటే హేతుబద్ధీకరణతో జీఎస్టీ రాబడులు కొంతమేర తగ్గాయి.

# 'ఎక్స్-ఎఐ' విస్తరణకు మస్క్ భారీ వ్యూహం



**న్యూయార్కు, డిసెంబరు 31:** టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తన ఎఐ సామ్రాజ్యాన్ని మరింత వేగంగా విస్తరిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామిగా నిలిచేందుకు ఆయన స్థాపించిన ఎక్స్‌ఎఐ సంస్థ అమెరికాలో మరో భారీ భవనాన్ని కొనుగోలు చేసింది. ఇప్పటికే మెమ్ఫిస్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న ఈ సంస్థ కొత్త భవనానికి మాక్రోహార్డం అని పేరు పెట్టినట్లు మస్క్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. ఈ కొనుగోలుతో తమ ఎఐ ట్రైనింగ్ కంప్యూటింగ్ సామర్థం దాదాపు 2 గిగావాట్లకు చేరుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. సాధారణంగా ఒక గిగావాట్ విద్యుత్ సుమారు 7.5 లక్షల ఇళ్లకు సరిపోతుంది. దీన్ని బట్టి మస్క్ ఎఐ డేటా సెంటర్ల సామర్థం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న కొలోసస్ 2 ఫెసిలిటీకి ఆనుకుని ఉంది. ఇప్పటికే మస్క్ మెమ్ఫిస్‌లో కొలోసస్ పేరుతో ఒక డేటా సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను నిర్మించాలన్నది మస్క్ లక్ష్యం. భవిష్యత్తులో 5.50 లక్షల ఎన్విడియా చిప్‌లను వినియోగించనున్నట్లు గతంలోనే ప్రకటించారు. మరోవైపు, ఎక్స్‌ఎఐ సంస్థ విలువను 230 బిలియన్ డాలర్లుగా లెక్కగడుతూ భారీగా నిధుల సమీకరణకు మస్క్ చర్చలు జరుపుతున్నారు. ఇటీవల కోర్టు తీర్పుతో టెస్లా స్టాక్ ఆప్షన్లు తిరిగి మస్క్ చేతికి రావడంతో ఆయన సంపద ఏకంగా 750 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా అవతరించే దిశగా మస్క్ దూసుకుపోతున్నారని ఫోర్బ్స్ అంచనా వేసింది. ఇదే సమయంలో వికీపీడియాపై మస్క్ మరోసారి సెటైర్లు వేశారు. వికీపీడియా పక్షపాత ధోరణితో ఉందని, దానికి ప్రత్యామ్నాయంగా తాము తీసుకొస్తున్న గ్రోకీపీడియా మరింత కచ్చితత్వంతో, విస్తృత సమాచారంతో ఉంటుందని కితాబునిచ్చుకున్నారు.



# చైనా ఉక్కు దిగుమతులపై సుంకాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారత్ ఉక్కు దిగుమతులపై పన్ను విధిస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. చైనా నుంచి దిగుమతి అవుతున్న చౌక ఉక్కు ఉత్పత్తులే లక్ష్యంగా ఈనిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి ముఖ్యంగా చైనా నుంచి దిగుమతి అవుతున్న పలు చౌక స్టీలుఉత్పత్తులపై 12 శాతం పన్ను విధించింది. స్టెయిన్‌లెస్ స్టీల్ వంటి ప్రత్యేక ఉక్కు ఉత్పత్తులకు కూడా ఇది వర్తిస్తుంది. దేశీయంగా ఉక్కు తయారీదారుల ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న ఈ నిర్ణయంతో చైనాకు షాక్ తగలనుంది. అక్కడి నుంచి మన దేశానికి దిగుమతయ్యే వస్తువులు తగ్గనున్నాయి. చైనా, వియత్నాం, నేపాల్ దేశాలకు ఈసుంకాలు వర్తించనుండగా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు కేంద్రం మినహాయింపు ప్రకటించింది. కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం స్టీలు ఉత్పత్తులపై దిగుమతి సుంకం మూడేళ్ల పాటు అమలులో ఉంటుంది. తొలి ఏడాది 12 శాతం పన్ను, రెండో ఏడాది 11.5 శాతం, మూడో ఏడాది 11 శాతం పన్ను వసూలు చేయనున్నట్లు పేర్కొంది. స్టీల్ దిగుమతులు గణనీయంగా పెరగడంతో దేశీయ పరిశ్రమలకు తీవ్ర నష్టం కలుగుతోందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమిడీస్ (డిజిటిఆర్) తెలిపింది.

# యేడాది చివరలో తగ్గిన వెండి బంగారం ధరలు

### తులం బంగారం రూ.1,36 లక్షలు

### కిలో వెండి రూ.2,39,395లు



**ముంబయి, డిసెంబరు 31**: యేడాది చిట్టచివరి ట్రేడింగ్ రోజున బులియన్ మార్కెట్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. రికార్డు స్థాయులకు చేరిన బంగారం, వెండి ధరలు ఇన్వెస్టర్లు భారీగా లాభాల స్వీకరణకు మొగ్గ చూపడంతో ఈరోజు తగ్గు ముఖం పట్టాయి. ముఖ్యంగా వెండి ధరల్లో ఈ పతనం ఎక్కువగా నమోదైంది. ఎంసీఎక్స్ మార్కెట్‌లో ఉదయం ట్రేడింగ్‌లో మార్చి 2026 వెండి ఫ్యూచర్స్ ఏకంగా 4.63శాతం పతనమై కిలో రూ.2,39,395 వద్ద ట్రేడవుతోంది. ఫిబ్రవరి 2026 బంగారం ఫ్యూచర్స్ 0.51 శాతం తగ్గి 10 గ్రాములకు రూ.1,35,973 వద్ద కొనసాగుతోంది. ఈ ఏడాది ఆద్యంతం బంగారం, వెండి ధరలు పరుగులు పెట్టాయి. 2025లో దేశీయంగా స్పాట్ గోల్డ్ ధరలు ఏకంగా 76 శాతం పెరగగా, అంతర్జాతీయ మార్కెట్లో 70 శాతం లాభపడ్డాయి. 1979 తర్వాత బంగారం ఇంతలా పెరగడం అంటే ఇదే అత్యుత్తమ వార్షిక ప్రదర్శన కావడం విశేషం. ఇక, వెండి అయితే డిసెంబర్‌లోనే 24 శాతం పెరిగి, ఏడాదిలో మొత్తంగా 135 శాతం లాభపడింది. మెహతా ఈక్విటీస్ వైస్‌ప్రెసిడెంట్ రాహుల్‌కలంత్రీ స్పందిస్తూ.. రష్యా-ఉక్రెయిన్, వెనిజులా-అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, చైనా నావికా విన్యాసాల కారణంగా సురక్షిత విభాగాల్లో పెట్టుబడులకు ఆకర్షణ పెరిగింది. అయితే, వచ్చే ఏడాది వడ్డీ రేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ అంచనాలు తగ్గడంతో లాభాలకు కళ్లెం పడిందని విశ్లేషించారు. వెండికి రూ.2,42,780 వద్ద మద్దతు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు మోతీలాల్ ఓస్వాల్ నివేదిక ప్రకారం.. గ్లోబల్ హబ్‌లలో నిల్వలు తగ్గడం, డెలివరీ ఒత్తిళ్లు వెండిలభ్యత కొరతను స్పష్టంగా సూచిస్తున్నాయని వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps